Postel No. MBN/08/2016-2018


పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :25 సంచిక :65 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు బుధవారం 15 జూలై 2026 పేజీలు :12 వెల రూ5 /-


## ఎయిర్‌పోర్ట్ అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి

### కేంద్రమంత్రికి రేవంత్ వినతి...

**న్యూఢిల్లీ, జూలై 14:** తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్న వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్యపరంగా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరిస్థితులను సీఎం వివరించారు.కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ



సందర్భంగా వరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమై ఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమలతో వరంగల్ కీలక నగరంగా ఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం తెలియజేశారు.ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండ జిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే - మిగతా3లో

## వెనక్కి తగ్గేది లేదంటున్న కవిత

**హైదరాబాద్, జూలై 14 :**తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) పేరును మార్చుకోవాలంటూ.. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన దరిమిలా.. ఆ పార్టీ చీఫ్ కవిత తాజాగా కేంద్ర ఎన్నికల సంఘానికి సుదీర్ఘ లేఖ రాశారు. తమకు అదే పేరు కావాలని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటి కే రాష్ట్ర వ్యాప్తంగా వంద నియోజకవర్గాలకు పైగా తమ పార్టీ పేరుతో జెండాలు ఎగురవేశామని.. ఇప్పుడు మార్చుకోమంటే ఎలా ? అని కవిత ప్రశ్నించారు. ఈ మేరకు కవిత పేరుతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ లేఖ సంధించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి పలు ప్రశ్నలు కూడా సంధించారు. తమ పార్టీ పేరును మార్చు కోవాలని వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని చెబుతున్న ఎన్నికల సంఘం ఆ అభ్యంతరాలను ఎవరు వ్యక్తం చేశారో.. చెప్పాలని కోరారు. ఆ లేఖలను కూడా తమకు పంపాలని పట్టుబట్టారు. ఎవరో ముక్కు మొహం తెలియని వారు రాసిన లేఖలను ఆధారంగా చేసుకుని పార్టీ పేరును మార్చుకోమని కోరడం సమంజసం కాదని పేర్కొన్నారు. పార్టీ పేరు విషయంలో గతంలో కేంద్ర



ఎన్నికల సంఘం తమకు కొన్ని సూచనలు చేసిందని.. దాని ప్రకారమే పేరును మార్చుకున్నామని.. తెలంగాణ రక్షణ సేన పేరుతో 105 నియోజకవర్గాల్లో పార్టీ జెండాను కూడా ఆవిష్కరించామని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు తమకు అనుకూలంగా ఉన్నారని..అలాంటప్పుడు పేరును మార్చుకోమని కోరడం సరికాదని తెలిపారు. ఇది తమ హక్కులకు భంగం కలిగించడమేనని పేర్కొన్నారు. ఇప్పటికే ఒకే రమమైన పేర్లతో అనేక పార్టీలు తెలంగాణలో ఉన్నాయని కూడా అనిల్ కుమార్ పేర్కొన్నా రు. తమకు మాత్రమే - మిగతా3లో

## తెలంగాణలో SIR గడువును పొడిగించండి..

**ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, జులై 14:** తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ **(SIR)** గడువును పొడిగించాలంటూ ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈరోజు(మంగళవారం) మంత్రి పొన్నం నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో **SIR** గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు వినతి చేశారు. ఓటరు నమోదు ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాలన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఓటరు సవరణ ప్రక్రియ నత్తనడకన నడుస్తోందన్నారు. హైదరాబాద్‌లో కేవలం 21% ఓటరు సవరణే పూర్తయిందని చెప్పారు. ఇంకా 10 రోజుల గడువు మాత్రమే ఉందన్నారు. అది సరిపోదని.. సర్ గడువును పొడిగించాలని కోరారు. హైదరాబాద్‌లో 4,500 పోలింగ్ స్టేషన్లలో ప్రక్రియ నత్తనడకన ఉందని మంత్రి వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులు ఇళ్లకు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సరిగా



ఇవ్వడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా పోకూడదని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీ క్యాడర్ చురుకుగా పనిచేయాలని సూచించారు. ఓటు లేకపోతే ప్రభుత్వ పథకాలు రావనే ప్రచారం కూడా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై రెండు పార్టీలు డ్రామాలు..



**కరీంనగర్ , జూలై 15:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు కుమ్మక్కయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో ఆరోపించారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొంటున్న తరుణంలో, గోదావరి జలాలను ఉద్దేశపూర్వకంగానే సముద్రం పాలు చేస్తూ రైతులను ఇబ్బందుల్లోకి నెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాలోని మిడ్ మానేరు జలాశయాన్ని సందర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వేల టీఎంసీల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి వెళ్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు చొరవ చూపడం లేదని విమర్శించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోవడమే కాకుండా, హైదరాబాద్, కరీంనగర్ వంటి ప్రధాన నగరాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గోదావరికి వరద ప్రవాహం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నీటిని విజయవంతంగా ఎత్తిపోస్తోందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మరమ్మతులు పూర్తయినప్పటికీ, కేవలం రాజకీయ దురుద్దేశంతో ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) నివేదికను సాకుగా చూపి తెలంగాణ ప్రభుత్వం నీటిని విడుదల చేయడం లేదని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ప్రాజెక్టుకు చెడ్డపేరు తెచ్చేందుకే కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రలు చేస్తున్నాయని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయకపోతే, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



## కాళేశ్వరం పై బీజేపీ కిం కర్తవ్యం...

**హైదరాబాద్, జూలై 14 :**తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టు చుట్టూ ఇప్పుడు సరికొత్త రాజకీయ వ్యూహాలు, ప్రతివ్యూహాలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఈ వ్యవహారంలో బీజేపీ అనుసరిస్తున్న వైఖరి రాజకీయ వర్గాల్లో తీవ్ర గందరగోళానికి దారి తీస్తోంది. ఒకవైపు కేంద్రంలోని తమ ప్రభుత్వ పరిధిలోని సంస్థ ఇచ్చిన నివేదికకు భిన్నంగా రాష్ట్ర బీజేపీ నేతలు మాట్లాడుతుండడం,మరోవైపు దీనిని అధికార కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకుని విమర్శలు గుప్పించడంతో కాళేశ్వరం చుట్టూ రాజకీయం వేడెక్కింది.మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంతో కాళేశ్వరం ప్రాజెక్టు భద్రతపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగి పరిశీలనలు జరిపింది. ప్రస్తుతానికి మేడిగడ్డ వద్ద నీటిని నిలపవద్దని, అలా చేస్తే బ్యారేజీ నిర్మాణానికి మరింత ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఎన్డీఎస్ఏ స్పష్టమైన సిఫారసు చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ మార్గదర్శకత్వంలోనే ఈ సంస్థ పనిచేస్తోంది.అయితే, విచిత్రంగా రాష్ట్ర బీజేపీ నేతలు మాత్రం ఇందుకు భిన్నమైన డిమాండ్లను తెరపైకి తెస్తున్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ బహిరంగంగానే స్పందిస్తూ.. కాళేశ్వరంలో నీటిని నింపి, ఎత్తిపోయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అటు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు సైతం కాళేశ్వరంపై ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాయడం సంచలనంగా మారింది. కేంద్ర సంస్థ చెప్పినదానికి భిన్నంగా, రాష్ట్ర బీజేపీ నేతలు నీటిని నింపాలని కోరడం వెనుక ఉన్న వ్యూహం ఏంటో అర్థం కాక ఆ పార్టీ శ్రేణులే గందరగోళానికి గురవుతున్నారు.రాష్ట్ర బీజేపీ నేతల విమర్శలపై అధికార కాంగ్రెస్ పార్టీ అంతే దీటుగా - మిగతా3లో

## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి బిజీబిజీ..

### కేంద్రమంత్రులు గడ్కరీ, రామ్మోహన్‌తో కీలక భేటీలు

**ఢిల్లీ, జులై 14 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశమై రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులపై చర్చించారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్, ఎంపీ రఘువీర్ రెడ్డి, రాష్ట్ర అధికారులు - మిగతా3లో



## తెలంగాణలో మరో పాదయాత్ర రంగంలోకి హరీష్ రావు



**హైదరాబాద్:** తెలంగాణ మాజీ మంత్రి హరీశ్‌రావు త్వరలో బసవేశ్వర నుంచి సంగమేశ్వర' వరకు భారీ పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. నిలిచిపోయిన బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేయడం, రైతుల సమస్యల పరిష్కారమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను నిలిపివేసి రైతులకు అన్యాయం చేసిందని ఆరోపించిన ఆయన, సింగూరు నీటి వినియోగం, క్రాప్ హాలిడే పరిహారం, పంటల బీమా, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడటమే పాదయాత్ర ఉద్దేశమని పేర్కొనగా, యాత్ర పూర్తి షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## సింగరేణిని కాపాడతాం..

**మంచిర్యాల, జూలై 15:**తెలంగాణకు గుండెచప్పుడు లాంటి సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి నిలువునా ముంచేశాయని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కేసీఆర్ కుటుంబం, కాంగ్రెస్ పాలకులు పోటీపడి మరీ సింగరేణిని తమ సొంత ఖజానాలా వాడుకున్నారని మండిపడ్డారు. కార్మికుల చెమట వాసన తెలిసిన సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టి, ఇప్పుడు దాని భవిష్యత్తును పూర్తిగా అంధకారంలోకి నెట్టేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.సింగరేణి నుంచి బొగ్గు కొనుగోలు చేసి, విద్యుత్ వాడుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను తుంగలో తొక్కిందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం సుమారు రూ. 30 వేల కోట్ల బకాయిలు పెట్టిపోతే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి మరో రూ. 24 వేల కోట్లు జోడించిందని మండిపడ్డారు. ఇలా మొత్తం రూ. 54 వేల కోట్ల కార్మికుల కష్టార్జితాన్ని అప్పులపాలు చేసి, సంస్థను ఆర్థిక




సంక్షోభంలోకి తోశారని ఆరోపించారు. కేసీఆర్ తన హయాంలో సింగరేణి బోర్డును ఉత్సవ విగ్రహంగా మార్చి, టెండర్ల పేరుతో - మిగతా3లో

# సంపాదకీయం

## డిఫెన్స్ రంగంలోకి భారత్

వాస్తవానికి ప్రపంచ ఆర్థిక శక్తిగా అమెరికా ఉంది. తర్వాత స్థానంలో చైనా ఉంది. రష్యా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఈ జాబితాలో ఇండియా వచ్చి చేరింది. ఆర్థికంగా బలోపేతమైన స్థానంలో ఉంది. ఇప్పుడు డిఫెన్స్ రంగంలో కూడా భారత్ సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ఏకంగా చైనా కు దిమ్మ తిరిగే విధంగా షాకిచ్చింది.కొంతకాలం గా డిఫెన్స్ రంగంలో భారత్ అనేక రకాలుగా ప్రయోగాలు చేస్తోంది. కొత్త కొత్త ఆయుధాలను రూపొందిస్తుంది. వివిధ దేశాలతో ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నది. తన ఆయుధ శక్తిని ఇటీవల కాలంలో ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ప్రదర్శించింది. పాకిస్తాన్ లో ఉగ్రవాద శిబిరాల మీద దాడులు చేసింది. ఖచ్చితమైన లక్ష్యాల మీద దాడులు చేసి భారత్ తన స్థాయిని నిరూపించుకుంది. అయితే ఇక్కడితోనే భారత్ ఆగిపోవడం లేదు. ఏకంగా ప్రపంచ ఆయుధ శక్తులుగా వెలుగొందుతున్న అమెరికా, రష్యా తర్వాత భారత్ స్థానాన్ని సంపాదించుకుంది.భారతస్థాయిని డబ్ల్యూడిఎంఎంఏ సంస్థ తన వార్షిక ర్యాంకింగ్ ల ద్వారా ప్రకటించింది. ఈ జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉండడం విశేషం. ఆధునికీకరణ.. లాజిస్టికల్ మద్దతు.. పరస్పరంగా చేసే దాడులు.. రక్షణ సామర్థ్యాలు వంటి ఆధారంగా ఈ రేటింగ్ ఇచ్చింది. ప్రత్యేకమైన మిషన్, ప్రత్యేకమైన బాంబర్ దళం, సిఏఎస్ శిక్షణ.. వంటి వాటిని డబ్ల్యూ డి ఎం ఎం ఏ పరిధిలోకి తీసుకుంది. ఇందులో అత్యధికంగా టీవీఆర్ స్కోర్ 242.9. దీనిని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా సాధించింది. ఆ తర్వాత స్థానంలో రష్యా ఉంది. రష్యా తర్వాత భారత్ కొనసాగుతోంది.టీవీఆర్ రేటింగ్స్ ప్రకారం చూసుకుంటే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 242.9 పాయింట్లు తో మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో యునైటెడ్ స్టేట్స్ నేవీ విభాగం కొనసాగుతోంది. నేవీ విభాగానికి 142.4 టీవీఆర్ రేటింగ్ ఉంది. తర్వాత స్థానంలో 114.2రేటింగ్ తో రష్యన్ వైమానిక దళం కొనసాగుతోంది.. 112.6 టీవీఆర్ రేటింగ్ తో యునైటెడ్ స్టేట్స్ ఆర్మీ కొనసాగుతోంది. 85.3 టీవీఆర్ రేటింగ్ తో యునైటెడ్ స్టేట్స్ మెరైన్స్ కొనసాగుతోంది. భారత వైమానిక దళం 64.9 టివిఆర్ రేటింగ్ తో ఆరవ స్థానంలో కొనసాగుతోంది.. వాస్తవానికి దేశాల ప్రకారం చూసుకుంటే అమెరికా మొదటి స్థానంలో.. రష్యా రెండవ స్థానంలో.. ఇండియా మూడో స్థానంలో ఉంది. 63.8 టివిఆర్ రేటింగ్ తో చైనా నాలుగో స్థానంలో.. ర్యాంకు పరంగా ఏడవ స్థానంలో ఉంది. పరేషన్ సిందూర్ తర్వాత భారత్ సొంత రక్షణపై మరింత దృష్టిపెట్టింది. స్వదేశీ ఆయుధాల తయారీకి ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలో సరికొత్త ఆయుధాలను వేగంగా తయారు చేస్తోంది. ఇక ఇటీవలికాలంలో సముద్ర రక్షణపైనా మోదీ దృష్టి పెట్టారు. ఈమేరకు వివిధ దేశాలలో పర్యటిస్తూ.. సముద్ర రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు భారత నౌకాదళాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఐఎన్ఎస్ మహేంద్రగిరిని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ జాతికి అంకితం చేశారు. ప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మించిన ఈ స్వదేశీ స్టెల్త్ ఫ్రిగేట్ భారతదేశ రక్షణ ఉత్పత్తి సామర్థ్యానికి మరో ముఖ్యమైన ఉదాహరణగా నిలిచింది. ఇది కేవలం ఒక నౌక కమిషనింగ్ మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం వైపు సాగుతున్న ప్రయాణంలో ఒక మైలురాయి.ఈ యుద్ధనౌక స్టెల్త్ టెక్నాలజీతో తయారైంది. దీని రూపకల్పనతో శత్రు రాడార్ల నుంచి సులభంగా గుర్తించడం కష్టం. బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్షిపణులు, అధునాతన గగనతల రక్షణ వ్యవస్థలు, జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ సామర్థ్యాలు దీనిలో భాగం. ఇవి బహుముఖ యుద్ధ పరిస్థితుల్లో నౌకను అత్యంత సమర్థవంతంగా మార్చుతాయి. ఆధునిక ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధమైన ఈ ఫ్రిగేట్ భారత నౌకాదళం మొత్తం సామర్థ్యాన్ని పెంచుతుంది.

ఐఎన్ఎస్ మహేంద్రగిరి ప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మించిన ఆరవ స్టెల్త్ ఫ్రిగేట్. ఈ ప్రాజెక్టు ద్వారా భారతదేశం విదేశీ సాంకేతిక సహాయం లేకుండా అధునాతన యుద్ధనౌకలను నిర్మించే సామర్థ్యాన్ని సాధించింది. స్వదేశీ నిర్మాణం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా, సాంకేతిక జ్ఞానం స్వంతం అవుతుంది. ఇది రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను పటిష్టం చేస్తుంది, భవిష్యత్తులో మరిన్ని నౌకల నిర్మాణానికి పునాది వేస్తుంది.రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హిందూ మహాసముద్రంలో శాంతి, స్థిరత్వానికి భారతదేశం ఒక ముఖ్యమైన భరోసాగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ వాణిజ్యంలో 90 శాతం కంటే ఎక్కువ సముద్ర మార్గాల ద్వారా జరుగుతుంది. అందువల్ల సముద్ర భద్రతను కాపాడడం ఆర్థిక వృద్ధికి, జాతీయ భద్రతకు అవసరం. భవిష్యత్ యుద్ధాల్లో కొత్త సాంకేతికతలను స్వీకరించాలని సైనిక బలగాలకు రాజ్‌నాథ్‌సింగ్ సూచించారు. ఇది కేవలం ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనడానికి మాత్రమే కాకుండా, రేపటి మారుతున్న యుద్ధ వ్యూహాలకు సిద్ధం కావడానికి కూడా ముఖ్యం.ఐఎన్ఎస్ మహేంద్రగిరి ఆగమనం భారతదేశం సముద్ర రక్షణ వ్యూహాన్ని బలపరుస్తుంది. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, అధునాతన స్టెల్త్ ఫ్రిగేట్లు భారత్‌ను 'నెట్ సెక్యూరిటీ ప్రొవైడర్'గా మార్చడానికి సహాయపడతాయి. స్వదేశీ నిర్మాణం ఆర్థికంగా లాభదాయకం మాత్రమే కాకుండా, విదేశీ ఆధారిత్వాన్ని తగ్గిస్తుంది. భవిష్యత్తులో సముద్ర యుద్ధాలు మరింత సాంకేతికంగా మారే అవకాశం ఉంది. సముద్ర భద్రతను కాపాడడం ద్వారా భారతదేశం తన ఆర్థిక ప్రయోజనాలను రక్షించుకోవడమే కాకుండా, ప్రాంతీయ శాంతిని కాపాడే బాధ్యతను కూడా నెరవేర్చగలుగుతుంది.కొంతకాలంగా డిఫెన్స్ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ వింగ్ ను పూర్తిగా ఆధునికరిస్తోంది. కొత్త కొత్త ఆయుధాలను.. యుద్ధ విమానాలను.. మిస్సైల్స్ ను తయారు చేస్తోంది. అందువల్లే ఇండియా మూడో స్థానంలో ఉంది. ఇదే రేంజ్ గనక కొనసాగిస్తే భారత్ రష్యా స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉందని డిఫెన్స్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు.

# శంషాబాద్ కు మరో గుర్తింపు

**హైదరాబాద్, జూలై 14:**హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (శంషాబాద్ విమానాశ్రయం) మరో అంతర్జాతీయ గుర్తింపును సొంతం చేసుకుంది. ఫ్యామిలీలతో ప్రయాణించే వారికి అత్యంత అనుకూలమైన విమానాశ్రయాల జాబితాలో ప్రపంచవ్యాప్తంగా నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ ట్రావెల్ సంస్థ **AttractionTickets.com** నిర్వహించిన 'హ్యాపియెస్ట్ ఎయిర్‌పోర్ట్స్ ర్యాంకింగ్స్'లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఈ ఘనతను సాధించింది. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న భారతదేశంలోని 2 విమానాశ్రయాల్లో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఒకటిగా నిలవడం విశేషం.ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన సర్వేలో ప్రపంచవ్యాప్తంగా 140కుపైగా విమానాశ్రయాలను ట్రావెల్ సంస్థ పరిశీలించింది. ప్రధానంగా కుటుంబ సభ్యులతో ప్రయాణించే వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిగణనలోకి తీసుకుని ర్యాంకులను ప్రకటించారు. పిల్లల కోసం ప్రత్యేక




ఆట స్థలాలు, బేబీ చేంజింగ్ సదుపాయాలు, ఫ్యామిలీ సెక్యూరిటీ లేన్లు, స్ట్రోలర్ సేవలు, విశ్రాంతి ప్రాంతాలు, ఉచిత వై ఫై, ప్రయాణికుల భద్రత, విమానాశ్రయ విస్తీర్ణం, గూగుల్ సమీక్షలు, ప్రత్యేక అవసరాలున్న ప్రయాణికులకు అందిస్తున్న సేవలు వంటి మొత్తం 9 ప్రమాణాల ఆధారంగా ప్రతీ ఎయిర్‌పోర్టును అంచనా వేశారు.ఈ పరిశీలనలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు 20 పాయింట్లకుగాను 18.5 పాయింట్లు సాధించి ప్రపంచంలోనే నాలుగో అత్యుత్తమ ఫ్యామిలీ ఫ్రెండ్లీ ఎయిర్‌పోర్ట్‌గా గుర్తింపు పొందింది. ప్రయాణికుల సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు, అందరికీ అందుబాటులో ఉండే సేవలు ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు సాధించిన ఘనతపై జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సీఈవో కదీర్ కదిరవన్ స్పందించారు. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన, సమగ్ర సేవలు అందించాలనే తమ లక్ష్యానికి ఈ గుర్తింపు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రయాణ అనుభవాన్ని నిత్యం మెరుగుపరుస్తూ ప్రపంచ స్థాయి ప్రమాణాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన వెల్లడించారు.

# పసిమొగ్గపై లైంగిక దాడి

**బెంగాల్, జూలై 14:**పశ్చిమ బెంగాల్‌లోని మేదినీపూర్ జిల్లాలో పసిమొగ్గపై జరిగిన లైంగిక దాడి ఉదంతం తీవ్ర కలకలం రేపుతోంది. ఒకటో తరగతి చదువుతున్న ఆరేళ్ల అమాయక చిన్నారిపై పాఠశాల ఆవరణలోనే బాయ్స్ టాయిలెట్ అటెండెంట్ దారుణానికి ఒడిగట్టాడు. ఈ దారుణాన్ని కప్పిపుచ్చేందుకు స్వయంగా స్కూల్ ప్రిన్సిపాల్, తోటి ఉపాధ్యాయులు ప్రయత్నించడంపై స్థానికంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.!పశ్చిమ బెంగాల్‌లోని మేదినీపూర్ జిల్లాలో పసిమొగ్గపై జరిగిన లైంగిక దాడి ఉదంతం తీవ్ర కలకలం రేపుతోంది. ఒకటో తరగతి చదువుతున్న ఆరేళ్ల అమాయక చిన్నారిపై పాఠశాల ఆవరణలోనే బాయ్స్ టాయిలెట్ అటెండెంట్ దారుణానికి ఒడిగట్టాడు. ఈ దారుణాన్ని కప్పిపుచ్చేందుకు స్వయంగా స్కూల్ ప్రిన్సిపాల్, తోటి ఉపాధ్యాయులు ప్రయత్నించడంపై స్థానికంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఆరేళ్ల చిన్నారి ఎప్పటిలాగే పాఠశాలకు వెళ్ళింది. స్కూల్ ముగిసిన తర్వాత తల్లి ఆమెను ఇంటికి తీసుకురావడానికి వెళ్లినప్పుడు, ఆ చిన్నారి తీవ్ర భయాందోళనలతో కలత చెంది కనిపించింది. ఇంటికి వచ్చిన తర్వాత భయపడుతూనే పాఠశాలలో జరిగిన ఘోరాన్ని తల్లిదండ్రులకు వివరించింది. తాను టాయిలెట్‌కు వెళ్లిన సమయంలో బాయ్స్ టాయిలెట్ అటెండెంట్ తలుపు లోపల గడియ పెట్టి, బాలుడిపై లైంగిక దాడికి పాల్పడ్డాడని చెప్పింది. ఆ సమయంలో నిందితుడి స్నేహితుడు వచ్చి బయటి నుండి తలుపు తట్టడంతో నిందితుడు చిన్నారిని వదిలేశాడు. లేకపోతే ఊపిరాడక స్పృహ కోల్పోయే స్థితికి ఆ చిన్నారి చేరుకుండేదని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.ఈ దారుణంపై చిన్నారి తల్లిదండ్రులు వెంటనే పాఠశాల యాజమాన్యాన్ని నిలదీశారు. అయితే, బాధితులకు న్యాయం చేయాల్సిన ప్రిన్సిపాల్.. నిందితుడిని సమర్థించే ప్రయత్నం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే పాఠశాల పరువు పోతుందని బెదిరిస్తూ, వారిని కూడా ఫిర్యాదు చేయకుండా అడ్డుకున్నారు. పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ నిర్లక్ష్యపూరిత చర్యపై ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. స్కూల్ ఎదుట ఆందోళన తీవ్రం కావడంతో చివరికి పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది.బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, తక్షణమే అతడిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పాపియా సుల్తానా స్పందిస్తూ..



బాధితురాలి వయసు, సున్నితత్వాన్ని పరిగణనలోకి తీసుకుని మరిన్ని వివరాలను గోప్యంగా ఉంచుతున్నామని, తక్షణమే కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. మరోవైపు, నిందితుడిని కాపాడటానికి ప్రయత్నించిన ప్రిన్సిపాల్‌ను వెంటనే విధుల నుండి తొలగించాలని, బాధితులను హేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన తోటి ఉపాధ్యాయులను కూడా సస్పెండ్ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో విద్యార్థుల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది..

# ఏపీలో మండుతున్న ఎండలు

**విజయవాడ, జూలై 14:**ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ఎండాకాలాన్ని గుర్తు చేస్తోంది. వాస్తవానికి జులై నెలలో వర్షాలు పడాల్సిందిపోయి.. వేడిగాలులు, ఎండల తీవ్రత కనిపిస్తోంది. గత రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వేడగాలుల తీవ్రత పెరిగింది. ముఖ్యంగా రాయలసీమలోని ప్రాంతాల్లో వేసవి మాదిరిగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సోమవారం కోస్తా జిల్లాలు, రాయలసీమ ప్రాంతాల్లో భానుడు ప్రతాపం చూపించాడు. పగటిపూట ఉష్ణోగ్రతలు సాధరణం కన్నా నాలుగు నుంచి ఏడు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. బాపట్లలో ఏకంగా 42.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పల్నాడు జిల్లా జంగమేశ్వరపురం, తిరుపతిలో 41 డిగ్రీలు.. ఒంగోలులు 40.5 డిగ్రీలు, నంద్యాలలో 40.2, నెల్లూరులో 40.1 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో వారం రోజులు వర్షాలు పడవని.. ఎల్‌నినో కారణంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడ్డాయని చెబుతోంది వాతావరణశాఖ. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణ, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వేడిగాలులు వీచాయి. కోస్తాలోని మిగిలిన జిల్లాలు, రాయలసీమ జిల్ల?లో వేడి వాతావరణం కొనసాగింది. ఈ నెల మొదటి వారం అక్కడక్కడా వర్సాలు పడినా.. ఆ తర్వాత మళ్లీ వాతావరణం మారిపోయింది. మళ్లీ ఎండలు, వేడిగాలుల ప్రభావం పెరిగింది. ఈ వేడిగాలులు మరికొన్ని రోజులు కొనసాగుతాయని అంచనా వేస్తున్నారు. ఈనెల మూడో వారంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి అవకాశం ఉందంటున్నారు. ఒకవేళ ఈ అల్పపీడనం ఏర్పడినా ఉత్తరాంధ్ర జిల్లాలలో మాత్రమే వర్షాలు పడతాయంటున్నారు. మిగిలిన జిల్లాల్లో వర్షాభావం కొనసాగుతుందని.. ఈ నెల 22వ తేదీ తర్వాత రుతుపవనాలు పుంజుకుంటే వానలు పడే అవకాశం ఉందంటున్నారు.రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఏకంగా 25 శాతం లోటు వర్షపాతం ఉందని చెబుతున్నారు. అలాగే రాష్ట్రంలోని పలు జిల్లాలలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని.. ఇది ఖరీఫ్ పంటలపై ప్రభావం చూపుతుందంటున్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల్ని గమనిస్తే.. ఈ నెల 22వ తేదీ




వరకు రాష్ట్రంలోని ఎక్కువ ప్రాంతాల్లో ఎండ తీవ్రత, వర్షాభావం కొనసాగుతాయని భావిస్తున్నారు. మొత్తం మీద రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోంది.. వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయి.

**చేపలపై తీవ్ర ప్రభావం**

ఎల్ నినో ప్రభావంతో దాదాపు వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.. చాలా ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి.. వర్షాలు ఆశించినంతంగా కురవకపోవడం వల్ల పంటల దిగుబడి తగ్గడంతోపాటు.. ఆహారం కొరత ఏర్పడే అవకాశం ఉంది.. దీంతోపాటు ఎల్ నీనో అనేక విషయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఎల్ నీనో పరిస్థితుల వల్ల చేపల లభ్యత కూడా తగ్గే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా సముద్రంలో లభించే సార్డిన్‌ల లభ్యత తగ్గుతుందన్న వార్తలు ఆందోళనలను రేకెత్తించాయి. సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఈ హెచ్చరికను జారీ చేసింది. సముద్రంలో వడగాలులను సృష్టించే ఎల్ నినో.. బలపడటంతో చేపల లభ్యత తగ్గుతుందని అది హెచ్చరించింది. ఎల్ నినో వల్ల అత్యధికంగా ప్రభావితమయ్యే చేపలలో సార్డిన్ (కవళ్ళు లేదా కవ్వలు) లు కూడా ఒకటిగా ఉంటాయననివేదిక సూచిస్తోంది.సముద్రంలోని తీవ్రమైన వేడి, కేరళ, ఏపీ తీరంలో అత్యధికంగా లభించే ఆయిల్ సార్డిన్ వంటి చిన్న చేపలను ప్రభావితం చేస్తుంది. శాస్త్రవేత్తలు అందించిన నివేదికల ప్రకారం, వేడి వాతావరణంలో సార్డిన్‌లు పునరుత్పత్తి సమస్యలతో బాధపడటం, వాటి గుడ్లు నశించపోవడం లేదా దెబ్బతినడం సర్వసాధారణం. సార్డిన్‌లు సాధారణంగా మే–జూన్ నెలల్లో గుడ్లు పెడతాయి. ఎల్ నినో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతను క్రమంగా పెంచుతున్నందున, సార్డిన్ గుడ్లు పొదిగి లార్వాలుగా మారే ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. దీని ఫలితంగా, గుడ్లు దెబ్బతినడంతోపాటు.. ఒకవేళ ఉత్పత్తి అయిన కవ్వళ్ల పిల్ల చేపలు వేడిని తట్టుకోలేక చనిపోతాయి.దీనికి తోడు, హెర్రింగ్ చేపల ప్రధాన ఆహారమైన సముద్రపు నాచు నాశనమవుతోంది. ఎల్ నినో కారణంగా, సముద్రపు అడుగుభాగం నుండి పోషకాలు అధికంగా ఉన్న నీరు పర్వతంలా పైకి వచ్చే పరిస్థితి బలహీనపడింది. ఈ సహజ ప్రక్రియను అప్‌వెల్లింగ్ అంటారు. దీనితో, సముద్రపు నాచు రాక బాగా తగ్గిపోయింది. హెర్రింగ్ (సముద్రంలో భారీ గుంపులుగా ప్రయాణించే చిన్న, వెండి రంగు చేప) చేపలు తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొంటున్నాయి. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ ఆహార కొరత ఏర్పడి, సంతానోత్పత్తికి అనువైన వాతావరణం కనుమరుగవడంతో, హెర్రింగ్‌లతో సహా సార్డినెస్ అలాగే ఇతర చేపలు చల్లని సముద్రాలకు తరలివెళ్లడం ప్రారంభిస్తాయని నిపుణులు చెబుతున్నారు.ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ఎల్ నినో ప్రభావం.. వచ్చే ఏడాది (2027) ఏప్రిల్, మే నెలల నాటికి కనబడతాయని వాతావరణ శాఖ అలాగే.. ఆహార నిపుణులు అంచనా వేస్తున్నారు. కొత్త చేపల ఉత్పత్తి లేకపోవడం వల్ల వచ్చే ఏడాది నాటికి సముద్రంలో తీవ్రమైన చేపల కొరత ఏర్పడే అవకాశం ఉందని సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చెబుతోంది.వీటన్నిటితో పాటు, పగడపు దిబ్బల విధ్వంసం వల్ల కలిగే పరిణామాలు కూడా ఉన్నాయి. చెంపల్లి (రెడ్ స్నాపర్) వంటి చేపలు తమ మనుగడ కోసం పగడపు దిబ్బలపై ఆధారపడి ఉంటాయి. లక్షద్వీప్ వంటి ద్వీపసమూహాలలో దీని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి.. ఎందుకంటే పగడపు దిబ్బల విధ్వంసం భూమి క్షీణతకు కూడా దారితీయవచ్చు.

### వియత్నాం బోటు ప్రమాదం..
# హైదరాబాద్ చేరిన ఏపీ వాసుల మృతదేహాలు

వియత్నాంలో జరిగిన ఘోర పడవ ప్రమాదంలో మరణించిన ఏపీకి చెందిన ముగ్గురు పర్యాటకుల మృతదేహాలు ఇవాళ హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నాయి. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమానాశ్రయానికి వెళ్లి మృతదేహాలను స్వీకరించి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిని ఓదార్చి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కడపకు చెందిన ముదియం శ్రీధర్, మచిలీపట్నానికి చెందిన గెల్లి జయలక్ష్మి, హిందూపురానికి చెందిన రవితేజ పార్థివదేహాలను మొదట వియత్నాం నుంచి ముంబైకి తీసుకొచ్చారు. సోమవారం రాత్రి 9:35 గంటలకు ముంబై ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాక, అక్కడ అవసరమైన అన్ని చట్టపరమైన ప్రక్రియలను వేగంగా పూర్తి చేశారు. అనంతరం మంగళవారం ఉదయం ఇండిగో విమానంలో మృతదేహాలను హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కార్గో టెర్మినల్‌కు తరలించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బాధిత కుటుంబాలతో మాట్లాడి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్థివదేహాలను వారి స్వగ్రామాలకు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్సుల ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం, ఏపీ భవన్ అధికారులు సమన్వయంతో మృతదేహాలను స్వదేశానికి తరలించే ఏర్పాట్లు చేశారు. వియత్నాంలోని ఫు క్వోక్ ద్వీపం సమీపంలో శనివారం (జులై 11) ఈ దుర్ఘటన జరిగింది. ఓ ప్రముఖ మొబైల్ ఫోన్ కంపెనీ తమ డిస్ట్రిబ్యూటర్ల కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన విహార యాత్రలో ఈ విషాదం చోటుచేసుకుంది. వీరు ప్రయాణిస్తున్న పడవలో మొత్తం 32 మంది ఉండగా, ప్రమాదవశాత్తు బోల్తా పడటంతో 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. మృతురాలు జయలక్ష్మి భర్త గెల్లి కిషోర్ ఈ ప్రమాదంలో గాయపడి, వియత్నాంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. యాత్రకు వెళ్లిన మిగతా తెలుగు పర్యాటకులు ఆదివారం రాత్రికే సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకున్నారు.

# రేవంత్ ఐదున్నర ఏళ్ల సీఎం..

**హైదరాబాద్, జూలై 14** :రెండు తెలుగు రాష్ట్రాలలో గతంలో చూడని ముచ్చట రానున్న కాలంలో చూడబోతున్నామా అంటే జవాబు అవును అనే వస్తోంది. ఉమ్మడి ఏపీ కానీ అంతకు ముందు ఆ తరువాత విభజన ఏపీలో తెలంగాణాలో కానీ అయిదేళ్ళ సీఎంలను ఇంకా చెప్పాలంటే అంతకు తక్కువ పదవీ కాలం పనిచేసిన ముఖ్యమంత్రులనే అంతా చూశారు. అతి తక్కువ కాలం పనిచేసిన నెల రోజుల సీఎం గా నాదెండ్ల భాస్కరరావు ఒక రికార్డు క్రియేట్ చేశారు. ఇపుడు అయిదున్నరేళ్ళకు పైగా సీఎం గా పనిచేసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త రికార్డు క్రియేట్ చేయబోతున్నారా అంటే రేవంత్ రెడ్డి మాటలను బట్టి చూస్తే జరగబోయేది అదే అని అర్ధం అవుతోంది ఆరు నెలలు ముందుకు : రేవంత్ రెడ్డి తాజాగా ఖమ్మం జిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఎన్నో ఆలోచనలు ప్రశ్నలు చర్చలకు తావిస్తున్నాయి. ఆయన ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాకు షెడ్యూల్ ప్రకారం 2028 డిసెంబర్ లో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే ఈ ఎన్నికలు 2029 మే లేదా జూన్ లో జరుగుతాయని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఈ లెక్కన చూస్తే మరో ఆరేడు నెలల పాటు తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని అర్థం అవుతోంది. అంతే రేవంత్ రెడ్డి ఏకంగా అయిదున్నర ఏళ్ళకు పైగా ముఖ్యమంత్రిగా ఉంటారని కూడా దీనిని బట్టి చెప్పుకోవాల్సి ఉంటుంది.అదే జరిగితే తెలంగాణాలో విపక్షాలకు అది భారీ షాక్ అని చెప్పాల్సి ఉంటుంది. విపక్షాలు అంటే బీజేపీ కాదు, బీఆర్ఎస్ అని కూడా ఇక్కడ భావించాలి. ఎందుకంటే బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. ఆ పార్టీ తలచుకుంటేనే తెలంగాణాలో సార్వత్రిక ఎన్నికలు మరో ఆరు నెలల పాటు పొడిగించబడతాయి. దాంతో మరో రెండేళ్ళు ఆగండి మనదే ప్రభుత్వం అని తరచూ బీఆర్ఎస్ అగ్ర నేతలు జనాలకు పార్టీ జనాలకు చెబుతున్నారు. ఇపుడు వారే దిగాలు పడాల్సి ఉంటుంది. రాజకీయాల్లో ప్రతీ క్షణం విలువ అయినదే. అలాంటిది ఏకంగా ఆరేడు నెలలు కాంగ్రెస్ కి అదనంగా కలసి వస్తే కనుక కచ్చితంగా తెలంగాణా రాజకీయ సమీకరణలనే అది సమూలంగా మార్చేసే చాన్స్ ఉంటుంది.



అలాంటపుడు మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమూ ఉండొచ్చు. ఏది ఏమైనా రేవంత్ రెడ్డి చెప్పిన ఈ మాటలు అయితే ఇపుడు తెలంగాణా రాజకీయాల్లో బిగ్ డిబేట్ గా మారబోతున్నాయని చెప్పక తప్పదు. దేశంలో ఇందిరమ్మ తరువాత : ఇక రేవంత్ రెడ్డి అన్న మాట ప్రకారమే తెలంగాణాలో అసెంబ్లీ ఎన్నికలు మరో ఆరు నెలల పాటు పొడిగించబడితే మాత్రం కచ్చితంగా రేవంత్ రెడ్డి రికార్డు క్రియేట్ చేసినట్లే. దేశంలో ఆరేళ్ళ పాటు ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ టైం లో పనిచేశారు. ఆ విధంగా రేవంత్ రెడ్డి కూడా అయిదేళ్ళకు మించి అయిదున్నరేళ్ళ పాటు సీఎం గా పనిచేస్తే అది ఎప్పటికీ బ్రేక్ చేయలేని రికార్డుగా ఉండే అవకాశం ఉంది. ఏది ఏమైనా రేవంత్ రెడ్డి తాజా సభలో చేసిన సంచలన కామెంట్స్ బిగ్ డిబేట్ కి దారి తీస్తున్నాయి. మరి దీని మీద బీఆర్ఎస్ నేతలు ఎలా రియాక్ట్ అవుతారో చూడాల్సిందే.

**కేరాఫ్ ఎంహెచ్ ఆర్డీ భవన్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ చతురతను మరోసారి చాటుకున్నారు. ఎంసీహెచ్ఆర్డీలో నిర్మించిన తన క్యాంపు ఆఫీసును మీడియా అందరికీ చూపించారు. బీఆర్ఎస్ చేస్తున్న అల్ట్రా లగ్జరీ..వందల కోట్ల బడ్జెట్ వంటి ఆరోపణలకు లైవ్ స్పందన ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో పాటు తాను కూడా స్వయంగా వారితో పాటు తిరిగారుఈ వ్యతిరేక ప్రచారాలకు చెక్ పెట్టాలని భావించిన సీఎం రేవంత్ రెడ్డి అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఎలాంటి దాపరికం లేదనే సంకేతాన్ని ఇస్తూ.. ఏకంగా మీడియా ప్రతినిధులందరినీ స్వయంగా నూతన క్యాంపు ఆఫీస్ ప్రాంగణంలోకి తీసుకెళ్లి ప్రతి విభాగాన్ని చూపించారు. భవనం లోపల ఉన్న ఇంటీరియర్ డిజైన్ల నుండి ప్రతీ చిన్న విషయాన్ని జర్నలిస్టులకు దగ్గరుండి వివరించారు. లగ్జరీ హంగులు, ఆర్భాటాలు లేకుండా ఒక సాదాసీదా మధ్యతరగతి ఇల్లు ఎలా ఉంటుందో, ఈ ప్రభుత్వ భవనం కూడా అలాగే ఉందనే విషయాన్ని కళ్లారా చూసేలా మీడియాకు స్పష్టమైన విజువల్స్ అందించారు. ముఖ్యంగా నివాస నిబంధనల పరిధిలోనే, పరిపాలనకు అవసరమైన రీతిలో మాత్రమే నిర్మాణం జరిగిందని రుజువు చేశారు.జర్నలిస్టులను స్వయంగా రెస్ట్‌రూమ్ వరకు తీసుకెళ్లిన ఆయన.. గత కేసీఆర్ పాలనలో కట్టిన ప్రగతి భవన్ లాగా నా ఆఫీసులో ఎలాంటి బుల్లెట్‌ప్రూఫ్ బాత్‌రూమ్స్ లేవు అంటూ సెటైర్లు వేశారు. గతంలో ప్రగతి భవన్ చుట్టూ ఉన్న ఇనుప కంచెలు, బుల్లెట్‌ప్రూఫ్ కిటికీలు, బాత్‌రూమ్‌ల గురించిన తీవ్రమైన వివాదాలను గుర్తు చేస్తూ.. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో అలాంటి రహస్యాలు, విలాసాలు ఏవీ లేవని మీడియా సాక్షిగా నిరూపించారు. బీఆర్ఎస్ చేస్తున్న విలాసవంతమైన భవనమనే ఆరోపణల్లో ఎలాంటి సత్యం లేదని తేల్చిచెప్పారు.వ్యూహాత్మకంగా సాగిన ఈ మీడియా టూర్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ఒకే దెబ్బకు రెండు పిట్టలను కొట్టినట్లయింది. ఒకవైపు ప్రతిపక్షం లేవనెత్తిన భవన వ్యయం, విలాసాల గాసిప్స్‌కు క్షేత్రస్థాయి ఆధారాలతో అడ్డుకట్ట వేయగా.. మరోవైపు ఈ ఆఫీసు వల్ల చుట్టుపక్కల ఉండే సామాన్య ప్రజలకు, రాకపోకలు సాగించే వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవనే క్లారిటీని ఇచ్చారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని చాటిచెబుతూ, గత పాలకుల రహస్య వైభవానికి.. ఇప్పటి ప్రజా ప్రతినిధుల సరళత్వానికి మధ్య ఉన్న తేడాను ప్రజల ముందుంచడంలో రేవంత్ రెడ్డి మార్క్ పొలిటికల్ స్ట్రాటజీ పూర్తిగా సక్సెస్ అయిందని అనుకోవచ్చు.

# వరంగల్ ఎయిర్‌పోర్ట్‌పై ఎదురుచూపులకు తెర.. కేంద్రం కీలక హామీ!

**మామునూరు ఎయిర్‌పోర్టు పనులకు త్వరలో టెండర్లు పిలుస్తామన్న కేంద్ర మంత్రి**

**2028 జూన్ 2 నాటికి పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడి హామీ**

**253 ఎకరాలు ఇచ్చిన రాష్ట్రానికి కేంద్రం ప్రశంస**

**ఆదిలాబాద్‌లో 1,500 ఎకరాల భూసేకరణ**

**కేంద్ర సహకారంపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం రేవంత్**

వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. మరో మూడు, నాలుగు వారాల్లో టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తామని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. 2028 జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్‌ను పూర్తి చేస్తామని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన సందర్భంగా ఈ హామీ ఇచ్చారు.సమావేశంలో రాష్ట్రంలోని విమానాశ్రయాల అభివృద్ధిపై విస్తృతంగా చర్చించినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో 253 ఎకరాల భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీకి అప్పగించిందని చెప్పారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తన హయాంలో తెలంగాణకు ఎయిర్‌పోర్టులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపైనా కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు కోసం 1,500 ఎకరాల భూమిని సేకరిస్తున్నట్లు వెల్లడించారు. రక్షణ శాఖకు కూడా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అవసరమని తెలిపారు. దేశవ్యాప్తంగా మరో 100 కొత్త విమానాశ్రయాలను నిర్మించే లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోందని వెల్లడించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్



రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడి సహకారం మరువలేనిదని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యంలో తెలంగాణ కూడా భాగస్వామి కావాలని కోరుకుంటోందని తెలిపారు. దేశ జీడీపీలో తెలంగాణ ఐదు శాతం వాటా అందిస్తోందని పేర్కొన్నారు.

# 'సివిల్స్'కు దీర్ఘకాలిక ఉచిత కోచింగ్

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్- 2027 దీర్ఘకాలిక ఉచిత కోచింగ్ కోసం వెనుకబడిన తరగతుల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ప్రభుత్వం ఆహ్వానిస్తుంది. దీనికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ కోసం 'తెలంగాణ బీసీ ఉపాధి నైపుణ్యాభివృద్ధి, శిక్షణా కేంద్రం మంగళవారం ప్రకటనను విడుదల చేసింది. ఈ కోచింగ్ ఆగస్టు 24 నుంచి 2027, మే వరకు హైదరాబాద్, లక్ష్మీనగర్ కాలనీలో టీజీ బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించనున్నారు.

**ఎంపిక:**దీనిలో 150 మంది అభ్యర్థులకు ప్రవేశం కల్పిస్తారు. వీరిలో 100 మంది అభ్యర్థులను ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు. గతంలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన 50 మంది అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష లేకుండానే నేరుగా ప్రవేశం కల్పిస్తారు.

**సౌకర్యాలు:**ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 5000 స్టైపెండ్ ఇస్తారు. ఒకసారి పుస్తక నిధి కింద రూ. 5000 చెల్లిస్తారు. గ్రంథాలయం, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్, ఎక్స్‌పీరియన్స్‌డ్ ఫ్యాకల్టీల ద్వారా బోధన ఇప్పిస్తారు.

**అర్హతలు:**గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ. 1.50 లక్షలోపు, పట్టణ ప్రాంతంలో రూ. 2 లక్షలలోపు ఉండాలి. ఉద్యోగం లేకుండా, ఇతర విద్యా కోర్సులు అభ్యసించకుండా ఉండాలి. ఇతర ప్రభుత్వ సంక్షేమ శాఖల ద్వారా ఇలాంటి ఉచిత కోచింగ్ పొందకూడదు.

**ముఖ్యమైన తేదీలు:**ఆన్‌లైన్ దరఖాస్తులను జూలై 17 నుంచి ఆగస్టు 7 వరకు స్వీకరిస్తారు. హాల్ టికెట్ల డౌన్‌లోడింగ్ ఆగస్టు 13 నుంచి ఉంటుంది. స్క్రీనింగ్ పరీక్ష ఆగస్టు 16న నిర్వహిస్తారు. ఫలితాలు ఆగస్టు 19న విడుదల చేస్తారు. ధ్రువపత్రాలను ఆగస్టు 21 నుంచి ఉంటుంది. ఆగస్టు 24 నుంచి ప్రారంభిస్తారు.

ఇతర వివరాలకు వెబ్‌సైట్ **www.tgbcstudycircle.cgg.gov.in** లో గాని, టీజీ బీసీ స్టడీ సర్కిల్, రోడ్ నంబర్ 8, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ అడ్రస్‌లో లేదా ఫోన్ 040-24071178, 7780359322 నంబర్లలో సంప్రదించవచ్చు

# ఎయిర్‌పోర్ట్ అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి

- మొదటి పేజీ తరువాయి

భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా డిజైన్లు ఉండాలని భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు.ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయం నిర్మించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణ సంస్థలు (ఫ్లైయింగ్)నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు.లి హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కేంద్ర మంత్రి సీఎంకు సూచించారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ సెక్రటరీ మురళీధర్ మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలు ఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశం అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి తాము పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో తమకు సహకరిస్తుందని, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏవైనా సమాచారలోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి వస్తున్నామని, దానిపైనా రాజకీయంగా విమర్శలు చేయడం తగదని సీఎం హితవు పలికారు.

విమానాశ్రయాలతోనే అనేక దేశాలు అభివృద్ధి చెందాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రాష్ట్రాలు పోటీపడుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనంత త్వరగా తెలంగాణ ప్రభుత్వం విమానశ్రయానికి అవసరమైన భూ సేకరణ చేసి ఇచ్చి చరిత్ర సృష్టించిందని ఆయన అభినందించారు. ఇంత త్వరగా స్పందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. భూ సేకరణ, ఇతర అంశాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ మాదిరే స్పందించాలని కేంద్రం మంత్రి సూచించారు. వరంగల్ సంస్కృతికి అద్దం పట్టేలా విమానాశ్రయ డిజైన్ ఉంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

## వెనక్కి తగ్గేది లేదంటున్న కవిత

- మొదటి పేజీ తరువాయి

అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. తమ వైపు నుంచి కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఆలోచన చేయాలని కోరారు. కాగా.. ఎన్నికల సంఘం సూచించిన గడువు.. సోమవారంతో ముగియనున్న నేపథ్యంలో పీపుల్ రిప్రజెంటేటివ్ యాక్ట్-1951 సెక్షన్ 29ఏ ప్రకారం.. తమ అభ్యర్థనను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## సింగరేణిని కాపాడతాం..

- మొదటి పేజీ తరువాయి

భారీ దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు.రాజకీయాలు చేయడానికి తాను ఇక్కడికి రాలేదని, సింగరేణిని కాపాడుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకులు సంస్థ ఆదాయాన్ని ఫుట్‌బాల్ మ్యాచ్‌లు వంటి అనవసరమైన వాటికి మళ్లించారని దుయ్యబట్టారు. ప్రధాని మోదీ హయాంలో సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించి కార్మికులకు అసలైన భరోసా కల్పించామన్నారు. సింగరేణి మనుగడ కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా కేంద్రం అండగా నిలబడుతుందని, కార్మికుల ప్రయోజనాలను కాపాడి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి బిజీబిజీ..

- మొదటి పేజీ తరువాయి

సమావేశమై రీజినల్ రింగ్ రోడ్డు తో పాటు తెలంగాణలోని పలు జాతీయ రహదారుల నిర్మాణాల గురించి మాట్లాడారు.

**రీజినల్ రింగ్ రోడ్డుపై చర్చ..**

ఈ సమావేశంలో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి 95 శాతం భూసేకరణ పూర్తయిందని సీఎం వివరించారు. ఉత్తర భాగం పనులు ప్రారంభించేందుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలని నితిన్ గడ్కరీని కోరారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన కేంద్ర అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హైదరాబాద్ -- అమరావతి మధ్య 12వ వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టాలని కూడా సీఎం రేవంత్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా, పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు.

**కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సీఎం రేవంత్ సమావేశం..**

మరోవైపు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కూడా సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలోని అదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న విమానాశ్రయాల అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ప్రత్యేకంగా అదిలాబాద్ విమానాశ్రయం, వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన డిజైన్, మౌలిక వసతుల కల్పన, నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. ఈ ప్రాజెక్టులను వేగవంతం చేసి తెలంగాణలో ప్రాంతీయ విమాన సేవలను విస్తరించాలని సీఎం కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలో రహదారులు, విమానాశ్రయాల అభివృద్ధికి కేంద్ర సహకారం అందించే అంశంపై ఈ భేటీలు కీలకంగా మారాయి.

## కాళేశ్వరం పై బీజేపీ కిం కర్తవ్యం...

- మొదటి పేజీ తరువాయి

స్పందిస్తోంది. తాము సొంత నిర్ణయాలు తీసుకోవడం లేదని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్డీఎస్ఏ సిఫారసులనే తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని ప్రభుత్వం గట్టిగా వాదిస్తోంది. ఒకవేళ ఎన్డీఎస్ఏ నివేదికను కాదని నీటిని నిలిపితే, భవిష్యత్తులో బ్యారేజీకి ఏమైనా నష్టం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. కేంద్ర సంస్థ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే లేనిపోని సాంకేతిక, చట్టపరమైన సమస్యలు వస్తాయని ప్రభుత్వం వివరిస్తోంది. బీజేపీ నేతలు ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ఇలాంటి డిమాండ్లు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు.ఈ గందరగోళాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా పూర్తిగా వాడుకుంటోంది. బీఆర్ఎస్ చెప్పినట్లే బీజేపీ నేతలు ఆడుతున్నారంటూ కాంగ్రెస్ కొత్త పల్లవి అందుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైనింగ్, వైఫల్యాలపై బీఆర్ఎస్ తీరును గతంలో తప్పుబట్టిన బీజేపీ, ఇప్పుడు అదే బీఆర్ఎస్ లైన్‌ను ఎందుకు అందుకుందని ప్రశ్నిస్తోంది. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే రంగంలోకి దిగి.. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు రాసిన స్క్రిప్ట్ ప్రకారమే ఈటల రాజేందర్ నడుచుకుంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్, బీజేపీల మధ్య అంతర్గత అవగాహన కుదిరిందనే అనుమానాలకు ఈ వైఖరే నిదర్శనమని కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి.వాస్తవానికి కాళేశ్వరం అవినీతిపై బీఆర్ఎస్‌ను గద్దె దించుతామని గతంలో బీజేపీ పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను టార్గెట్ చేసే క్రమంలో, బీఆర్ఎస్ వాదనకు బలం చేకూర్చేలా మాట్లాడడం ఆ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. ఒకవైపు కేంద్ర సంస్థ నీళ్లు నిలపొద్దంటుంటే, మరోవైపు రాష్ట్ర నేతలు నీళ్లు నింపాలనడం ద్వంద్వ వైఖరిని సూచిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అంశంపై పార్టీలో సరైన సమన్వయం, స్పష్టత కొరవడిందని స్వయంగా బీజేపీలోని కొందరు ముఖ్య నేతలే అంతర్గత చర్చల్లో అభిప్రాయపడుతున్నారు.మొత్తానికి, కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ ఎంత ఆలస్యమైతే అంత రాజకీయ ప్రయోజనం పొందాలని ఒకరు, కేంద్ర నివేదికలను అడ్డం పెట్టుకుని ప్రత్యర్థులను కట్టడి చేయాలని మరొకరు చూస్తున్నారు. ఈ రాజకీయ చదరంగంలో బీజేపీ తీసుకుంటున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలు ఆ పార్టీకే తిప్పలు తెచ్చిపెట్టేలా కనిపిస్తున్నాయి.

## కేటీఆర్ పాదయాత్ర పోస్ట్ పోన్..?

హైదరాబాద్, జూలై 14 :తెలంగాణలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ పాదయాత్ర చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఈ ఏడాది నుంచే ఆ పాదయాత్ర ప్రారంభం కావాల్సి ఉంది. దీనిపై కేటీఆర్ ..



పార్టీలోనూ.. తన కుటుంబంలోనూ చర్చించినట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. రాజకీయంగా పాదయాత్ర ఏమేరకు తమకు దోహదపడుతుందన్న విషయంపైనా ఆయన ఆరా తీశారు. అధికారంలోకి వచ్చేందుకు ఇది ఎంతవరకు ఉపయోగపడుతుందన్నది కూడా తెలుసుకున్నారు.పాదయాత్ర చేయడం ద్వారా తెలంగాణ ప్రజలకు చేరువ కావడం ఒక భాగమైతే.. మరోవైపు పార్టీని డెవలప్ చేసుకోవడం మరో లక్ష్యంగా ఉంది. ఈ నేపథ్యంలోనే పాదయాత్రకు కేటీఆర్ తొలిసారి ప్రాధాన్యం ఇస్తున్నారన్న చర్చ కూడా ఉంది. మరోవైపు కేసీఆర్ సైతం బస్సు యాత్ర చేస్తారని పార్టీ వర్గాలు ప్రకటించాయి. దీనిని కేటీఆర్ కూడా ఔననే చెప్పారు. సో.. అటు కేటీఆర్, ఇటు కేసీఆర్ ఏకకాలంలో ప్రజలను కలుసుకునేందుకు ప్రాధాన్యం ఇచ్చి.. తద్వారా మరోసారి అధికారంలోకి వచ్చే ప్రయత్నాలు చేయడం ఖాయమన్న బీఆర్ఎస్ వర్గాల మాట.అయితే... ఇప్పుడు రెండు యాత్రలు కూడా వాయిదా పడ్డాయని తెలుస్తోంది. ఈ ఏడాదే పాదయాత్ర ప్రారంభిస్తానని కేటీఆర్ చెప్పినప్పటికీ.. ప్రజల్లో ఆమేరకు అవసరమైన రాజకీయ పరిస్థితి కనిపించడం లేదని దీంతో ఇప్పుడు పాదయాత్ర చేసినా విఫల ప్రయత్నమే అవుతుందన్న ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డిపై ప్రజల్లో ఎక్కడా మొహం మొత్తలేదు. పైగా.. ప్రభుత్వ వాదన విషయంలో ప్రజలు అర్థం చేసుకుంటున్న పరిస్థితి కూడా కనిపిస్తోంది.దీంతో ఇప్పటికిప్పుడు సర్కారుపై వ్యతిరేకత లేదన్నది సుస్పష్టమవుతోంది. సహజంగా ఇలాంటి పాదయాత్రలు.. ప్రజల్లో సదరు ప్రభుత్వాలపై వ్యతిరేకత ప్రారంభమైనప్పుడు చేపడితే ఫలితం ఆశించినట్టుగా ఉంటుంది. కానీ, ఇప్పుడు తెలంగాణలో కేటీఆర్ ఆశించినట్టుగా వ్యతిరేకత కనిపించడం లేదు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి విషయంలో మరింత సానుకూలంగానే వ్యవహరిస్తున్నారన్న పేరు వినిపిస్తుండడంతో తన పాదయాత్ర సహా కేసీఆర్ బస్సు యాత్రలను వచ్చే ఏడాదికి పోస్టు పోన్ చేసుకున్నారని తెలుస్తోంది. అయితే.. దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు కనపడట్లేదా?: బండి సంజయ్

**ఒవైసీ కాలేజీ చెరువులో లేదని నమ్మించే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందన్న బండి సంజయ్**

**ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధిని మారుస్తోందని విమర్శ**

**నచ్చని వారిని టార్గెట్ చేసుకుని దాడులు చేయడం సరికాదని హితవు**



ప్రపంచమంతా చూస్తున్నా.. ఒవైసీ కళాశాల చెరువులో లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా నమ్మించే ప్రయత్నం చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. నిరుపేదల ఇళ్లను కూల్చడానికి ఉన్న ఉత్సాహం, అందరికీ కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న ఈ భారీ ఆక్రమణలపై ఎందుకు చూపించడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు నిజంగానే కంటిచూపు సమస్య ఉందా? లేక ఎంఐఎంతో ఉన్న రాజకీయ బంధం వల్ల ఆ సంకల్పం లోపించిందా? అంటూ ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ నాయకుల కంటి జబ్బును నయం చేసేందుకు బీజేపీ కార్యకర్తలంతా కలిసి ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించాలని బండి సంజయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కళ్లు పరీక్షించాక కూడా అక్కడ చెరువు ఆక్రమణ కనిపించకపోతే, అది కంటి లోపం కాదని, కచ్చితంగా రాజకీయ లోపమేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ అవసరాలకు, ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధి గీతలను ఇష్టమొచ్చినట్లు మారుస్తోందనే అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని కాగితాల మీద చెప్పే ప్రభుత్వం... ఆచరణలో మాత్రం పేదలకు ఒక న్యాయం, అధికార పక్షానికి దగ్గరగా ఉండే ఎంఐఎం లీడర్లకు మరో న్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. నచ్చిన వారిని వదిలేసి, నచ్చని వారిపై ఎంపిక చేసుకుని మరీ దాడులు చేయడం సరికాదని హితవు పలికారు. చెరువుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం ఈ ద్వంద్వ వైఖరిని పక్కనబెట్టాలని డిమాండ్ చేశారు.

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం...

# పెద్దపల్లి మున్సిపల్ ఏఈ ఇంట్లో నోట్ల కట్టలు!

**పెద్దపల్లి మున్సిపల్ ఏఈ కల్లేపల్లి సతీశ్ కుమార్ అరెస్ట్**

**రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత**

**కాంట్రాక్ట్ బిల్లు మంజూరు కోసం లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణ**

**అధికారి ఇంట్లో రూ.32 లక్షలకు పైగా లెక్కల్లో చూపని నగదు స్వాధీనం**


**నిందితుడిని కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్న అధికారులు**



పెద్దపల్లి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం జరిపిన దాడిలో ఓ అవినీతి అధికారి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా (ఏఈ) పనిచేస్తున్న కల్లేపల్లి సతీశ్ కుమార్, ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ, కునారం రోడ్డులో ఉన్న హిందూ శ్మశాన వాటికల అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు రావాల్సిన రూ.12.28 లక్షల తుది బిల్లును ప్రాసెస్ చేసి, మంజూరు కోసం పంపడానికి సతీశ్ కుమార్ ఈ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు, కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు పక్కా ప్రణాళికతో సతీశ్ కుమార్ నివాసంలో అతడు లంచం స్వీకరిస్తుండగా పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్న అనంతరం, ఏసీబీ అధికారులు సతీశ్ కుమార్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని రూ.32,31,900 నగదు లభించడంతో అధికారులు సైతం విస్మయానికి గురయ్యారు. లంచం సొమ్ముతో పాటు ఈ నగదును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సతీశ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నామని, కరీంనగర్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా తమకు సమాచారం ఇవ్వాలని ఏసీబీ ప్రజలను కోరింది. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేసింది.

# హైదరాబాద్ లో..

# చెరువుల అభివృద్ధికి రూ.227 కోట్లు



**హైదరాబాద్:** హైదరాబాద్ నగర పరిధిలో( ఓఆర్ఆర్ లోపల) నాలుగు చెరువుల అభివృద్ధికి తొలి దశ కింద రూ.227.98 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులిచ్చింది. చెరువుల పునరుద్ధరణ, సమగ్ర అభివృద్ధి పనులకు ఈ నిధులు ఖర్చు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.74.35 కోట్లతో జీడిమెట్ల ఫాక్స్ సాగర్, రూ.68 కోట్లతో అమీన్‌పూర్ చెరువు, రూ.35 కోట్లతో అంబర్ చెరువు(భాగ్‌మీర్), రూ.50.63 కోట్లతో సరూర్‌నగర్ చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపింది. మూడు దశల్లో ఈ నాలుగు చెరువుల పనులు చేపట్టనున్నారు. నాలుగు చెరువుల అభివృద్ధికి రూ.536 కోట్లు ఖర్చు చేయనుంది. రెండో దశలో రూ.147.46 కోట్లు, మూడో దశలో సుందరీకరణ పనులకు రూ.161.06 కోట్లు వెచ్చించనున్నారు. ఈ పనులను హైడ్రా ద్వారా చేపట్టనున్నట్లు తెలిపింది. మరో ఉత్తర్వులో ప్రభుత్వం హైడ్రాకు రూ.12.50 కోట్ల నిధుల విడుదలకు ఉత్తర్వులిచ్చింది.

# వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలపై కేంద్ర మంత్రితో చర్చ...

**ఢిల్లీలో విలేకరులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ:** వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయిడుతో చర్చించాం. రెండు ఎయిర్ పోర్టుల నిర్మాణానికి కేంద్ర మంత్రి సహకరిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన ఢిల్లీలో విలేఖరులతో మాట్లాడారు.రేవంత్ మాట్లాడుతూ దేశ జనాభాలో 2.50 శాతం జనాభా ఉన్న తెలంగాణ 5 శాతం జీడీపీ వాటా కలిగి ఉంది. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విమానాశ్రయాలు అవసరం . ఈ రెండు విమానాశ్రయాల పనులు 2028, జూన్ 2 నాటికి పూర్తి చేసి ఆ రోజు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వరంగల్ విమానాశ్రయం ఆకృతిలో కాకతీయ సంస్కృతికి పెద్ద పీట వేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారానికి అవసరమైన చర్చలు చేపడుతున్నాం. అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకార స్ఫూర్తి కొనసాగుతుంది. పార్లమెంట్ సమావేశాల సమయంలో ఢిల్లీ వచ్చి కేంద్ర మంత్రులను కలుస్తానని వెల్లడించారు.

# ఒక్కసారిగా తగ్గిన సల్కం చెరువు విస్తీర్ణం..

**దుమారం రేపుతున్న యూ-టర్న్**

**హైదరాబాద్, జూలై 14 :** హైదరాబాద్‌లో చెరువుల పరిరక్షణ పరిధిలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే వినిపించిన 'చట్టం ఎవరికైనా ఒక్కటే' అనే నినాదం ఇప్పుడు పాతబస్తీ సల్కం చెరువు సాక్షిగా అభాసుపాలవుతోంది. పేదల ఇళ్లు, సామాన్య బిల్డర్ల భవనాలపై బుల్డోజర్లతో విరుచుకుపడే 'హైడ్రా' కన్ను, మిత్రపక్షమైన ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీకి చెందిన విద్యాసంస్థల దగ్గరకు వచ్చేసరికి మూతపడిందా? అనే అనుమానాలు బలపడుతున్నాయి. చాంద్రాయణగుట్ట బండ్లగూడ ఖల్సాలోని సల్కం చెరువు పరిధిలో ఉన్న బారిస్టర్ ఫాతిమా ఒవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్ వివాదంలో తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో తీసుకున్న అనూహ్యమైన యూ–టర్న్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను దుమారం రేపుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం రాజకీయ ప్రయోజనాల కోసం నిబంధనలను ఎలా తుంగలో తొక్కిందో ఈ ఉదంతం స్పష్టం చేస్తోంది.సల్కం చెరువు ఆక్రమణలపై అడ్వకేట్ విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్ వెనుక సుదీర్ఘ పొలిటికల్ అండ్ లీగల్ డ్రామా దాగి ఉంది. 2016 లో ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ప్రాథమిక సర్వే నోటిఫికేషన్ ప్రకారం.. సల్కం చెరువు వైశాల్యం దాదాపు 36 ఎకరాల ప్రభుత్వ భూమి. అప్పట్లో అధికారికంగా విడుదల చేసిన మ్యాపులు ఈ ఒవైసీ విద్యాసంస్థల భవనాలు స్పష్టంగా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నట్లు తేల్చిచెప్పాయి.కానీ, తాజా విచారణలో ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు సమర్పించిన మెమో చూసి స్వయంగా హైకోర్టే ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ విద్యాసంస్థలు అసలు ట్యాంక్ బెడ్ లేదా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే లేవంటూ ప్రభుత్వం




క్లీన్ చిట్ ఇవ్వడం, మిషన్ కాకతీయ కింద చెరువు చుట్టూ రింగ్ బండ్ నిర్మించామని చెప్పడం ప్రభుత్వ ద్వంద్వ నీతిని బట్టబయలు చేసింది. 2016 నాటి నోటిఫికేషన్‌కు భిన్నంగా ఇప్పుడు చెరువు వైశాల్యం ఎలా కుంచించుకుపోయింది? రాజకీయ ఒత్తిళ్లతో ఎఫ్‌టీఎల్ సరిహద్దులను మార్చడానికి గల కారణాలేంటని ప్రశ్నిస్తూ ఇరిగేషన్, రెవెన్యూ, హైడ్రా శాఖలను జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం నిలదీయడం ప్రభుత్వ వైఖరిని ఎండగడుతోంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఎంఐఎం పార్టీతో అంతర్గతంగా నడుపుతున్న ఫ్రెండ్లీ బంధాన్ని కాపాడుకోవడానికే ఈ డిఫెన్సివ్ స్టాండ్ తీసుకున్నారనేది బహిరంగ రహస్యం. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డికి ఎంఐఎం పరోక్ష మద్దతు ఇస్తుండటంతో, పాతబస్తీ పెద్దలను నొప్పించకుండా ఉండేందుకు అధికారులు రీ–సర్వేల పేరుతో కాలయాపన చేసి, చివరకు నివేదికలనే మార్చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "ఎంతటివారైనా సరే.. చెరువులను ఆక్రమిస్తే వదిలేది లేదు" అంటూ సీఎం రేవంత్ రెడ్డి బిల్డప్ ఇచ్చిన హైడ్రా బ్రాండ్ ఇమేజ్‌కు ఈ సల్కం చెరువు వ్యవహారం పెద్ద మచ్చగా మారింది. చట్టం అందరికీ ఒక్కటే అన్న సూత్రం అధికార పక్ష రాజకీయ అవసరాలకు లోబడి ఎలా మారిపోతుందో ఈ కేసు రుజువు చేస్తోంది.ప్రభుత్వం తీసుకున్న ఈ పక్షపాత నిర్ణయంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ వ్యవహారంపై ఘాటుగా స్పందిస్తూ.. కాంగ్రెస్ నాయకులకు ఉచిత కంటి పరీక్షలు చేయించాలని ఎద్దేవా చేశారు. ఓవైసీ కాలేజీ చెరువులోనే ఉందన్న విషయం ప్రపంచం మొత్తానికి స్పష్టంగా కనిపిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించట్లేదని విమర్శించారు. పేదల ఇళ్లను కూల్చడానికి వేగంగా వచ్చే హైడ్రా, మిత్రపక్షం అక్రమ నిర్మాణాల దగ్గరకు వచ్చేసరికి వెనకడుగు వేస్తోందన్నారు. కాంగ్రెస్ రాజకీయ రంగోలీ వేసిన ప్రతిచోటా ఎఫ్‌టీఎల్ లైన్లు మాయాజాలంతో మారిపోతాయని ఆయన తీవ్రంగా ఆరోపించారు.ప్రభుత్వం ఓవైసీ విద్యాసంస్థలను కాపాడటానికి ఎన్ని ప్రహసనాలు ఆడినా, న్యాయస్థానం మాత్రం ఈ కేసును తేలికగా వదిలేలా లేదు. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఈ కాలేజీకి అసలు అనుమతులు లేవని ఒకసారి, కేవలం ఇతర విద్యార్థులకు వసతి కల్పిస్తున్నారని మరోసారి పరస్పర విరుద్ధ సమాధానాలు చెప్పడంపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యావరణం, సహజ వనరుల రక్షణ ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశమని స్పష్టం చేస్తూ, అన్ని శాఖలు 3 వారాల్లో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ సర్కార్ నిబంధనలను తుంగలో తొక్కినా.. న్యాయస్థానం పర్యవేక్షణలో సల్కం చెరువు ఆక్రమణల నిజాలు త్వరలోనే పూర్తిగా బయటకు రావడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఓవైసీని భయపెడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**హైదరాబాద్, జూలై 14:** మునుపెన్నడూ లేని విధంగా సాగుతున్న ఈ ఓటర్ల జాబితా ప్రక్షాళన, దశాబ్దాలుగా పాతబస్తీని తమ రాజకీయ సామ్రాజ్యంగా ఏలుతున్న మజ్లిస్ పార్టీకి, ముఖ్యంగా ఓవైసీ కుటుంబానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. క్షేత్రస్థాయిలో నకిలీ ఓట్లు, అక్రమ ఓట్ల వ్యవహారం ఈ ప్రత్యేక తనిఖీలతో వెలుగులోకి రాబోతుండటమే ఇందుకు ప్రధాన కారణమనే చర్చ జోరందుకుంది.హైదరాబాద్ జిల్లా పరిధిలోని చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, బహదూర్‌పురా వంటి పాతబస్తీ నియోజకవర్గాల్లో ప్రతి ఎన్నికల్లోనూ అత్యంత తక్కువ ఓటింగ్ శాతం నమోదవుతుంటుంది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా సగటు ఓటింగ్ 45శాతం నుండి 50శాతం లోపే ఉండటానికి ప్రధాన కారణం ఓటర్ల జాబితాలోని అడ్డగోలు లోపాలేనని ఈ నిరంతర తనిఖీలు స్పష్టం చేస్తున్నాయి. గతంలో బూత్ లెవెల్ అధికారులు కేవలం ఆధార్ కార్డ్ లేదా ఏదైనా ఒక సాధారణ గుర్తింపు పత్రాన్ని చూసి ఓట్లు నమోదు చేసేవారు. దీనివల్ల ఒకే ఇంట్లో పదుల సంఖ్యలో ఓట్లు ఉండటం, చనిపోయిన వారి పేర్లు, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి ఓట్లు కూడా జాబితాలో అలాగే ఉండిపోయాయి.ప్రస్తుత కఠినమైన 'స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్'లో అధికారులు పౌరసత్వం, స్థానికతను నిరూపించుకోవడానికి దశాబ్దాల నాటి మున్సిపల్ అసెస్‌మెంట్ రసీదులు, రిజిస్టర్డ్ సేల్ డీడ్స్ వంటి పక్కా లీగల్ డాక్యుమెంట్లు అడుగుతున్నారు. పాతబస్తీలో తరతరాలుగా నివసిస్తున్న మెజారిటీ ముస్లిం పేద కుటుంబాలు అద్దె ఇళ్లలోనో, సరైన పత్రాలు లేని పాత ఇళ్లలోనో ఉంటుండటంతో ఈ పత్రాలు చూపించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రక్రియ ముగిసేసరికి పాతబస్తీలో భారీ సంఖ్యలో బోగస్, బల్క్ ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.ఈ ఓట్ల గల్లంతు భయం వెనుక ఎంఐఎం పార్టీ ఉనికికి సంబంధించిన పెద్ద రాజకీయ సంక్షోభం దాగి ఉంది. పాతబస్తీలో పోలింగ్ శాతం తక్కువగా ఉన్నప్పటికీ, అక్కడ నమోదయ్యే లాయల్ ఓట్ బ్యాంక్, బల్క్ ఓటింగ్ ఆధారంగానే అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీలు దశాబ్దాలుగా ఏకపక్ష విజయాలను సాధిస్తూ వస్తున్నారు. ఈ ప్రత్యేక ప్రక్షాళన వల్ల లక్షలాది ఓట్లు తొలగిపోతే, ఎంఐఎం సంప్రదాయ ఓట్ బ్యాంక్ ఛిన్నాభిన్నమవుతుంది.రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సీట్ల సంఖ్య దారుణంగా పడిపోయే ప్రమాదం ఉంది. ఓటర్ల జాబితాలో నకిలీలు ఏరివేస్తే, ఓవైసీ కుటుంబానికి పాతబస్తీపై ఉన్న తిరుగులేని రాజకీయ పట్టు సడలిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.తమ రాజకీయ కోటను కాపాడుకునేందుకు రంగంలోకి దిగిన ఎంఐఎం అగ్రనేత అసదుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే వ్యూహానికి తెరలేపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ దొరకకపోవడంతో, ఎంఐఎం ప్రతినిధి బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వినతిపత్రం సమర్పించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 162ని ఉపయోగించి, కర్ణాటక ప్రభుత్వం సకల సేవల చట్టం–2011 కింద జారీ చేస్తున్నట్లుగా, ఇక్కడి ఓటర్లకు కూడా శాశ్వత నివాస



ధృవీకరణ పత్రాలు లేదా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఓవైసీ డిమాండ్ చేస్తున్నారు. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న బ్లాక్‌మెయిల్ రాజకీయంగా విమర్శకులు అభివర్ణిస్తున్నారు.మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి ఈ శాశ్వత నివాస ధృవీకరణ డిమాండ్‌పై అత్యంత వ్యూహాత్మకంగా మౌనం వహిస్తున్నారు. తెలంగాణలో స్థానికత అనేది సెంటిమెంట్‌తో కూడిన అంశం కావడంతో, ఎంఐఎం అడిగినట్లు హడావుడిగా శాశ్వత నివాస పత్రాలు జారీ చేస్తే అది రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ దుమారానికి దారి తీస్తుంది, పైగా బీజేపీ దీనిని ప్రధాన ఆయుధంగా మార్చుకుంటుంది. చట్టపరంగా ఓటర్ల జాబితా సవరణ అనేది పూర్తిగా కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలోని అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఏదేమైనా, ఈ స్పెషల్ రివిజన్ ప్రక్రియ పూర్తయ్యే సరికి పాతబస్తీ రాజకీయ చిత్రపటంలో ఓవైసీ మార్క్ ఏకపక్షాధిపత్యానికి బ్రేకులు పడటం ఖాయంగా కనిపిస్తోంది.

# పరుగులు పెడుతున్న బుల్లెట్ ట్రైన్....



**హైదరాబాద్, జూలై 14:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. దీనిలో భాగంగానే ఫ్యూచర్ సిటీ సహా బుల్లెట్ ట్రైన్, మెట్రో వ్యవస్థలను కీలకంగా తీసుకుంది. మెట్రో ను సైతం ప్రభుత్వమే కొనుగోలు చేసింది. దీనిని విస్తరించే ప్రతిపాదనను కూడా సర్కారు సిద్ధం చేసింది. ఇక, ఫ్యూచర్ సిటీని 14 వేల ఎకరాలకు పరిమితం చేయాలని అనుకున్నా.. ఇప్పుడు దాదాపు మరో 14 వేల ఎకరాలకు విస్తరించనుంది. మరోవైపు బుల్లెట్ రైల్ కారిడార్ ప్రతిపాదనలు కూడా రెడీ అవుతున్నాయి. ఇవన్నీ.. చెప్పుకొనేందుకు బాగానే ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఏమేరకు సాకారం అవుతాయన్నది ప్రశ్నగా మారింది. దీనికి కారణం.. భూముల సమస్యే. అటు ఫ్యూచర్ సిటీ కోసం భూ సేకరణ (2013 నాటి చట్టం) చేపట్టాలని నిర్ణయించారు. కానీ, దీనికి అనుకున్న విధంగా ప్రజల నుంచి రెస్పాన్స్ రాలేదు. పైగా.. రాజకీయ జోక్యం పెరిగిందన్న టాక్ కూడా వినిపిస్తోంది. దీంతో భూసేకరణ వ్యవహారం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఇక, బుల్లెట్ ట్రైన్‌కు ఆదిలోనే రెడ్ సిగ్నల్స్ పడుతున్నాయి. బహదూర్‌పురలో భూములు ఇచ్చేందుకు రైతులు ససేమిరా అంటున్నారు. పైగా ఈ భూముల్లోనే ఎక్కువగా పంటలు పండుతుండడంతో రైతులకు సెంటిమెంటుగా మారింది. దీంతో వారు సదరు భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఇప్ప టికే చేపట్టిన సర్వేలో 30 శాతం మంది తమ భూములు ఇవ్వబోమని చెబుతున్నారు. ఒకవేళ భూములు కావాలంటే బహిరంగ ధరలకు కొనుగోలు చేయాలని చెబుతున్నారు. ఇది సర్కారుకు మరింత భారంగా మారనుంది. మెట్రో పరిస్థితి కూడా దాదాపు ఇలానే ఉంది. ఒకవైపు భూముల సమస్యలతో పాటు.. మెట్రో అలైన్‌మెంటు విషయంలో చోటు చేసుకున్న విమర్శలు రాజకీయంగా ఇరకాటంలోకి నెడుతున్నాయి. మరోవైపు కేంద్రం నుంచి ఆశించిన మేరకు సహకారం లేదని సీఎం రేవంత్ స్వయంగా చెబుతున్నారు. రుణం విషయంలోనూ సర్కారు స్పందించడం లేదని అంటున్నారు. ఈ పరిణామాలతో ఈ మూడు ప్రాజెక్టులు కూడా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా మారడం గమనార్హం. కానీ, మరో రెండు సంవత్సరాల్లో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వీటిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

# మాజీ ఐపిఎస్ ఏబికి విచారించిన సిట్

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసు లో విచారణ కొనసాగుతోంది. మంగళవారం నాడు ఏపీ క్యాడర్కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి ఏ బీ వెంకటేశ్వరరావును సిట్ విచారించింది. కేసులో సాక్షిగా ఏ బీ .వెంకటేశ్వరరావు స్టేట్మెంట్ రె సిట్ అధికారులు. నమోదు చేసారు. ఈ కేసులో ఇతర రాష్ట్ర మాజీ అధికారిని తొలిసారి సిట్ విచారించింది.

# 200 కిలోల గంజాయి రవాణా కేసు..

**సత్తెనపల్లికి చెందిన ఇద్దరి అరెస్ట్**



**సత్తెనపల్లి:** అనకాపల్లి జిల్లాలో వెలుగుచూసిన గంజాయి అక్రమ రవాణా కేసులో సత్తెనపల్లికి చెందిన ఇద్దరు యువకులను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వాహనాల తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న కారును ఆపేందుకు పోలీసులు ప్రయత్నించగా, అందులో ఉన్న వ్యక్తులు వాహనాన్ని అక్కడే వదిలి పరారైనట్లు సమాచారం. తనిఖీలు నిర్వహించిన పోలీసులు కారులో సుమారు 200 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చేపట్టిన దర్యాప్తులో ఈ అక్రమ రవాణాలో సత్తెనపల్లికి చెందిన ఇద్దరు యువకుల ప్రమేయం ఉన్నట్లు గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించి మరికొంత మంది పాత్రపై కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# బ్రోశీకోస్కోపి ద్వారా యువకుడి ప్రాణాలు కాపాడిన యశోద ఆసుపత్రి..

**శ్వాస నాళం లో ఆట వస్తువుతో ప్రమాదం**

**నాగర్ కర్నూల్ జులై 14 (స్కై న్యూస్)** శ్వాస నాళం లో దాగివున్న ఆట వస్తువును బ్రోశీకోస్కోపి వైద్యం నిర్వహించి మలక్ పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు 17 సంవత్సరాల యువకుడి కారణాలను కాపాడినట్లు ఆస్పత్రి కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ యుగేందర్ బట్టు ఆస్పత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ హెడ్ శ్రీనివాస్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తో పాటు వాసు కిరణ్ రెడ్డి లు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వాడు మాట్లాడుతూ శ్వాస నాళం లో ఆట వస్తువు చేరుకోవడంతో రోగి న్యూమోనియా తో బాధపడుతూ ఆసుపత్రికి చేరుకోవడం జరిగిందని వివిధ ఆసుపత్రిలో వైద్యం పొందిన తగ్గకపోవడం వల్ల తమను సంప్రదించగా లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవడంతో ఇరుగకాలిక ఊపిరితిత్తుల వ్యాధి వలె ఉండడం వల్ల నిర్ధారణ ఆలస్యమైందని దీనివల్ల రోగికి టీగకాలికంగా దగ్గు విజింగ్ ఊపిరితిత్తుల చీము గడ్డ మరియు శాశ్వత ఊపిరితిత్తులు దెబ్బతినే సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని వివరించారు. యశోద ఆసుపత్రి వైద్యులు




ప్రత్యేక వైద్య పరీక్షల అనంతరం శ్వాస నాళం లో ఆట వస్తువును గుర్తించి నిష్ణాతులైన వైద్యులచే విజయవంతంగా వాటిని తొలగించడం జరిగిందని తెలిపారు గతంలో రోగి నిరంతరం అనేక వ్యాధులతో ఆరోగ్య సమస్యను ఎదుర్కొనేవాడని ఆట వస్తువును తొలగించిన తర్వాత శ్వాస నాళం లో అద్దంకి తొలగి ఆరోగ్యం మెరుగుపడిందని వివరించారు. యశోద మలక్ పేట ఆసుపత్రి వైద్యులు క్లిష్టమైన వ్యాధులను గుర్తించి ఆధునిక వైద్యంతో ఎందరికో ప్రాణదానం చేశారని తెలిపారు పల్మనాలజిస్ట్ డాక్టర్ యుగంధర్ బట్టు అనస్టటాలజిస్ట్ డాక్టర్ విక్రమ్ మరియు డాక్టర్ కళాధర్ పర్యవేక్షణలో వైద్యం అందించినట్లు తెలిపారు. మలక్ పేట యశోద ఆసుపత్రిలో శ్వాసనాళాన్ని డిపోలోగా పరిశీలించడానికి జనరల్ అనస్థసియా ఫ్లెక్సిబుల్ బ్రోశీకోస్కాపి చేయడం జరిగిందని తెలిపారు రోగికి వైద్యం విజయవంతం అయిన తర్వాత వ్యాయామ సామర్థ్యం ఆకలి పెరిగాయని తమ పరిశీలనలో తెలియని వివరించారు సరైన సమయంలో తగిన చికిత్స చేయడం వల్ల శాశ్వతంగా ఊపిరితిత్తులు దెబ్బతినకుండా కాపాడే అవకాశం ఉందని వివరించారు. శ్వాసనాల సంబంధిత వ్యాధులను సాధారణ పరీక్షల్లో గుర్తించడం సాధ్యం కాకపోవచ్చుని ఆధునాతన ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అత్యంత కీలకపాత్ర పోషిస్తాయని వివరించారు తమ ఆసుపత్రిలో అనుభవతులైన నిపుణులొచ్చే వైద్యం అందించడం జరుగుతుందని వివరించారు శ్వాసనాల సమస్యలతో బాధపడే రోగులు చారవాణి నెంబర్ 9705771230 లేదా 994998378 ను సంప్రదించాలని వాసు కిరణ్ రెడ్డి తెలిపారు

# కుర్తి రావుల చెరువులో డిప్యూటీ సీఎం పర్యటన

**ఎస్సై ఆధ్వర్యంలో 80 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు!**

**జోగులాంబ గద్వాల, జూలై 14(స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామం సరికొత్త మైలురాయిని అందుకోబోతోంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై కొండ శ్రీహరి నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఆటంకాలు కలిగకుండా ముందస్తు రక్షణ ప్రణాళిక సిద్ధం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సుమారు 80 మంది ప్రత్యేక పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## చేనేత సహకార సంఘం ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ బలపరిచి గెలిచిన అభ్యర్థులకు ఘనంగా సన్మానిస్తున్న రాష్ట్ర బిజెపి నాయకులు బంగ్లాలక్ష్మీకాంత్ రెడ్డి

**ఆత్మకూరు జులై 14(స్కై న్యూస్)** చేనేత సహకార సంఘం ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీ బలపరిచి గెలిచిన అభ్యర్థులకు ఘనంగా సన్మానిస్తూ రాష్ట్ర బిజెపి నాయకులు లక్ష్మి కాంత్ రెడ్డి అమరచింత చేనేత కార్మికులు మరియు సహకార సంఘం పార్టీ బలపరిచిన "పానెల్" ఘనవిజయం ఈరోజు ప్రమాణం స్వీకరణ ఉత్సవం సందర్భంగా పార్టీ తరపున ముఖ్యఅతిథిగా హాజరైన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు వారిని సత్కరించడం జరిగింది అదే విధంగా సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు నరాల నారాయణ మంగా ఉగ్ర నరసింహ లడ్డు సత్యనారాయణ వీరన్న గౌడ్ టైలర్ నరసింహ హనుమంత్ రెడ్డి ఉదయ్ గౌడు మొదలగు వారు పాల్గొనడం జరిగింది

## ఉత్తమ సేవలతో ప్రత్యేక గుర్తింపు

**టీజేఎస్ నేత మోసలి శ్యాం ప్రసాద్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ జూన్ 14 (స్కై న్యూస్)** విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారా ప్రజలలో ప్రత్యేక గుర్తింపు సంపాదించవచ్చని టీజేఎస్ నేత మొసలి శ్యాశీ ప్రసాద్ రెడ్డి అన్నారు . బుధవారం ఇటీవల నూతనంగా ఆర్డిఓ గా బాధ్యతలు స్వీకరించిన అర్చన ను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేకమంది పేదలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని కార్యాలయానికి వచ్చే వారి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు



# సర్ ఓటర్ల నమోదు క్యాంపు పరిశీలించిన సర్పంచ్ కేస్లీ

**చుంచుపల్లి ఎమ్మార్వో తో కలిసి పరిశీలించిన సర్పంచ్**

**చుంచుపల్లి జూలై 14( స్కై న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటర్ల నమోదు కార్యక్రమం - సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా మంగళవారం రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఓటర్ల నమోదు క్యాంపును రుద్రంపూర్ సర్పంచ్ శ్రీమతి బానోతు కేశ్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును రుద్రంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి బానోత్ కేస్లీ, చుంచుపల్లి మండల ఎమ్మార్వో కలిసి పరిశీలించారు. రుద్రంపూర్ పోలింగ్ బూత్‌లకు చెందిన కొత్త ఓటర్ల దరఖాస్తులు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, పేరు తొలగింపులకు సంబంధించిన ఫారాలను పరిశీలించారు. బీఎల్ఓలు ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు,



యువతి తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి. పేరు లేనివారు, చనిపోయిన వారి పేర్లు తొలగించడం, డబుల్ ఎంట్రీలు సరిచేయడం కోసమే ఈ సర్ ప్రోగ్రాం. గ్రామంలో ఎవరూ ఓటు హక్కు కోల్పోవద్దు. ఆధార్ కార్డు, ఫోటో, చిరునామా రుజువుతో క్యాంపుకు రావాలని సర్పంచ్ కేస్లీ ప్రజలకు సూచించారు. క్యాంపులో అందించే సేవలు కొత్తగా



18 ఏళ్లు నిండిన వారికి ఓటు నమోదు ,పేరు, చిరునామా, వయసులో తప్పులు సరిచేయడం ,ఒక ఊరి నుండి మరో ఊరికి ఓటు మార్పు,చనిపోయిన వారి పేర్లు తొలగింపు లాంటివి ఇక్కడ పరిశీలించడం జరుగుతుందని వారన్నారుఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 2 కోట్ల రూపాయలతో ధర్మ పూర్ బీటి రోడ్డు పనులకు ప్రారంభం

**ఆత్మకూర్ జులై 14(స్కై న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మత్స్యకారులశాఖ క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటిశ్రీహరి అన్నగారి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత పారిశ్రామిక సహకార సంస్థ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గౌడ్ గారు సూచన మేరకుఅమర్చింత మండలంలోని ధర్మాపూర్ గ్రామానికి బీటు రోడ్డు పనులు ప్రారంభించిన డిసిసి జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ గారు అమరచింత మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి గారు అమరచింత పట్టణ అధ్యక్షులు రవికాంత్ గారు మాజీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జింక రవి యాదవ్ గారు మరియు తదితర వ్యక్తులు పాల్గొన్నారు వాకిడి శ్రీహరి ఇచ్చిన మాట ప్రకారం ధర్మపురి గ్రామానికి బీటు రోడ్డు శాంక్షన్ చేస్తానని ఎలక్షన్ టైం లో హామీ ఇవ్వడం జరిగింది ఆ మాట నిలబెట్టుకున్న సందర్భం కళ్ళముందు అభివృద్ధి చేసి చూపించాడు దీనికి పలువురు గ్రామ ప్రజలు సంతోషపడ్డారు

## 1కోటి 30 లక్షల రూపాయల పనులతో పూర్తి కావల్సిన సబ్ స్టేషన్ పనులు పర్యవేక్షణ



**ఆత్మకూర్ జులై 14 (స్కై న్యూస్)** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి మృత్యుశాఖ క్రీడ మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న గారి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత పారిశ్రామిక కేశం నాగరాజు గౌడ్ సూచనలకు ఒక కోటి 30 లక్షల రూపాయలు సబ్బేషన్ పనులు పరిశీలించడం జరిగింది అమరచింత మండల కేంద్రంలోని నాగర్ ఖద్మూర్ గ్రామలో ఆయన పర్యవేక్షించారు ఇక్కడ అభివృద్ధి పనులు చూసి గ్రామంలో ఉండే ప్రజలు సంతోషపడ్డారు అలాగే అధికారులు కూడా సంతోషం వ్యక్తపరిచారు మరియు కాంగ్రెస్ అధికారం మన చేతుల్లో అభివృద్ధి చేసుకుంటే మన దగ్గర ఉంది అందుకే ఈ ప్రజా పాలన మల్లొకసారి అధికారంలోకి రావాలని సభ ముఖంలో తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో నాగర్ ఖద్మూర గ్రామ అధ్యక్షులు జగన్ రెడ్డి తల స్థలందాత బిరప్ప గారు నరసింహులు గౌడ్ గారుబొడ్రాయి రామ్ రెడ్డి గారు రాజారెడ్డి రామ్ రెడ్డి హనుమంత రెడ్డి తిరుపతిరెడ్డి నాగేష్ గారు డి వెంకట్రాంరెడ్డి రామకృష్ణ వార్డు సభ్యుడు బండి రాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కళాశాలల బంధు విజయవంతం: ఏబీవీపీ

**నారాయణపేట జూలై 14 (స్కైన్యూస్:)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నారాయణపేట జిల్లా,లో ఏ బి వి పి ఆధ్వర్యంలో నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతంఅయింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏబీవీపీ నాయకలు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతు న్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురిం చిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబ ర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థు లను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వం లో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్న ప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయక పోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు.ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడు తున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల



హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాద న్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నా రని, నిరసన చేస్తే లాఠీ చార్జీలు చేస్తూ అక్రమ కేసు లు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చి న హామీనినిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని హెచ్చరించారు. అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణ శాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువు లకు దూరం చేస్తూ రాక్షసా నందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారుఈ కార్య క్రమంలో నారాయణపేట జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ ఇంతియా, చరణ్ రెడ్డి, మణికంఠ, అజయ్, రోహిత్, ఉదయ్, రవి తదితర కార్యకర్తలు పాల్గొని బంద్ విజయ వంతం చేశారు.

## ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా!...

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం 'చలో సచివాలయం' ఉద్రిక్తం**

**హైదరాబాద్, జూలై 14:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన "చలో సచివాలయం" ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. AISFతో పాటు SFI, AIFDS, PDSU, AISB, AIPSU విద్యార్థి సంఘాల పిలుపు మేరకు భారీ సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు, నాయకులు సచివాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. సచివాలయం సమీపంలో పోలీసులు విద్యార్థులను బారికేడ్లతో అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో విద్యార్థి నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరసనకారులను చెదరగొట్టిన పోలీసులు.. ౘాౠఖీ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్, జిల్లా సమితి సభ్యులు ఫన్నీ, అర్జున్, చరణ్, శిల్పా, శిందు, రవి, పల్లవి, రామ్‌లతో పాటు వివిధ విద్యార్థి సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు: ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. "సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. వేలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధుల విడుదలపైనే ఆధారపడి ఉందన్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యాసంస్థలు సర్టిఫికేట్లు ఇవ్వకుండా నిలిపివేస్తున్నాయని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## 1కోటి 30 లక్షల రూపాయల పనులతో పూర్తి కావల్సిన సబ్ స్టేషన్ పనులు పర్యవేక్షణ

**ఆత్మకూర్ జులై 14 (స్కై న్యూస్)** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి మృత్యుశాఖ క్రీడ మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న గారి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత పారిశ్రామిక కేశం నాగరాజు గౌడ్ సూచనలకు ఒక కోటి 30 లక్షల రూపాయలు సబ్బేషన్ పనులు పరిశీలించడం జరిగింది అమరచింత మండల కేంద్రంలోని నాగర్ ఖద్మూర్ గ్రామలో ఆయన పర్యవేక్షించారు ఇక్కడ అభివృద్ధి పనులు చూసి గ్రామంలో ఉండే ప్రజలు సంతోషపడ్డారు అలాగే అధికారులు కూడా సంతోషం వ్యక్తపరిచారు మరియు కాంగ్రెస్ అధికారం మన చేతుల్లో అభివృద్ధి చేసుకుంటే మన దగ్గర ఉంది అందుకే ఈ ప్రజా పాలన మల్లొకసారి అధికారంలోకి రావాలని సభ ముఖంలో తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో నాగర్ ఖద్మూర గ్రామ అధ్యక్షులు జగన్ రెడ్డి తల స్థలందాత బిరప్ప గారు నరసింహులు గౌడ్ గారుబొడ్రాయి రామ్ రెడ్డి గారు రాజారెడ్డి రామ్ రెడ్డి హనుమంత రెడ్డి తిరుపతిరెడ్డి నాగేష్ గారు డి వెంకట్రాంరెడ్డి రామకృష్ణ వార్డు సభ్యుడు బండి రాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ప్రమాదాల ,నివారణకే విద్యుత్ శాఖ ప్రజాబాట...

**నారాయణపేట జూలై 14: (స్కైన్యూస్)** నారాయణపేట మండ లం సింగారం గ్రామంలో బుధవారం ప్రజావాట కార్యక్రమంలో నారాయణ పేట సర్కిల్ ఎస్.ఈ. డి.నవీన్ కూమార్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్తు ప్రమాదాల నివారించేందుకు ప్రభుత్వం ఈ ప్రజా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పొలాల గట్ల దగ్గర, గ్రామీణ జనావాస పరిసరాల్లో విద్యుత్ నియంత్రికలు ప్రమాదపరితంగా ఉన్న వాటిని గుర్తించి వాటికి కంచ ఏర్పాటు చేయాలని అధికా రులకు సూచించారు. విద్యుత్తు తీగలు ఎక్కడైనా లూస్ లైన్ ఉన్నట్లయితే, డ్యామేజ్ అయిన తో పోల్స్ ను సరి చేసేందుకు కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు ఎస్.ఈ. నవీన్ కుమార్ అన్నారు. చింతల్ రాయుడు దేవాలయం దారిలో ఉన్న విద్యుత్ నియంత్రిక కు కంచె ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఎస.ఈ సూచించారు. సింగారం రైతులకు విద్యుత్ పరమైన



సమస్యలు ఉన్నట్లయితే గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి కి సూచించాలని గ్రామస్తులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఐ. రవీంద్ర చారీ, దేవణ్ణ, ఏ.ఎల్.ఎమ్. రామకృష్ణ, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం

### ప్రెస్ మీట్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ




**కొత్తగూడెం, జూలై 14:( స్కై న్యూస్):**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం కొత్తగూడెం టీబీజీకేఎస్ కార్యాలయంలో కాపు కృష్ణ -- రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని సింగరేణి కార్మికుల సమస్యలు, సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమం, పెండింగ్ డిమాండ్ల సాధనపై చర్చించారు.సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, సంస్థలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమమే సంఘం ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో నాయకులు:తుమ్మ శ్రీనివాస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్,గడప రాజయ్య -- వైస్ ప్రెసిడెంట్ ,వసికర్ల కిరణ్ కుమార్ -- రాష్ట్ర జాయింట్ సెక్రటరీ,కసితపు విజయ్ కుమార్ -- రాష్ట్ర కమిటీ సభ్యుడు,ప్రసాద్ -- రాష్ట్ర కమిటీ సభ్యుడు ,మహేందర్ -- రాష్ట్ర కమిటీ సభ్యుడు,కందాల రాజేష్ -- రాష్ట్ర కమిటీ సభ్యుడు,ఎన్. వెంకటేశ్వర్లు -- పిట్ సెక్రటరీ, పీవీకే-5 ,ఎం. సురాజ్ -- పిట్ సెక్రటరీ, సీడబ్ల్యూఎస్,తిరుపతి -- పిట్ సెక్రటరీ, జేవీఆర్ఓసీ,ఎ. రాములు -- సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు,జి. రమేష్,జైపాల్ -- పిట్ సెక్రటరీ, మెయిన్ వర్క్‌షాప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ సీ ని వెంటనే ప్రకటించాలి, సి పి ఎస్ ని రద్దు చేయాలి..

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు..



**జోగులాంబ గద్వాల, జూలై 14 (స్కై న్యూస్):** టి యు పి ఎస్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా పాత బస్టాండ్ దగ్గర లో నిర్వహించిన జిల్లా స్థాయి ధర్నాకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు బిజెపి నాయకులు హాజరై సంఘీభావం తెలిపారుఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ మద్దతు కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ. ప్రభుత్వం ఏర్పడి ఇంత కాలం అయినా్రా=జ ఇవ్వక పోవడం, ణూా లు ప్రకటించక పోవడం ఉపాధ్యాయ వర్గం లో చాలా ఆందోళన కల్గించే అంశం గా ఉంది.కాబట్టి తపస్ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు ధర్నా కు పిలుపునివ్వడం జరిగింది.. ్రా=జ ని 6 ణూా లను వెంటనే ప్రకటించి ఛూా ను రద్దు చేయాలి అని 317 +ూ కు సంబందించిన వారికీ న్యాయం చేయాలి అని ఖ+దీఎ కి స బందించిన సమస్యలను వెంటనే పరిష్కరించి వారికీ న్యాయం చేయాలి అని ప్రమోషన్స్ ను, ట్రాన్స్ఫర్స్ ని చేపట్టి ఉపాధ్యాయులకు ఉపశమనం కల్గించాలి అని పాఠశాల గ్రాంట్స్ అకాడమిక్ ఎఘుతీ ప్రారంభములో నే ఇచ్చి పాఠశాల మౌలిక వసతుల తొడ్పాటు కు సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి, అయ్యస్వామి మరియు జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,కౌన్సిలర్లు కుమ్మరి శ్రీను,శాలన్న, చంద్ర శేఖర్, మాజీ కౌన్సిలర్ త్యాగరాజు , ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, మహిళా కన్వీనర్ అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యం లో భౌతికంగా వయసు అనేది ఒక సంఖ్య మాత్రమే - సాయి చౌదరి



**వికారాబాద్ జులై 14:** వయసుతో సంబంధం లేకుండా, శరీరంలో శక్తి తగ్గిపోయినా, ఆలోచనలతో, ఆనందంగా, ఉత్సాహంగా జీవించే తత్వాన్ని కలిగి ఉండడం. దీన్నే యవ్వన వృద్ధాప్యం, రెండో యవ్వనం, అరవై లో ఇరవై, మనసు వయసు అని పిలుస్తారని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు. నేడు డే కేర్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో సాయి చౌదరి మాట్లాడుతూ వయసు పెరిగినా, శారీరకంగా చురుగ్గా ఉండడం, నిరంతరం వ్యాయామం,నడక, యోగా వంటివి చేస్తూ శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడం. కండరాల బలం కోసం పప్పులు, సోయాబీన్ వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం, ఎముకల దృఢత్వం కోసం ఆకుకూరలు, పాలు పెరుగు మరియు మలబద్దకం నివారణకు పీచుపదార్థాలు తీసుకోవడం మరియు డీహైడ్రేషన్ రాకుండా మంచినీరు, ద్రవపదార్థాలు తీసుకోవడం చేయాలి అని సాయి చౌదరి అన్నారు. వృద్ధాప్యం లో 7 శీ 9 గంటలు నిద్రపోవడం వల్ల శరీరం రీచార్జ్ అయి అల్జీమర్స్ వంటి సమస్యల నుంచి రక్షణ లభిస్తుందని, జీవిత గమనం లోని గతం తాలూకూ చేదు అనుభవాల పరంపరను మెదడు నుంచి డిలీట్ చేసి, మంచి అనుభవాలను మననం చేసుకుంటూ వర్తమానం లో జీవిస్తూ ఉండాలి అని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి పేర్కొన్నారు. భౌతికంగా వయసు అనేది ఒక సంఖ్య మాత్రమే, ఒక వ్యక్తి జీవనశైలి సక్రమంగా ఉంటే అతని బైలాజికల్ వయసును భౌతిక వయస్సు కంటే తక్కువగా ఉంచుకోవచ్చు అని నిత్యనూతన ఆలోచనలు ఉన్నంతవరకు మనిషికి వృద్ధాప్యం అనేది దరిచేరదు అని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు.

# కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమిషనర్



**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జూలై 14(స్కై న్యూస్)** సింగరేణి భరోసా యాత్రలో పాల్గొనేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాకు విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మంగళవారం ఆర్జీ-01 పరిధిలోని ఓసీపీ-05 వద్ద రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు షాద్‌నగర్ నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు



**రంగారెడ్డి జిల్లా, జూలై 14 (స్కై న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్), పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తదితర బీఆర్ఎస్ నాయకులపై చేసినట్లు బీఆర్ఎస్ పేర్కొంటున్న వివాదాస్పద, అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్‌లలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం లిఖితపూర్వక ఫిర్యాదులు సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసినట్లు తాము పేర్కొంటున్న వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థులపై విద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ముఖ్యంగా "బీఆర్ఎస్ నాయకుల రక్తాన్ని పంటలపై చల్లితేనే పంటలు పండుతాయి" అనే వ్యాఖ్యలు ప్రజలను హింస వైపు ప్రేరేపించేలా ఉండటమే కాకుండా ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉన్న ముఖ్యమంత్రి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, అవి సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు అన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవాన్ని పాటించడం ప్రజాస్వామ్యంలో అవసరమని బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు సంయమనంతో వ్యవహరించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)-2023లోని సంబంధిత నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రాన్ని పాటిస్తూ రాజకీయ హోదాలతో సంబంధం లేకుండా నిష్పాక్షికంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీస్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

# స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి...



**హైద్రాబాద్ జులై14;**రాష్ట్రంలోని సుమారు 14 లక్షల మంది కళాశాల విద్యార్థులకు సంబంధించిన రూ.8 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జీవో నెం.9ను రద్దు చేసి పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య మంగళవారం ఇందిరా పార్కు వద్ద నిరాహార దీక్ష చేపట్టారు.ఈ దీక్షలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ స్పీకర్ మధుసూదనాచారి,నారగొని పాల్గొని కృష్ణయ్య దీక్షకు సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సత్యాగ్రహ దీక్షకు వేలాది మంది విద్యార్థులు, 96 బీసీ కుల సంఘాలు, 40 బీసీ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు ప్రభుత్వం అన్ని రంగాల్లో అన్యాయం చేస్తోందని, విద్యార్థుల సంక్షేమ పథకాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనివిమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల కోసం కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని, ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను కూడా నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు బడ్జెట్ లేదని చెప్పడం సరైన వాదన కాదని, ప్రభుత్వానికి భారీ ఆదాయం ఉన్నప్పటికీ విద్యార్థులకు రూ.8 వేల కోట్లు విడుదల చేయకపోవడం అన్యాయమని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు అందక కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయని, అధ్యాపకులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని, దాదాపు 200 కళాశాలలు మూతపడినట్లు పేర్కొన్నారు.అలాగే, ఫీజులను విద్యార్థుల ఖాతాల్లో జమ చేసి, నిర్ణీత గడువులో కళాశాలలకు చెల్లించకపోతే చర్యలు తీసుకుంటామని పేర్కొన్న జీవో నెం.9 అమానుషమని విమర్శించారు. విద్యార్థులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించడం తగదని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, విద్యార్థులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం మధుసూదనా చారి కృష్ణయ్య కు నిమ్మ రసమ్ ఇచ్చి దీక్షను విరమింపజేశారు.తర్వాత "సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ ఆధ్వర్యంలో సభ స్థలం ప్రక్కన ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దీష్టి బొమ్మను దగ్ధం చేశారు" .ఈ కార్యక్రమం లో ఆనంతయ్య,నిఖిల్,రమాదేవి,ఆలం పల్లి లత,లక్ష్మీ,గుజ్జ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే నులిపురుగులకు విరుగుడు

### ప్రొఫెసర్ లిల్లీ మేరి



**హైదరాబాద్ జులై 14 :** పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి రెడీ అయిన క్షణంలోనే కడుపునొప్పి అంటూ విల్లవిల్లాడుతారు. కొందరు తల్లిదండ్రులు బడి తప్పించుకోవడానికి అనుకుంటారు. మరికొందరు ఆకస్మాత్తుగా వచ్చే నొప్పిని చూసి గాబరా పడతారు. ఒక్కోసారి ఇది నులిపురుగుల వల్ల అయ్యి ఉండవచ్చు. పిల్లల ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండే తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేసే నులిపురుగులు తయారు కావడానికి ప్రధాన కారణం పరిశుభ్రత పాటించక పోవడమే అని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి అన్నారు. నులిపురుగులతో ఒక్కోసారి ప్రాణాంతకమైన సమస్యలు కూడా వస్తాయి. రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే కారణం అని ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు. జులై 20న నిర్వహించే మాప్ - అ ప్ డే సందర్భంగా మొదటి విడతలో మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని లిల్లీ మేరి అన్నారు. సంవత్సరం పిల్లవాడి నుండి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులిపురుగులు, కొరడా పురుగులు, కొంకి పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు లాంటివి మన పొట్టలు చేరి అనేక రోగాలకు కారణం అవుతుంటాయి అని ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.

**పిల్లల్లో తలెత్తే సమస్యలు:**

రక్తహీనత, ఆకలి మందగించడం, శారీరకంగా బలహీనులు కావడం, కడుపునొప్పి, వికారముగా ఉండడం, వాంతులు, విరోచనాలు, మలములో రక్తం రావడం, మానసిక ఆందోళన వంటి అనేక రకాల సమస్యలకు నులి పురుగులు కారణమవుతాయని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి అన్నారు.

**ఎలా వ్యాపిస్తాయి అంటే:**

నులిపురుగుల గుడ్లు మలము ద్వారా బయటకు వచ్చి మట్టిని కలుషితం చేస్తాయని, ఈ గుడ్లు మట్టిలో లార్వాలుగా ఉంది చెందుతాయని లిల్లీ మేరి అన్నారు. పిల్లలు మట్టిలో ఆడుకోవటం, చేతులు శుభ్రంగా కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం వలన ఈ గుడ్లు లార్వాలు వారి లోపలికి చేరుకుంటాయని, పిల్లల్లో చేరిన లార్వాలు, గుడ్లు, క్రిములుగా వృద్ధి చెందుతాయని, ఎదిగిన నులిపురుగులు తిరిగి గుడ్లను ఉత్పత్తి చేసి పిల్లలకు అనారోగ్యం కలిగిస్తాయని లిల్లీ మేరి తెలిపారు.

**ఒక్క మాత్రతో నులిపురుగులకు చెక్:**

తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా పిల్లల్లో నులిపురుగులు పెరగకుండా జాగ్రత్త పడవచ్చని ముఖ్యంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రం తప్పనిసరిగా వేయాలని, ఈ మాత్రలను పంపిణీకై ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు గ్రామాలల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని, ఒకటి నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు ఏవైనా కారణాలతో పాఠశాలలకు వెళ్ళని పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలోనూ, 6 నుండి 19 సంవత్సరాల పిల్లలకు వారు చదువుకునే పాఠశాల ల్లో ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఈమాత్రలు వేస్తారని ఆచార్యులు లిల్లీ మేరి పేర్కొన్నారు.

**మాత్రలతో ప్రయోజనాలు ఎన్నో:**

ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవడంతోపాటు వైద్యుల సూచనకు అనుగుణంగా ఆల్బెండజోల్ మాత్రలను క్రమం తప్పకుండా వెయ్యడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రధానంగా నులిపురుగుల భారి నుండి పిల్లలను కాపాడవచ్చు. రక్తహీనత,,పోషకాహార లోపము వంటి సమస్యలు అధిగమించవచ్చు. పిల్లలో వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది. శారీరక, మానసిక పెరుగుదలతో పాటు వికాసం పెంపొందుతుంది. పనిచేయగలిగే సామర్థ్యం పెరుగుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు గల వారికి మాత్రలు వేయరాదని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి పేర్కొన్నారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు:**

జాగ్రత్తలు తీసుకుంటే నివారించవచ్చని, తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సహాయ ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదు. భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తరువాత సబ్బుతో కాళ్లు, చేతులు కడుక్కోవాలి.బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు ధరించేలా చూడాలి. పెరిగిన గోళ్ళను ఎప్పటికప్పుడు తొలగించాలి. చేతి వేళ్లలో మట్టి లేకుండా ఉంచుకోవాలి. పరిశుభ్రమైన నీటిని తాగాలి. వేడి ఆహారం తీసుకోవడంతో పాటు ఆహారంపై ఎప్పుడు కప్పి ఉంచాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి పేర్కొన్నారు.

**ప్రధాన ఉపాధ్యాయులకు సూచనలు:**

నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు సలహాలు, సూచనలు అందిస్తారని మాత్రను వేయడానికి వచ్చే ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో అమావాస్య పూజలు



**జోగులాంబ గద్వాల, జూలై 14(స్కై న్యూస్):**ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా మంగళవారం పూజలు, అర్చనలు జరిగాయి. దేవాలయంలో ఉదయం వాల్మీకి పూజారులు అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం పుష్పాలంకరణ తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో దేవాలయం కిటకిటలాడింది

# చలో సెక్రటేరియట్‌లో ఏఐఎస్ఎఫ్ నేత ఆకాష్ నాయక్ అరెస్ట్..



**రంగారెడ్డి జిల్లా, జూలై 14 (స్కై న్యూస్):** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన 'చలో సెక్రటేరియట్' కార్యక్రమంలో ఉద్రిక్తత నెలకొంది. సచివాలయాన్ని ముట్టడించేందుకు యత్నించిన నాయకులను పోలీసులు అడ్డుకుని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్‌తో పాటు పలువురు విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకుని బేగంబజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంప్‌యార్డ్, ఎకో టౌన్ వ్యవహారం రోజురోజుకూ రాజకీయంగా వేడెక్కుతోంది..

**సిద్ధాపూర్.. నమ్మలేని నిజాలు!?**
**మొదలుపెట్టింది బీఆర్ఎస్..**
**కొనసాగించింది కాంగ్రెస్!?**
**డంప్‌యార్డ్ వివాదంలో అధికార, ప్రతిపక్షాలపై ప్రశ్నల వర్షం**



**రంగారెడ్డి జిల్లా జులై 14 స్కై న్యూస్, జూలై 14:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంప్‌యార్డ్, ఎకో టౌన్ వ్యవహారం రోజురోజుకూ రాజకీయంగా వేడెక్కుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్, బీజేపీ, ఇతర రాజకీయ పార్టీలు సైతం ఈ అంశంపై ఆందోళన చేపట్టడంతో సిద్ధాపూర్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. స్థానికంగా అధికార కాంగ్రెస్ నాయకులే ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో–641ను వ్యతిరేకిస్తూ రోడ్డెక్కడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నాయకులు సైతం డంప్‌యార్డ్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఆందోళనల్లో పాల్గొనగా, మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే సిద్ధాపూర్ ప్రాంతంలో కాలుష్యకర పరిశ్రమల కోసం భూములు గుర్తిస్తూ ప్రక్రియ ప్రారంభమైందని వెలుగులోకి వస్తున్న పత్రాలను బీజేపీ, ఇతర వర్గాలు ప్రస్తావిస్తున్నాయి. 2018లో అప్పటి టీఎస్ఐఐసీ అధికారులు సిద్ధాపూర్ గ్రామంలోని సుమారు 233.10 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూములను ఓఆర్ఆర్ వెలుపల కాలుష్యకర పరిశ్రమలను తరలించే ఉద్దేశంతో పరిశ్రమల పార్కు కోసం సేకరించాలని జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదించినట్లు పలు అధికారిక పత్రాలు వెలుగులోకి వచ్చాయి. అనంతరం 2026లో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో–641తో ఎకో టౌన్/డంప్‌యార్డ్ ప్రతిపాదన ముందుకు రావడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో "సిద్ధాపూర్‌లో కాలుష్యకర పరిశ్రమలకు శ్రీకారం చుట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనా? దానిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందా?" అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. ఈ అంశంపై బీజేపీ రెండు ప్రధాన పార్టీలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుండగా, బీఆర్ఎస్ మాత్రం జీవో–641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ నాయకులు కూడా ప్రజల ఆందోళనలకు మద్దతుగా డంప్‌యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. డంప్‌యార్డ్ ఏర్పాటుతో వ్యవసాయం, పర్యావరణం, ప్రజారోగ్యం, భూవిలువలపై తీవ్ర ప్రభావం పడుతుందనే ఆందోళన స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రైతులు, గ్రామస్థులు రాజకీయాలకు అతీతంగా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఉట్కూర్ గ్రామ కంఠం భూమికి బోర్డు సర్వే రాళ్ల ఏర్పాటు



**ఉట్కూరు జులై 14 ( స్కై న్యూస్)** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్రంలోని నాలుగవ వార్డులో గ్రామ కంఠం ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారంపై ప్రజావాణిలో ఫిర్యాదు అందిన నేపథ్యంలో అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం గ్రామ సర్పంచ్ రేణుక భరత్. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు. ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది సంబంధిత సలాని పరిశీలించి హద్దులను గుర్తించారు. గ్రామ కంఠం స్థలం సుమారు 450 గజాలు ప్రభుత్వ స్థలంలో భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమానాలు జరగకుండా ఉండేందుకు. ప్రభుత్వ భూమి అని సూచించే హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు సర్వే రాళ్లను కూడా పాతిపెట్టారు. ప్రభుత్వ భూములను పరి రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక భరత్. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు. పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# డబుల్ ఓట్లను తొలగించాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక**





**నారాయణపేట జూలై 14 (స్కైన్యూస్)** ఒక ఓటరుకు రెండు చోట్ల ఓటు ఉంటే ఒక ఓటును తీసివేయాలని, అలాగే చనిపోయిన ఓటర్లను జాబితాలో నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. మంగళ వారం నారాయణపేట మండలంలోని జిలాల్ పూర్, పేరపళ్ళ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పత్రాలు పూరించే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో డబుల్ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు ఎన్ని ఉన్నాయని బీ ఎల్ వో లను అడిగి తెలుసుకున్నారు. డబుల్ ఓట్లు, చనిపోయిన వాళ్ల ఓట్లు జాబితాలో నుంచి శాశ్వతంగా తొలగించాలన్నారు. ఓటర్లు పూరించి ఇచ్చిన ఎన్యూమరేషన్ పత్రాలను వెంటనే డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. గ్రామాలలో ఎన్యూమరేషన్ పత్రాలు తీసుకుని, ఇంకా పూరించి ఇవ్వని ఓటర్ల వివరాలు సేకరించి ఫాలోఅప్ చేయాలన్నారు. ఒకవేళ పత్రాలు నింపడం తెలియని ఓటర్లు ఉంటే బీ ఎల్ వో లే అన్ని వివరాలతో పత్రాలు పూరించి యాప్ లో అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు. జిలాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్ వాడీ కేంద్రంలో నిల్వ ఉంచిన బియ్యాన్ని పరిశీలించారు. బాలామృతశీ సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా ? అంగన్ వాడీ కేంద్రం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు.

**పేరపళ్ళ పల్లె దవాఖానా తనిఖీ**

పేరపళ్ళ గ్రామంలోని పల్లె దవాఖానాను కలెక్టర్ ప్రియాంక తనిఖీ చేశారు. పల్లె దవాఖానా ద్వారా గ్రామస్తులకు అందుతున్న వైద్య సేవల పై అక్కడి వైద్య సిబ్బంది తో ఆరా తీశారు. ఇన్ సీ డీ స్క్రీనింగ్ ఎలా చేస్తున్నారని, అవసరమైన మందులు ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అయితే పల్లె దవాఖానా వెనక భాగంలో నిర్మాణం పూర్తయిన సబ్ సెంటర్ భవనం తాళం వేశారని, సబ్ సెంటర్ తాళం తెరిపించి ప్రారంభించాలని గ్రామ సర్పంచి ఆంజనేయులు జిల్లా కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కు ఫోన్ చేసి సబ్ సెంటర్ ను ఎందుకు ప్రారంభించ లేదని ప్రశ్నించగా, భవనం నిర్మాణ బిల్లు ఇంకా చెల్లించాల్సి ఉందని, అందుకే ఇంకా ప్రారంభించ లేదని జవాబిచ్చారు. వీలైనంత తొందరగా బిల్లు చెల్లించి సబ్ సెంటర్ ను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీ టీ రామ కృష్ణ, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జీ.పీ.వో లు పాల్గొన్నారు.

# అచ్చంపేట శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా 'హరితోదయ' కార్యక్రమం..

**మొక్కల పెంపకంపై విద్యార్థుల భారీ ర్యాలీ**



**అచ్చంపేట:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల నందు 'హరితోదయ' కార్యక్రమాన్ని సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. రమేష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మొక్కల పెంపకం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రతి విద్యార్థి తన జీవిత కాలంలో కనీసం ఐదు మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. వృక్షాలను రక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని, మానవ జీవనానికి అవసరమైన ప్రాణవాయువు (ఆక్సిజన్), చక్కని ఫలాలు లభిస్తాయని తెలిపారు. పర్యావరణ రక్షణలో నేటి తరం విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అనంతరం, మొక్కల పెంపకం మరియు పర్యావరణ పరిరక్షణపై సమాజంలో అవగాహన కల్పించేందుకు విద్యార్థులు చేతిలో ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం భాస్కర్ రెడ్డి, కో–ఆర్డినేటర్ శివరామ్ రెడ్డి, అకాడమిక్ డీన్ పుల్లాల రామస్వామి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై బీజేపీ అభ్యంతరం

**జీవో నం. 641ను రద్దు చేసి ప్రత్యామ్నాయ స్థలంలో ఏర్పాటు చేయాలి**

**బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గుప్తా**



**రంగారెడ్డి జిల్లా, జూలై 14 (స్కై న్యూస్):** షాద్‌నగర్ నియోజకవర్గంలోని సిద్ధాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నం. 641ను వెంటనే రద్దు చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగని ప్రత్యామ్నాయ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరు వెంకటేష్ గుప్తా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ భూములు, జనావాసాలు, తాగునీటి వనరులకు సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజారోగ్యం, పర్యావరణం, రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జీవో నం. 641పై స్థానిక ప్రజలు, రైతులు, వివిధ రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గౌరవించి వెంటనే ఆ జీవోను ఉపసంహరించుకోవాలని కోరారు. డంపింగ్ యార్డ్‌ను జనావాసాలకు, సాగుభూములకు దూరంగా ఉన్న అనువైన ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేసిన వెంకటేష్ గుప్తా, ప్రజల ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైతే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వత్తు గుండ్ల పాఠశాల వంట ఏజెన్సీని రద్దు చేసిన కలెక్టర్

**ఆ పాఠశాల హెచ్ ఎం కు షోకాజ్ నోటీసు జారీ**





**నారాయణపేట జూలై 14 (స్కైన్యూస్)** దామరగిద్ద మండలం వత్తు గుండ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీని జిల్లా కలెక్టర్ ప్రియాంక రద్దు ( సస్పెషన్) చేశారు. మంగళ వారం వత్తు గుండ్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీకి వెళ్లిన కలెక్టర్ అక్కడ విద్యార్థులు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు చేస్తున్న భోజనంలో అన్నంతో పాటు నీళ్ళ చారు ఉండటం గమనించిన కలెక్టర్ ఆ పాఠశాల ఉపాధ్యాయుడు, వంట ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం మెనూ లో వెజిటబుల్ కర్రీ, సాంబార్ ఉందని, కానీ విద్యార్థులకు కేవలం ( నీళ్ల శాతమే ఎక్కువగా ఉన్న) చారు ను వడ్డించడం ఏమిటని వంట ఏజెన్సీ నిర్వాహకులను నిలదీశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించకుండా, భోజనాన్ని రుచి చూడకుండా సంబంధిత ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారని, విద్యార్థులకు ఎలా వడ్డింప చేశారని ప్రశ్నించారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్ ఆ పాఠశాల వంట ఏజెన్సీ ని (సస్పెన్షన్) రద్దు చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల హెచ్ ఎం కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీ ఈ ఓ గోవింద రాజులు ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆ గ్రామంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పత్రాలు పూరించే ప్రక్రియను పరిశీలించి, నాలుగు రోజులలో గ్రామంలోని ఓటర్ల అందరితో ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకుని డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సాయిబాబా, తహసిల్దార్ తిరుపతయ్య, బీ ఎల్ వో, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# మంత్రి అండతో నేతల దౌష్టికాలు హౌసింగ్ అధికారికి వార్నింగ్ పై హల్చల్

**ఆత్మకూరు జులై 14 (స్కై న్యూస్)**మంత్రి అండదండలతో నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతల దౌష్టికాలు రోజురోజుకు పెరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు మండల పరిధిలోని పామీరెడ్డి పల్లెగ్రామానికి చెందిన నాయకుల దౌర్జన్యం రోజురోజుకు పెరుగుతుందని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఎంపికలు కాంగ్రెస్ పార్టీ నేత లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వినిపిస్తుంది అధికార పార్టీకి చెందిన బీసీ రెడ్డి అభ్యర్థుల నుండి 50 వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు డబ్బులు చెల్లించని వారికి ఇందిరమ్మ ఇల్లు రాకుండా చేస్తానని బెదిరింపుకు దిగడంతో పాటు సంబంధిత ఏఈ కు తన అనుమతి లేకుండా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు రావద్దని చరవాణిలో బెదిరించినట్లుసామాజిక మద్యమాల్లో హల్చల్ చేయడంపై గ్రామంలో నేతలు ఆగడాలపై అస్తవంతర చర్చ సాగుతోంది ఒకవైపు ముఖ్యమంత్రి మంత్రులు నియోజకవర్గం ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ సొంత ఇంటి కలలు సహకారం చేసినట్లు ప్రకటిస్తున్న గ్రామాలలో మాత్రం ముఖ్య నేతలు లబ్ధిదారులను బెదిరించడం అవినీతి అక్రమాలకు పాల్పడడం జరుగుతుందని చర్చ సాగుతుంది మండల స్థాయి అధికారులను ఎదిరించడం సరికాదని విపక్ష పార్టీలతో పాటు ప్రజలు కోరుతున్నారు

# వెలిజర్ల శివారులో అక్రమ మట్టి తవ్వకాలపై గ్రామస్తుల ఆందోళన

**ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నారని ఆరోపణలు..**
**అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**



**రంగారెడ్డి జిల్లా, జూలై 14 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ శివారులో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ యంత్రాలతో మట్టిని తవ్వి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, రాత్రింబవళ్లు ఎలాంటి భయం లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని, దీంతో ప్రకృతి వనరులు, పచ్చదనం, వ్యవసాయ భూములు తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. కొండలు, గుట్టలు, చెరువుల పరిసర ప్రాంతాలు కూడా తవ్వకాల బారిన పడుతున్నాయని ఆరోపించారు. అక్రమ తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదంతో పాటు వర్షపు నీటి ప్రవాహ మార్గాలు మారిపోవచ్చని, గ్రామీణ రహదారులు దెబ్బతినడంతో పాటు దుమ్ము కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. కొంతమంది గ్రామస్తులు అధికార పార్టీ అండదండలతోనే ఈ అక్రమ వ్యాపారం సాగుతోందని ఆరోపిస్తూ, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. జిల్లా యంత్రాంగం, గనుల శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని, మట్టి తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా విచారణ చేపట్టి ప్రకృతి వనరులను పరిరక్షించాలని కోరారు.

# నేడు డయల్ యువర్ ఎస్పీ

**కాంటాక్ట్ నంబర్: 0850-6281182**

**నారాయణపేట జూలై 14: (స్కైన్యూస్)**ప్రజల సమస్యలను తెలుసు కొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో భాగంగా నేడు ఈ నెల 15 న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం నిర్వహించబడుతుంది.ప్రజలు తమ ఫిర్యాదులు, సమస్యలు, సూచనలు మరియు అభ్యంతరాలను ఎస్పీ కార్యాలయ ఫోన్ నంబర్ 0850–6281182కు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు కాల్ చేసి నేరుగా జిల్లా ఎస్పీ కి తెలియజేయవచ్చని ఎస్పీ తెలిపారు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా ప్రజలతో మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణ పరిష్కారానికి అవసరమైన ఆదేశాలు జారీ చేస్తారని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

## మాల్స్ భద్రతా వ్యవస్థలో వైఫల్యాలు

**హైదరాబాద్, జూలై 16:**కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రముఖ లులు మాల్‌లో ఓ వ్యక్తి తుపాకీతో కనిపించడం తీవ్ర కలకలం రేపింది. మాల్ పార్కింగ్ ప్రదేశంలో రెండు కుటుంబాల మధ్య అకస్మాత్తుగా ఘర్షణ చోటుచేసుకుంది. ఈ గొడవపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఆ గొడవకు కారణమైన ఇరువర్గాల వారిని పోలీసులు విచారిస్తుండగా, పాతబస్తీకి చెందిన సిద్ధిఖీ అనే వ్యక్తి జేబులో గన్ ఉన్నట్లు గుర్తించి షాకయ్యారు.వెంటనే పోలీసులు ఆ తుపాకీని స్వాధీనం చేసుకుని తనిఖీ చేయగా, దానికి చట్టబద్ధమైన చెల్లుబాటయ్యే లైసెన్స్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అయితే, లైసెన్స్ ఉన్నప్పటికీ అంత పెద్ద షాపింగ్ మాల్‌లోకి ఒక వ్యక్తి గన్‌తో ప్రవేశిస్తుంటే అక్కడి భద్రతా సిబ్బంది ఎందుకు గమనించలేదనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. మాల్‌లోకి ప్రవేశించే సమయంలో సెక్యూరిటీ సిబ్బంది సరైన తనిఖీలు నిర్వహించడంలో విఫలమయ్యారని తేలింది. భద్రతలో ఘోర నిర్లక్ష్యం వహించినందుకు గానూ లులు మాల్ యాజమాన్యంపై కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.హైదరాబాద్‌లోని లులు మాల్‌లో జరిగిన భద్రతా లోపాన్ని స్పష్టం చేస్తుంది. ఇలాంటి సంఘటనలు షాపింగ్ మాల్స్‌లో ప్రజల రక్షణపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తాయి. ఈ ఘటన ఆధారంగా , సాధారణంగా షాపింగ్ మాల్స్‌లో కస్టమర్ల భద్రతకు సంబంధించి తలెత్తే ముఖ్యమైన ప్రశ్నలు ఇవే.మెటల్ డిటెక్టర్లు, స్క్రీనింగ్ నిర్లక్ష్యం: లైసెన్స్ ఉన్నా, లేకపోయినా మాల్స్ లోపలికి లేదా పార్కింగ్ ఏరియాలోకి ఒక వ్యక్తి ఆయుధాన్ని తీసుకురాగలిగాడంటే అక్కడ తనిఖీలు సక్రమంగా జరగడం లేదని అర్థమవుతుంది. చాలా సందర్భాలలో భద్రతా సిబ్బంది కేవలం మొక్కుబడిగా తనిఖీలు చేస్తుంటారు. అనుమానాస్పద వస్తువులను లేదా వ్యక్తులను గుర్తించే సరైన శిక్షణ వారికి లేకపోవడం లోపంగా మారుతోంది.

**లైసెన్స్ ఉంటే ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చా?**

లైసెన్స్ ఉన్న తుపాకీని ఆత్మరక్షణ కోసం కలిగి ఉండవచ్చు, కానీ విమానాశ్రయాలు, మాల్స్, సినిమా హాళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి అత్యంత రద్దీ ఉండే.. నిషేధిత బహిరంగ ప్రదేశాలలోకి వాటిని అనుమతించరు. ప్రైవేట్ యాజమాన్యాలు (మాల్స్) తమ ప్రాంగణంలోకి ఆయుధాల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించే హక్కును కలిగి ఉంటాయి. ఎవరైనా ఆయుధంతో వస్తే, వారిని లోపలికి అనుమతించకుండా వారిని ఆపి పోలీసులకు సమాచారం అందించాలి.భద్రతలో నిర్లక్ష్యం వహించినందుకు గానూ పోలీసులు సదరు మాల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటారు. ఇది మిగిలిన మాల్స్ యాజమాన్యాలకు కూడా హెచ్చరికగా మారుతుంది.పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ (ూబఎశ్రీఅష ఝుటవ్ఎ ాూష్) ప్రకారం, ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చే మాల్స్, థియేటర్లలో సీసీటీవీ కెమెరాలు, మెటల్ డిటెక్టర్లు, బెస్ట్ సెక్యూరిటీని ఏర్పాటు చేయడం యాజమాన్యాల చట్టపరమైన బాధ్యత.వాహనాల తనిఖీ వద్ద నుంచే కాకుండా మాల్ లోపలికి వచ్చే ప్రతి ప్రవేశ ద్వారం (జుత్‌తీఎ్రాశీఅత్) వద్ద క్షుణ్ణంగా చెక్ చేయాలి. పోలీసులు లేదా ప్రభుత్వ భద్రతా విభాగాలు షాపింగ్ మాల్స్‌లో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయాలి.ఇలాంటి సంఘటనల నేపథ్యంలో కస్టమర్లు కూడా అప్రమత్తంగా ఉండటం, మాల్స్ లోపల ఏవైనా గొడవలు లేదా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే అక్కడి సెక్యూరిటీకి లేదా 100 నంబర్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

## పూణె రియాల్టర్ కేసు మోడీకి లేఖ

**ముంబై, జూలై 16:**పుణేకు చెందిన రియల్టర్ కేతన్ అగర్వాల్ హత్య కేసులో న్యాయం చేయాలని కోరుతూ ఆయన తల్లి రాఖీ అగర్వాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తీవ్ర భావోద్వేగపూరితమైన లేఖ రాశారు. తన కుమారుడి మరణంతో తమ ప్రపంచం శూన్యమైందని ఆవేదన వ్యక్తం చేసిన ఆమె, ఈ కేసును కేవలం మరో ఫైల్‌గా పరిగణించవద్దని ప్రధానిని వేడుకున్నారు.గత నెల 18న 26 ఏళ్ల కేతన్ అగర్వాల్‌ను లోహగడ్ కోటపై నుంచి తోసి హత్య చేసిన ఉదంతం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ దారుణానికి కేతన్ కాబోయే భార్య సియా గోయల్, ఆమె ప్రియుడు చేతన్ చౌదరి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఇది పక్కా ప్రణాళికతో జరిగిన హత్యగా నిర్ధారించిన పోలీసులు, నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.ప్రధానమంత్రికి పంపిన ఈమెయిల్‌లో రాఖీ అగర్వాల్ తన మనోవేదనను పంచుకున్నారు. "ప్రతి తల్లిలాగే, నా కుమారుడు వివాహం చేసుకుని మా కళ్ల ముందే సంతోషంగా జీవించాలని కలలు కన్నాను. కానీ, విధి వైపరీత్యం వల్ల నా బిడ్డకు నేనే అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది" అని ఆమె పేర్కొన్నారు. ఇంట్లోని ప్రతి వస్తువు, అతని గది, దుస్తులు, అతని చిరునవ్వులు లేని నిశ్శబ్దం, అన్నీ తన కుమారుడిని గుర్తుచేస్తూ ప్రతిక్షణం నరకాన్ని చూపిస్తున్నాయని ఆమె వాపోయారుఈ కేసులో మరో విషాదం కూడా చోటుచేసుకుంది. కేతన్ మరణాన్ని తట్టుకోలేక, సుమారు 20 రోజుల తర్వాత అతని తాత దేవీచంద్ అగర్వాల్ (71) గుండెపోటుతో మరణించారు. "కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే మా కుటుంబం రెండు తరాలను కోల్పోయింది" అని రాఖీ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.తాను ఎలాంటి సానుభూతిని లేదా ప్రత్యేక సహాయాన్ని కోరడం లేదని స్పష్టం చేసిన రాఖీ, న్యాయం జరగడంలో జాప్యం జరిగే కొద్దీ తమ బాధ రెట్టింపు అవుతోందని పేర్కొన్నారు. "దయచేసి కేతన్ కేసును మరో ఫైల్‌గా మిగిలిపోనివ్వకండి. నాకు అతనే సర్వస్వం. ఏదో ఒకరోజు నా కుమారుడి చిత్రపటం ముందు నిలబడి నీకు న్యాయం జరిగిందని చెప్పాలనుకుంటున్నాను" అని ఆమె తన లేఖను ముగించారు. కాగా, గత వారం కేతన్ తండ్రి విశాల్ అగర్వాల్ కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాసి, విచారణను వేగవంతం చేయాలని విన్నవించారు

## యూట్యూబ్‌లో తప్పుడు ప్రకటనలు
## గేదెలు బర్రెలు విక్రయిస్తున్నట్లు నమ్మించి

### ప్రజలను మోసం చేసిన సైబర్ క్రైం నిందితుడు అరెస్ట్


**సిద్దిపేట:**మార్కూక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ మోసం కేసును గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. రవి రాజు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు.కేసు వివరాల్లోకి వెళితే, పల్లె సాయికిరణ్, తండ్రి శ్రీశైలం, నివాసం బీరంగూడ, అమీన్‌పూర్, లక్ష్మీ డెయిరీ ఫార్మ్ పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తూ,గేదెలు,బర్రెలు అమ్మకానికి ఉన్నట్లు వీడియోలు అప్లోడ్ చేసేవాడు. వీడియోలలో చూపించిన ఫోన్ నంబర్‌కు సంప్రదించిన అమాయక ప్రజలను నమ్మించి, ముందుగా అడ్వాన్స్ చెల్లించాలని చెప్పి వారి నుంచి ఆన్‌లైన్ ద్వారా డబ్బులు తీసుకుని మోసానికి పాల్పడుతున్నాడు.ఈ క్రమంలో, మార్కూక్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి, శంకర్ రెడ్డి యూట్యూబ్‌లో వీడియోలు చూసి నిందితుడిని సంప్రదించి 10 బర్రెలు కావాలని కోరగా, వాటి ధర రూ.15 లక్షలు అని చెప్పి సుమారు రూ.2,50,000 అడ్వాన్స్‌గా ఆన్‌లైన్ ద్వారా తీసుకున్నాడు. అనంతరం బర్రెలను ఎప్పుడు పంపిస్తారని బాధితుడు పలుమార్లు సంప్రదించినప్పటికీ నిందితుడు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకపోవడంతో తాను మోసపోయినట్లు గ్రహించాడు.బాధితుడు సైబర్ ఫిర్యాదు చేయగా, మార్కూక్ పోలీస్ స్టేషన్ సైబర్ క్రైం కేసు నమోదు చేయబడింది.గజ్వేల్ రూరల్ సీఐ డి. రవి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో నిందితుడిని గుర్తించి, అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి గజ్వేల్ న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.దర్యాప్తులో నిందితుడు ఇదే తరహాలో మరికొందరిని కూడా లక్షల వరకు మోసం చేసినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు నాగర్‌కర్నూల్ మరియు వికారబాద్ జిల్లాలో కూడా ఇదే తరహాలో కేసులు నమోదైనట్లు గుర్తించారు.ఈ సందర్భంగా గజ్వేల్ రూరల్ సీఐ డి. రవి రాజు ప్రజలకు సూచిస్తూ, యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికల్లో వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను గుడ్డిగా నమ్మవద్దని, వస్తువులను కొనుగోలు చేసే ముందు విక్రేత వివరాలు పూర్తిగా ధృవీకరించుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వ్యక్తులకు ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపవద్దని సూచించారు.అదేవిధంగా, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేసి లేదా **www.cybercrime.gov.in** వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రామాలయ విరాళాల చోరీ



ఆనాడు సర్కార్ సొమ్ము భద్రాద్రి ఆలయానికి ఖర్చుపెట్టి జైలు పాలయ్యాడు భక్తరామదాసు. ఈనాడు అయోధ్య రామాలయం పేరు చెప్పి అధికారం దక్కించుకొన్న వారి అంతేవాసులే రాముడి సొమ్ము కైంకర్యం చేసి కటకటాలు లెక్కించడం విడ్డూరం. రథయాత్ర రాజకీయాలు ఆలయ నిర్మాణంతో క్లైమాక్స్‌కు చేరుకోవడం వరకు జరిగిన ఘటనల క్రమం బీజేపీ అంచెలంచెలుగా అధికార సోపానంపై ఎదగడానికి దోహదం చేశాయి. ఇప్పుడు అదే ఆలయంలో దేవుడి సొత్తును అదే బీజేపీ నియమించిన ట్రస్టీలు దిగమింగడం దారుణం. రామాలయం కోసం ఉద్యమం నడిపిన బీజేపీ ఆధ్వర్యంలోని పాలకులే గుడి కడుతున్నరంటే కోట్లాది మంది నమ్మారు. ధన, కనక, వస్తురూపేణా భూరిగా విరాళాలు సమర్పించుకొన్నారు. ఇప్పుడా నమ్మకం వమ్మయింది. ఏడెనిమిది కోట్ల రూపాయల విలువ చేసే నగదు, వెండి, బంగారు నగలు హుండీల నుంచి మాయమయ్యాయని అంటున్నారు. గుడిలో గుటకాయస్వాహా చేసిన సొమ్ము మొత్తం ఎంతో ఇదమిత్థంగా ఎవరికీ అంచనాలు లేవు. ఇది దోపిడీ దొంగల పని కాదు. ఆలయ నిర్వాహకులే ఓ పథకంప్రకారం సొత్తును బయటకు దాటించినట్టు తెలుస్తున్నది. దీనిపై మొదలైన దర్యాప్తు పర్యవసానంగా పెద్దసంఖ్యలో అరెస్టులు, భారీగా జప్తులు చోటుచేసుకోవడం, ట్రస్టీలు రాజీనామా చేయడం సంచలనం సృష్టించింది. దేశ రాజకీయాలకు కేంద్ర బిందువులా మారిన అయోధ్య ఆలయంలో కెమెరాల కన్నుగప్పి దుస్తుల్లో, కాలి మేజోళ్లలో దాచి హుండీసొత్తును తస్కరించడం నిఘావ్యవస్థ దారుణ వైఫల్యాన్ని పట్టిస్తున్నది. దర్యాప్తు జరుగుతున్న కొద్దీ రోజుకొకటిగా వెలుగు చూస్తున్న లోపాలు సంచలనం కలిగిస్తున్నాయి. హుండీ లెక్కింపు ఫుటేజీని 180 రోజులపాటు భద్రపర్చాల్సి ఉండగా 45 రోజుల పాటే అందుబాటులో ఉండటం వంటివి నిఘాను నిద్రపుచ్చడానికి అని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. హుండీ సొమ్ము జమ చేసేందుకు ఎస్‌బీఐతో కుదుర్చుకొన్న ఒప్పందంలోని నిబంధనలు గాలికి వదిలేసి, తగిన భౌతిక తనిఖీలు జరుపకుండా, జేబులున్న దుస్తుల్లో వ్యక్తులను హుండీ లెక్కింపునకు అనుమతించడం విచిత్రం. ఇదంతా నిర్లక్ష్యమా లేక కావాలనే చేశారా? అని అనుమానం కలుగకమానదు. ఇప్పటివరకైతే ట్రస్టీలు, ఆలయ ఉద్యోగుల స్థాయిలోనే జవాబుదారీ బయటపడింది. అరెస్టయినవారు మౌలికంగా కింది స్థాయి ఉద్యోగులు. ట్రస్టీలు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేశారు. అధికారంలో ఉన్నవారి మిలాఖతు మాటేమిటనే ప్రశ్న సహజంగానే ఈ సందర్భంగా తలెత్తుతున్నది. మొదటి నుంచీ ఆలయ రాజకీయాలతో నెట్టుకువస్తున్న బీజేపీకి ఇప్పుడు ఆలయ చోరీ పంకిలం అంటుకున్నది. బీజేపీ పర్యవేక్షణలో భక్తుల విరాళాలకు భద్రత కరువు కావడమే అందుకు కారణం. ఇంతటి వైఫల్యం బయటపడ్డ తర్వాత కూడా కొందరు మోదీ భజనపరులు.. ఈ చోరీ పెద్ద విషయం కాదన్నట్టుగా వితండవాదనలు చేయడం మూర్ఖత్వం. అయోధ్య ఆలయంలో చోరీ ఉదంతంతో డబుల్ ఇంజిన్ సర్కార్ బడాయిల పస తేలిపోయింది. సీబీఐ దర్యాప్తును కోరుతూ దాఖలైన పిటిషన్లపై కేంద్రానికి, యూపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ట్రస్టుకు నోటీసులు ఇవ్వొద్దని రెండు ప్రభుత్వాల తరఫున వినిపించిన వాదనలను కొట్టేసింది. సిట్ నివేదికకు సర్కార్ విధించిన గడువు రేపటితో ముగుస్తుంది. ఆ నివేదికలో కొత్త సంగతులతో పాటుగా కొత్త పేర్లు బయటకు వస్తాయనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఎవరి వాటా ఎంత అనే సంగతి తర్వాత తేలుతుందో లేదో తెలియదు కానీ, ఒకటి మాత్రం నిజం. డబుల్ ఇంజిన్ సర్కార్ వాదనలోని చిత్తశుద్ధి, విశ్వసనీయతపై మరకలు పడ్డాయని చెప్పకతప్పదు. ఇంత జరుగుతున్నా దేశానికి చౌకీదార్‌ను అని చెప్పుకొనే ప్రధాని నరేంద్రమోదీ కనీసం నోరు విప్పలేదు. ఈ ఉదంతంలో రాముడి పేరిట రాజకీయాలు చేసిన బీజేపీ ప్రతిష్ట, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో, చాలావరకు దిగజారింది. యూపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్షాలకు ఈ ఆలయచోరీ శక్తిమంతమైన ఆయుధంగా మారుతున్నదనడంలో సందేహం లేదు.

# ఉద్యమకారులకు న్యాయం దక్కేనా?



అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాటలు నీటి మూటలేనని తేలిపోయింది. తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులను కూడా మోసగించిం ది. అమరుల కుటుంబానికి ఒక ఉద్యోగం, నెలకు రూ.25 వేల గౌరవ పెన్షన్, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గౌరవభృతి, సంక్షేమ చర్యలు చేపడుతామని మ్యానిఫెస్టోలో తెలిపింది. కానీ ముప్పై నెలలు పూర్తవుతున్నా అమలులో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఇది రాష్ట్రప్రజల విశ్వాసానికి గట్టి దెబ్బ.ల ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీలు, ఉపకమిటీలు, అఖిలపక్ష సమావేశాలు, అభిప్రాయ సేకరణలు అంటూ కాలం గడుపుతున్నది. ఉద్యమకారులకు అవసరమైనవి కమిటీలు కాదు, నిర్ణయాలు. ప్రభుత్వం ఒకవైపు అందరికీ ఇవ్వలేం అంటున్నది. మరోవైపు ఉద్యమకారుల ఎంపికకు స్పష్టమైన విధానం ప్రకటించడం లేదు. అయితే మొదట గుర్తింపు రావాల్సింది అమరవీరుల కుటుంబాలకు. ఆ తర్వాత జైళ్లలో నెలల తరబడి ఉన్నవారికి, పోలీసు కేసులు ఎదుర్కొన్నవారికి, ఉద్యోగాలు, విద్యా అవకాశాలు కోల్పోయిన విద్యార్థులకు, ఉద్యమంలో జీవితాన్ని అంకితం చేసిన కవులు, కళాకారులు, జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇలా ఉద్యోగులు, డాక్టర్లు, లాయర్లు, ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, ఒక్కరేమిటి అన్ని వర్గాలు తమ వృత్తిని వదిలి తెలంగాణ ఉద్యమంలో భాగమయ్యారు. ఇప్పటికే మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించలేదు. బడ్జెట్‌లో నిధులు కేటాయించ కుండా హామీలు అమలు చేస్తామని చెప్పడంలో చిత్తశుద్ధి కనిపించడంలేదు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలి. చట్టబద్ధ అధికారాలతో కూడిన కమిషన్ ఏర్పాటు చేయాలి. ఉద్యమకారుల సంక్షేమ కార్పొరేషన్ స్థాపించి, ప్రతి ఏడాదీ ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. అమరవీరుల కుటుంబాలకు గౌరవ పెన్షన్, విద్య, వైద్యం, ఉపాధి, గృహ భరోసా కల్పించాలి. విద్యార్థి ఉద్యమకారులకు ఉపాధి అవకాశాలు, వడ్డీ రహిత రుణాలు, పరిశ్రమల స్థాపనకు హామీ ఇవ్వాలి. కె.కేశవరావు కమిటీని కాలయాపన వేదికగా కాకుండా చట్టబద్ధ అధికారాలతో కూడిన కమిషన్‌గా మార్చాలి. తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధుల తరహాలో గౌరవించి, వారి సంక్షేమాన్ని ప్రభుత్వ శాశ్వత బాధ్యతగా స్వీకరించాలి. అమరవీరుల త్యాగాలను కేసీఆర్ ప్రభుత్వం గుర్తించి 611 మందికి ఉద్యోగాలు కల్పించి ఆర్థిక సహాయం చేసింది. ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతం చేసిన కళాకారులకు 550 ఉద్యోగాలు కల్పించింది. సకలజనుల సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చింది. చాలామందికి రాజకీయ పదవులు ఇచ్చింది. కానీ ప్రజలను, ఉద్యమకారులను నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందే. ఉద్యమ జేఏసీలో భాగస్వాములుగా ఉన్న మేం కేశవరావు కమిటీకి పలు సూచనలు చేశాం. 1969 ఉద్యమం నుంచి 2014 వరకు వివిధ రూపాలలో మరణించిన వారి జాబితా తయారు చేయాలి. ఉద్యమకారుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ. 25,000 పెన్షన్, గృహ వసతి కల్పించాలి. ఉద్యమంలో జైలుకు వెళ్లిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. నిర్బంధాల వలన వైకల్యం లేదా ఇతర సమస్యలు తలెత్తి, ఇబ్బందులు పడుతున్న వారికి కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలి. సకలజనుల సమ్మెలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు, వారికి నాయకత్వం వహించిన సంఘాల బాధ్యులకు ప్రభుత్వ కార్యక్రమాలలో తగిన గౌరవం కల్పించాలి. ముఖ్యంగా ఆగస్టు 15, జనవరి 26, జూన్ 2 వేడుకల్లో ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించాలి. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి దాటిన వారికి, విద్యార్హతలు లేని వారికి ప్రభుత్వం రుణాలు ఇప్పించాలి. వివిధ వ్యాపారాలలో స్థిరపడే అవకాశం కల్పించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. భారత ప్రభుత్వం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారికి పెన్షన్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నది. వాటిని పరిశీలించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి న్యాయం జరిగేలా కృషి చేయాలి. జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్‌లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న వారికి సమకూర్చిన సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలి. చట్టబద్ధమైన కమిషన్ ఏర్పాటు చేసి, ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఉద్యమకారుల సంక్షేమం నిరంతర ప్రక్రియగా ఉండాలి. అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. తెలంగాణ వైతాళికుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి. ఉద్యమకారులకు వైద్య సదుపాయం కల్పించాలి. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమంపై విషం చిమ్ముతున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. రిటైర్డ్ ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వాలి, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ అమలు చేసి ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలి. భారత స్వాతంత్ర్య సమరయోధులకు కల్పించిన తరహాలోనే తెలంగాణ ఉద్యమకారులకు కూడా అన్ని సంక్షేమ ప్రయోజనాలు అందేలా కృషి చేయాలి.

## బీజేపీకి చుక్కలు చూపిస్తున్న పీకే

**పాట్నా :** బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు ఒకే పేరు మార్మోగుతోంది.. అదే ప్రశాంత్ కిషోర్ . మూడు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీకి అజేయమైన కోటగా ఉన్న బంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పీకే ఎంట్రీ ఇవ్వడమే ఆలస్యం, అక్కడ పొలిటికల్ మైండ్ గేమ్‌తో కమల దళానికి ఆయన చుక్కలు చూపిస్తున్నారు. నామినేషన్ వేసిన కేవలం 24 గంటల వ్యవధిలోనే బీజేపీ అభ్యర్థి అభిషేక్ సిన్హా అర్ధాంతరంగా బరి నుంచి తప్పుకున్నారు. ఒకప్పుడు తెరవెనుక ఉండి దేశవ్యాప్తంగా ఎందరో నాయకులను గెలిపించిన ఈ కింగ్‌మేకర్, ఇప్పుడు తానే నేరుగా ప్రజాక్షేత్రంలోకి దిగి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు.బంకీపూర్ ఉపఎన్నిక బరిలో ప్రశాంత్ కిషోర్ స్వయంగా నిలబడటంతో బీజేపీ తీవ్ర ఆత్మరక్షణలో పడింది. పీకే లాంటి చాణక్యుడి ముందు అభిషేక్ సిన్హా చాలా బలహీనమైన అభ్యర్థి అని ఆ పార్టీ అంతర్గత సర్వేల్లో తేలడమే కాకుండా, ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద ఆర్థిక లావాదేవీల చిట్టా పీకే చేతికి చిక్కిందనే ప్రచారం పట్నా రాజకీయాలను కుదిపేస్తోంది. ఆ ఆధారాలు ఎన్నికల ప్రచారంలో బయటపడితే పార్టీ పరువు గంగలో కలుస్తుందని భావించిన అధిష్టానమే, బంటితో బలవంతంగా నామినేషన్ ఉపసంహరింపజేసింద భావిస్తున్నారు. ఈ పరిణామంతో, ప్రత్యర్థులను ఈడీ, సీబీఐలతో భయపెట్టే బీజేపీ.. ఇప్పుడు ఓటమి భయంతో తానే రంగు మార్చి పారిపోతోందంటూ పీకే వేసిన సెటైర్లు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.నష్టనివారణ చర్యల్లో ఓ బీజేపీ యువజన విభాగంలో పనిచేసే నీరజ్ కుమార్ సిన్హాను కొత్త అభ్యర్థిగా అత్యవసరంగా బరిలోకి దించింది. ఐదుసార్లు వరుసగా గెలిచిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ రాజ్యసభకు వెళ్లడంతో ఖాళీ అయిన ఈ స్థానం, కమలదళానికి అత్యంత ప్రతిష్టాత్మకం. గత 2025 ఎన్నికల్లో ఇక్కడి నుంచి ఆర్జేడీ అభ్యర్థి రేఖా కుమారిపై నితిన్ నవీన్ 51 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. అయితే, ఇప్పుడు పీకే స్వయంగా రంగంలో ఉండటం, ఆర్జేడీ తరఫున మళ్లీ రేఖా కుమారి పోటీలో నిలవడంతో ఈ ఉపఎన్నిక రసవత్తరమైన త్రిముఖ పోరుగా మారింది.జులై 30న జరగబోయే పోలింగ్, ఆగస్టు 3న వచ్చే ఫలితాలను ప్రశాంత్ కిషోర్ తన రాజకీయ భవిష్యత్తుకు ఒక రెఫరెండం గా ప్రకటించారు. మొదటి విడతలోనే అభ్యర్థిని మార్చాల్సి వచ్చేలా చేసి బీజేపీ డిఫెన్స్‌లో పడిందనే నెరేటివ్‌ను సెట్ చేయడంలో పీకే ఇప్పటికే సగం విజయం సాధించారు.

# మొటిమంత బెంగ

**ముఖం మీద చిన్న మొటిమ కనిపిస్తే చాలు. గిల్లేంతవరకూ కొందరికి చేయి ఆగదు. గట్టిగా నలిపి పిండేసేంత వరకూ నిద్ర పట్టదు. నిజానికి మొటిమలు ఆరోగ్యానికేమీ హాని చేయవు. చాలావరకివి వాటంతటవే తగ్గుతాయి. మరీ ఎక్కువగా, పెద్దగా అయితే చూడటానికి కాస్త ఇబ్బంది కలిగిస్తాయంతే. కానీ కొందరు.. ముఖ్యంగా యుక్తవయసువారు చిన్న మొటిమ కనిపించినా పెద్ద సమస్యగా భావిస్తారు.**

**ఇది మొటిమల అవగాహన మాసం**

ముఖం మీద చిన్న మొటిమ కనిపిస్తే చాలు. గిల్లేంతవరకూ కొందరికి చేయి ఆగదు. గట్టిగా నలిపి పిండేసేంత వరకూ నిద్ర పట్టదు. నిజానికి మొటిమలు ఆరోగ్యానికేమీ హాని చేయవు. చాలావరకివి వాటంతటవే తగ్గుతాయి. మరీ ఎక్కువగా, పెద్దగా అయితే చూడటానికి కాస్త ఇబ్బంది కలిగిస్తాయంతే. కానీ కొందరు.. ముఖ్యంగా యుక్తవయసువారు చిన్న మొటిమ కనిపించినా పెద్ద సమస్యగా భావిస్తారు. తెగ ఆందోళన పడిపోతుంటారు. మనో వేదనకూ గురవుతుంటారు. మొటిమల మీద లెక్కలేనన్ని అపోహలూ రాజ్యమేలుతుండటం, సరైన అవగాహన లేకపోవటమే దీనికి కారణం.

అప్పటివరకూ నునుపుగా ఉన్న ముఖం మీద ఏంటీ మొటిమలు? ఒకట్రెండు కాస్తా చూస్తుండగానే సంఖ్య పెరుగుతూ వస్తోందేంటి? అందానికి, ఆకర్షణకు అత్యంత ప్రాధాన్యమిచ్చే యుక్తవయసువారిలో ఇలాంటి ఆలోచనలే ముసురుకుంటుంటాయి. ఇంతకీ ఇవి ఎలా పుట్టుకొస్తాయి? ఆశ్చర్యంగా అనిపించినా చర్మం నిగనిగలాడుతూ కనిపించటానికి తోడ్పడే చమురు గ్రంథులే మొటిమలకు కారణం! శరీరం మీద చర్మం అంతటా సన్నటి వెంట్రుకలు, వాటి కుదుళ్లుంటాయి. ప్రతి కుదురులో వెంట్రుక మొదలు (ఫాలికల్), చమురు గ్రంథులు (సెబేషియస్ గ్లాండ్స్) ఉంటాయి. గ్రంథుల నుంచి ఉత్పత్తయ్యే చమురు సన్నటి రంధ్రాల ద్వారా బయటకు వస్తుంది. ముఖం, ఛాతీ, వీపు, భుజాలు, చేతుల మీద ఈ గ్రంథులు పెద్ద సంఖ్యలో ఉంటాయి. ఇవి వాచి, ఉబ్బి.. గుల్లల మాదిరిగా పైకి పొడుచుకు రావటమే మొటిమలకు మూలం. కొందరిలో జన్యుపరంగా టెస్టోస్టిరాన్ వంటి లైంగిక హార్మోన్లు గ్రంథులను ప్రేరేపితం చేయటం వల్ల మరింతగా చమురు ఉత్పత్తి అవుతుంది. మరోవైపు చర్మ రంధ్రాల్లో ప్రొపిని బ్యాక్టీరియం ఆక్నీస్ అనే బ్యాక్టీరియా చమురును కొవ్వు ఆమ్లాలుగా విడగొడుతుంటుంది. ఈ ఆమ్లాలు వెంట్రుక కుదురును ప్రేరేపించే క్రమంలో కెరటిన్ పదార్థం ఎక్కువగా ఉత్పత్తి అయ్యి, చర్మ రంధ్రాలు మూసుకుపోవచ్చు. దీంతో అక్కడ ఉబ్బుగా, గుల్ల మాదిరిగా ఏర్పడి.. మొటిమ తలెత్తుతుంది. ఇది క్రమంగా పెద్దగా అవుతూ రావొచ్చు. కొన్నిసార్లు చర్మ రంధ్ర మార్గం పగిలి, వాపు మొదలవ్వచ్చు. ఫలితంగా అక్కడ ఎర్రబడి, మొటిమ పొక్కులా పొడుచుకొస్తుంది. లోపల చీము చేరటం, చితకటం, గుంతలు పడటం.. అన్నీ దీని పర్యవసానాలే.

**నాలుగు రకాలు**

సాధారణంగా మనం మొటిమలన్నింటినీ ఒకే గాటన కట్టేస్తుంటాం. కానీ తెలుపు లేదా నలుపు గుల్లలు (బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్), చీము గుల్లలు (పశ్చులే), తిత్తులు (సిస్ట్స్).. ఇలా మొటిమలు రకరకాలుగా ఉంటాయి. తీవ్రతను బట్టి వీటిని నాలుగు రకాలుగా చెప్పుకోవచ్చు.

**గ్రేడ్ 1:** చాలా సన్నగా, చిన్నగా ఉండేవి (కొమెడోన్స్). వైట్‌హెడ్స్, బ్లాక్‌హెడ్స్ ఇలాంటివే.

**గ్రేడ్ 2:** బ్లాక్‌హెడ్స్ ఇన్‌ఫెక్షన్‌కు గురై, చీము పట్టడం (పశ్చు లర్).

**గ్రేడ్ 3:** గుల్లలు ఇన్‌ఫెక్షన్‌తో వాచి, గడ్డ మాదిరిగా అవటం (నాడ్యులర్).

**గ్రేడ్ 4:** గడ్డ మరీ పెద్దగా, లావుగా ఉబ్బటం (నాడ్యులోసిస్టిక్).

ఆడవారిలో ఎక్కువ

మగవారిలో కన్నా ఆడవారికి మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశముంది. ఎందుకంటే వీరిలో హార్మోన్ల వ్యత్యాసాలు ఎక్కువ. ఆడవారిలో అండాశయాల్లో నీటి తిత్తులు (పీసీఓఎడీ), నెలసరి సరిగా రాకపోవటం, థైరాయిడ్ పనితీరు దెబ్బతినటం, టెస్టోస్టిరాన్ హార్మోన్ మోతాదులు అస్తవ్యస్తం కావటం వంటివీ మొటిమలు ఎక్కువగా వచ్చేలా చేయొచ్చు.

ఏ వయసులోనైనా..

మొటిమలు యుక్తవయసులోనే వస్తుంటాయని, ఆ తర్వాత వాటంతటవే పోతాయని చాలామంది భావిస్తుంటారు. నిజానికి వీటికి ఒక వయసంటూ లేదు. శిశువుల దగ్గరి నుంచి వృద్ధుల వరకూ ఎవరికైనా రావొచ్చు. కానీ సగటున 10-25 ఏళ్ల వయసులో ఎక్కువగా చూస్తుంటాం. అలాగని అక్కడితోనే ఆగిపోతాయని కచ్చితంగా చెప్పలేం. కొందరికి 20ల్లో, 30ల్లో, 40ల్లోనూ రావొచ్చు. కొందరు మహిళలకు యుక్తవయసులో కొద్దిగానే మొటిమలు వచ్చినా పెద్దయ్యాక తీవ్రంగానూ వేధించొచ్చు.



**ముఖం మీదే కాదు..**

మొటిమలు చాలావరకూ.. 99% ముఖం మీదే వస్తుంటాయి. నుదురు, బుగ్గలు, ముక్కు మీద ఇవి కనిపిస్తుంటాయి. చమురు గ్రంథులు లేకపోవటం వల్ల పెదవులు, పెదవుల పైభాగంలో మాత్రం రావు. కొందరికి ముఖం మీదే కాదు.. ఛాతీ, వీపు, చేతుల మీద కూడా రావొచ్చు.

**గిల్లితే తగ్గవు**

మొటిమలను గిల్లి, నొక్కి పిండితే త్వరగా తగ్గుతాయని కొందరు అనుకుంటుంటారు. ఇది నిజం కాదు. గిల్లితే మొటిమలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శాశ్వతంగా మచ్చలు పడొచ్చు. ఇన్‌ఫెక్షన్ మరింత లోతుకు చొచ్చుకెళ్లి ముఖం మీద గుంతలు పడే ప్రమాదముంది. ఒకసారి గుంత పడితే పూర్తిగా మామూలు స్థాయికి తీసుకొచ్చే చికిత్సలేవీ లేవు. కాకపోతే గుంతల లోతును తగ్గించి, అంతగా కనిపించకుండా చేయొచ్చు.

**గట్టిగా రుద్ది కడిగితే పోవు**

ముఖాన్ని గట్టిగా, రుద్ది కడిగితే మొటిమలు పోతాయనుకోవటం అపోహ. దీంతో మొటిమలు తగ్గటం అటుంచి, మరింత ఎక్కువవుతాయి. ఇన్‌ఫెక్షన్ లోపలికి వెళ్లిపోయి, గుంతలు పడే అవకాశముంది. గట్టిగా రుద్దటం కన్నా రోజుకు రెండు సార్లు మృదువుగా తేలికైన, పరిమళం లేని క్లీన్సర్‌తో ముఖాన్ని కడుక్కోవటం మంచిది. వేలి చివర్లతో క్లీన్సర్‌ను ముఖానికి రాసుకోవాలి. అనంతరం గోరువెచ్చటి నీటితో కడుక్కోవాలి.

కొందరు చర్మం రంధ్రాలు విప్పారతాయనే భావనతో ఆవిరి స్నానాలు చేస్తుంటారు. కానీ వీటితో మొటిమలు మరింత ఎక్కువవుతాయి.

**ఆహారంతో పరోక్ష సంబంధం**

రాత్రిపూట జంక్‌ఫుడ్ తిన్నా.. ఎక్కువ కేలరీల ఆహారం తిన్నా మొటిమలు ఎక్కువగా పుట్టుకురావొచ్చు. ఎందుకంటే శరీరం వాడుకోకుండా మిగిలిన కేలరీలు ఒంట్లో కొవ్వుగా మారతాయి. వీటి నుంచి టెస్టోస్టిరాన్ వంటి లైంగిక హార్మోన్లు పుట్టుకొచ్చి మొటిమలను ప్రేరేపిస్తాయి. అందువల్ల సాయంత్రం ఆరు గంటల తర్వాత జంక్‌ఫుడ్, పెద్దమొత్తంలో పిండి పదార్థాలు.. పాల పదార్థాలు (పెరుగు మినహాయించి) తీసుకోవటం మానెయ్యాలి. స్వీట్లు, చాక్లెట్లు, కొవ్వు పదార్థాల వంటివి తగ్గించుకోవాలి.

ఆరోగ్యకరమైన ఆహారంతో మొటిమల తీవ్రతను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా విటమిన్ ఏతో కూడిన పాలు (పగటిపూట), క్యారెట్, క్యాబేజీ, చిలగడ దుంపలు.. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు గల చేపలు, అక్రోట్లు.. జింక్‌తో కూడిన పదార్థాలు మొటిమలు ఉద్ధృతం కాకుండా కాపాడతాయి.

**పౌడర్ కారణం కాదు**

కొందరు ముఖానికి పౌడర్ రాసుకుంటే చర్మ రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు వస్తాయని భావిస్తుంటారు. ఇది అపోహే. కాకపోతే గాఢమైన కెమికల్ పీల్స్‌తో చమురు గ్రంథులు ఇంకాస్త పెద్దగా అవ్వచ్చు. ఫలితంగా మొటిమలు ఉద్ధృతమవుతాయి. కొన్ని స్టెరాయిడ్ క్రీములతోనూ ఇవి ఎక్కువ కావొచ్చు. కాబట్టి కెమికల్ పీల్స్ వాడకపోవటం మంచిది. సన్‌స్క్రీన్, మాయిశ్చరైజర్లయినా సరే.. నాన్ కొమెడోజెనిక్ రకానికి చెందినవే ఉపయోగించాలి.

**ఒత్తిడికి దూరంగా**

మానసిక ఒత్తిడి, ఆందోళనలు మొటిమలకు కారణం కాకపోయినా అప్పటికే ఉన్నవి ఉద్ధృతమయ్యే అవకాశముంది. కాబట్టి మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలి. ధ్యానం, ప్రాణాయామం చేయాలి.

**చికిత్స అవసరమా?**

మొటిమలు ఆరోగ్యానికేమీ హాని కలిగించవు. కానీ వీటితో గుంతలు పడితే జీవితాంతం అలాగే ఉంటాయి. కాబట్టి చికిత్స తీసుకోవటం మంచిది. కొత్తగా మొటిమలు వస్తున్నా పెద్దగా ఆందోళన అవసరం లేదు. కానీ ఉన్నవి తగ్గకపోతుంటే మాత్రం చికిత్స అవసరం. అలాగే చీము పట్టటం, గడ్డలు ఏర్పడటం, ముఖమంతా నల్లటి మచ్చల్లా మారుతున్నా తాత్సారం చేయరాదు. చికిత్స ఉద్దేశం- మొటిమలు ఉద్ధృతం కాకుండా చూడటం.. తీవ్ర స్థాయి నుంచి స్వల్ప స్థాయికి తీసుకురావటం. సాధారణంగా ఒక వయసు వచ్చేసరికి మొటిమలు నియంత్రణలోకి వస్తాయి. అప్పటివరకూ డాక్టర్ పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే గుంతలు, మచ్చలు పడకుండా చూసుకోవచ్చు.

**ఏంటీ చికిత్స**

మామూలు వైట్, బ్లాక్‌హెడ్స్‌కు రెటినాల్ క్రీములు మేలు. ఇవి గడ్డకట్టిన కెరటిన్ విడిపోయేలా, చర్మ రంధ్రాలు తెరచుకునేలా చేస్తాయి.

చీము పడితే డాక్సీసైక్లిన్, అజిత్రోమైసిన్ వంటి యాంటీబయాటిక్స్ ఇవ్వాల్సి ఉంటుంది.

మరీ తీవ్ర మొటిమలకు రెటినాయిడ్, విటమిన్ ఏ మాత్రలు ఉపయోగపడతాయి. ఇవి చమురు ఉత్పత్తిని తగ్గించి, రంధ్రాలు తిరిగి తెరచుకునేలా చేస్తాయి. అయితే వీటిని 21 నుంచి 25 ఏళ్ల మధ్య వయసువారికే ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు డాక్టర్ సలహా తీసుకోకుండా తమకు తామే విటమిన్ ఏ మాత్రలను వేసుకోవటం ఎక్కువైంది. ఇది ప్రమాదకరం. యుక్తవయసులో ఇవి ఎదుగుదలను, చూపును దెబ్బతీయొచ్చు. సంతానం కోసం ప్రయత్నిస్తున్నవారు, గర్భిణులు, బాలింతలు వీటిని వాడటం మంచిది కాదు. కాబట్టి రక్త పరీక్ష చేయించుకొని, డాక్టర్ పర్యవేక్షణలోనే ఒక వయసు వచ్చేవరకూ వాడి, మానెయ్యాలి.

రెటినాల్ క్రీములు పడనివారికి శాల్సిలిక్ యాసిడ్ పీల్స్ మేలు చేస్తాయి.

మందులతో ఫలితం కనిపించవారికి, మందులు వాడటం కుదరనివారికి లేజర్ చికిత్సతో ఫలితం కనిపిస్తుంది. చికిత్సలతో రాత్రికి రాత్రే మొటిమలు తగ్గుతాయని అనుకోవద్దు. ఇవి పని చేయటానికి 4-8 వారాలు పడుతుంది.

**మచ్చలు, గుంతలు పడితే?**

మొటిమలతో మచ్చలు, గుంతలు పడితే చర్మం రకం, వయసు, జీవనశైలి, మచ్చల రకాన్ని బట్టి డెర్మారోలర్, కెమికల్ పీల్, మైక్రోనీడ్లింగ్ రేడియో ఫ్రీక్వెన్సీ, ఫ్రాక్షనల్ సీవో2 లేజర్, ఎర్బియం యాగ్ లేజర్.. వీటిల్లో ఏదో ఒకదాంతో చికిత్స చేయొచ్చు. లేజర్లు చర్మం కిందుండే కొలాజెన్‌ను దెబ్బతీస్తాయి. తర్వాత అక్కడ కొత్త కొలాజెన్ ఏర్పడుతుంది. ఈ క్రమంలో మచ్చలు, గుంతలు తగ్గుతాయి. అయితే గుంతలు పూర్తిగా పోవని గుర్తించాలి. 60-70% మాత్రమే పూడతాయి. గుంతలు ముఖానికి ఇబ్బంది కలిగించటం లేదని అనుకునేంతవరకూ చికిత్స తీసుకోవచ్చు.



## గురకకు మాత్ర

జ్వరం మాత్ర మాదిరిగా గురకకూ ఓ మాత్ర ఉంటే బాగుంటుంది కదా. నిద్రలో కాసేపు శ్వాసకు ఆటంకం కలిగించే స్లీప్ అప్నియాతో బాధపడే చాలామంది ఇలాగే అనుకుంటారు. రోజూ ముఖానికి సీప్యాప్ పరికరం ధరించటం తప్పుతుంది మరి. నిజంగా పరిశోధకులు అలాంటి మాత్రే రూపొందించారు. దీని పేరు ఏడీ109. ఆరాక్సీబ్యుటీనిన్, ఆటమోజెటిన్ అనే మందులను కలిపి తయారుచేసిన ఇది మంచి ఫలితం చూపిస్తున్నట్టు మూడో దశ ప్రయోగ పరీక్షలో బయటపడింది. దీన్ని వాడిన వారిలో అప్నియా తీవ్రత 44% వరకు తగ్గినట్టు తేలింది. సుమారు 42% మందిలో తీవ్ర సమస్య కాస్తా ఒక మాదిరి సమస్యగా మారింది కూడా. దాదాపు 18% మందిలో గురక లక్షణాలేవీ కనిపించకపోవటం గమనార్హం.

## గుండెకు బెండ అండ



బెండకాయ అనగానే జిగురుగా ఉంటుందని చాలామంది వద్దంటుంటారు. నిజానికి దీనిలో గుండె ఆరోగ్యానికి, గ్లూకోజు తగ్గటానికి, జీర్ణక్రియ సజావుగా సాగటానికి తోడ్పడే పోషకాలెన్నో ఉంటాయి. ఇందులో కొలెస్ట్రాల్ అసలే ఉండదు. అరకప్పు ఉడికించిన బెండకాయలో 6 గ్రా. పిండి పదార్థాలు, 6 కేలరీలు, 2 గ్రా. పీచు, 5 గ్రా. ప్రొటీన్, 8 మి.గ్రా. సోడియం, 8 మైక్రో గ్రా. ఫోలేట్, 32 మైక్రో గ్రా. విటమిన్ కె, 6 మి.గ్రా. క్యాల్షియం, 8 మి.గ్రా. మెగ్నీషియం, 13 మి.గ్రా. విటమిన్ సి, 2 మి.గ్రా. మ్యాంగనీసు ఉంటాయి. రోజూ బెండకాయ తినేవారిలో ట్రైగ్లిజరైడ్లు, మొత్తం కొలెస్ట్రాల్, ఎల్‌డీఎల్ (చెడ్డ కొవ్వు), రక్తంలో గ్లూకోజు మోతాదులు తక్కువగా ఉంటున్నట్టు 9 ప్రయోగ పరీక్షల సమీక్ష చెబుతోంది. అంతేకాదు, హెచ్‌డీఎల్ (మంచి కొవ్వు) గణనీయంగా పెరుగుతుండటం విశేషం. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచేవే. బెండకాయలోని వృక్ష రసాయనాలు విశృంఖణ కణాల (ఫ్రీ రాడికల్స్) ఉద్ధృతి తగ్గటానికి తోడ్పడతాయి. ఇలా వాపు ప్రక్రియను అదుపులో పెట్టి, క్యాన్సర్ల ముప్పు తగ్గటానికి దోహదం చేస్తాయి. అలాగే రక్తపోటునూ అదుపులో పెడతాయి. బెండలోని పీచు పదార్థం చక్కెర, పిండి పదార్థాలను త్వరగా జీర్ణం కాకుండా అడ్డుకోవటం ద్వారా రక్తంలో గ్లూకోజు మోతాదులు నియంత్రణలో ఉండేలా చూస్తుంది. ఇందులో జిగురు ద్రవంలాంటి పెక్టిన్ అనే పీచు దండిగా ఉంటుంది. ఇది పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందటానికి తోడ్పడుతుంది. అందువల్ల మలబద్ధకం గలవారికి మేలు చేస్తుంది. పెద్ద పేగు క్యాన్సర్ ముప్పునూ తగ్గిస్తుంది.

## సిగరెట్లు అప్పుడప్పుడు కాల్చినా తీవ్ర జబ్బుల ముప్పు



సిగరెట్లు రోజూ, చాలా ఏళ్లుగా తాగితేనే ఆరోగ్యానికి హానికరమని చాలామంది భావిస్తుంటారు. వారాంతాల్లోనో, వేడుకల్లోనో, ఒత్తిడికి గురైనప్పుడో ఒకటీ అరా కాల్చితే పెద్దగా ఇబ్బందేమీ ఉండదని అనుకుంటుంటారు. కానీ ఇలా అప్పుడప్పుడూ సిగరెట్లు కాల్చటమూ తీవ్ర జబ్బుల ముప్పు పెరగటానికి కారణమవుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. పొగాకులో క్యాన్సర్ కారకాలు, విషతుల్య పదార్థాల వంటి 7వేలకు పైగా రసాయనాలుంటాయి. రోజూ తాగేవారికీ, అప్పుడప్పుడూ కాల్చేవారికీ మధ్య మోతాదులో తేడా ఉండొచ్చు గానీ హాని కారకాల ప్రభావం విషయంలో శరీరం ఈ వ్యత్యాసాన్ని విడమరచుకోలేదు. ఒకటి అరా కాల్చినా కీలక అవయవాలు, వ్యవస్థల మీద ప్రభావం పడుతుంది. పొగాకు నుంచి వెలువడే పొగకు గుండె రక్తనాళాల వ్యవస్థ అతిగా స్పందిస్తుంది. పొగ తాగిన మరుక్షణంలోనే రక్తనాళాలు సంకోచిస్తాయి. గుండె వేగం, రక్తపోటు పెరుగుతాయి. పొగలోని కార్బన్‌మోనాక్సైడ్ మూలంగా రక్తంలో ప్రసారమయ్యే ఆక్సిజన్ స్థాయులు తగ్గుతాయి. దీంతో గుండె మరింత బలంగా పనిచేయాల్సి వస్తుంది. అసలే పొగ అలవాటులేని వారితో పోలిస్తే అప్పుడప్పుడు సిగరెట్లు తాగినవారికీ గుండె జబ్బు ముప్పు గణనీయంగా పొంచి ఉంటున్నట్టు పరిశోధనలు చెబుతున్నాయి. వీరికి గుండెపోటు ముప్పే కాదు.. పక్షవాతం, రక్తనాళాల లోపలి గోడ పొర దెబ్బతినటం, రక్తనాళాల్లో త్వరగా పూడికలు ఏర్పడటం, రక్తం గడ్డలు ఏర్పడటం వంటి ప్రమాదాలూ ఎక్కువే. లక్షణాలు బయటపడే సరికే లోపల జరగాల్సిన అనర్థం జరిగిపోతుంది. ఒక్క గుండె మాత్రమేనా? ఊపిరితిత్తులూ దెబ్బతింటాయి. క్యాన్సర్ల ముప్పూ పెరుగుతుంది. కాబట్టి సిగరెట్లు, చుట్టలు, బీడీల విషయంలో సురక్షితమైన మోతాదంటూ ఏదీ లేదని గుర్తుంచుకోవాలి.

## బిజినెస్

# ఈక్విటీలు ఆకర్షణీయం..

## మ్యూచువల్ ఫండ్లలోకి భారీగా పెట్టుబడులు

### జూన్‌లో 26% వృద్ధితో రూ.28,973 కోట్లు రాక



**న్యూఢిల్లీ :** ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పథకాలు మదుపర్లను ఆకట్టుకుంటున్నాయి. అంతకుముందు నెలతో పోల్చితే గత నెలలో 26 శాతం వృద్ధి చెందాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.28,973 కోట్ల పెట్టుబడులు ఈ స్కీముల్లోకి వచ్చాయని శుక్రవారం భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ) వెల్లడించింది. మే నెలలో రూ.22,908 కోట్లు వచ్చినట్టు తెలిపింది. ఈ ఏడాది కనిష్ఠ స్థాయి ఇదే కావడం గమనార్హం. కాగా, జూన్ పెట్టుబడులతో ఈ ఏడాది ప్రథమార్థం (జనవరి-జూన్)లో ఈక్విటీ ఎంఎఫ్‌లలోకి వచ్చిన మొత్తం పెట్టుబడులు రూ.1.81 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే వ్యవధిలో రూ.1.61 లక్షల కోట్లు రాగా, ఈసారి 12 శాతం పెరిగినట్టైంది. భౌగోళిక-రాజకీయపరంగా నెలకొన్న ఉద్రిక్తకర పరిస్థితులు తగ్గుముఖం పట్టడం కలిసొచ్చిందని యాంఫీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. రిటైల్ మదుపర్లు ఎక్కువగా పెట్టుబడులను పెట్టారని కూడా వివరించింది.వీఖ్ఝుశ్రీ ఖీబఅంం

**సిప్‌లలోకి..**

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్)లలోకి జూన్‌లో వచ్చిన పెట్టుబడులు రూ.31,781 కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు నెల రూ.30,954 కోట్లుగా ఉన్నాయి. ఇదిలావుంటే గత నెలలో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నుంచి తరలిపోయిన పెట్టుబడుల విలువ రూ.52,949 కోట్లుగా ఉన్నది. అయితే మే నెలలో రూ.64,131 కోట్లుగా ఉన్నది. ఇక ఇండస్ట్రీ ఆధ్వర్యంలోని ఆస్తులు జూన్ ఆఖరునాటికి రూ.82.22 లక్షల కోట్లుగా ఉన్నాయి. మే నెల చివర్లో రూ.81.60 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, డివిడెండ్ ఈల్డ్ ఫండ్స్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ (ఈఎల్‌ఎస్‌ఎస్)లలో పెట్టుబడుల ఉపసంహరణలు జరిగాయి.

అయితే గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్)లలోకి జూన్‌లో పెట్టుబడుల ప్రవాహం కనిపించింది. మే నెలలో రూ.725 కోట్ల పెట్టుబడులు వెనుకకుపోయాయి. ఈ క్రమంలో ఈ ఏడాది ప్రథమార్థంలో గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి వచ్చిన పెట్టుబడుల విలువ రూ.37,319 కోట్లుగా ఉన్నది. గత ఏడాది జనవరి-జూన్‌లో రూ. 8,021 కోట్లే. ఇక రుణ ఆధారిత పథకాల నుంచి గత నెల రూ.1.09 లక్షల కోట్ల పెట్టుబడులు తరలిపోయాయి. మే నెలలోనూ రూ.96,948 కోట్లు వెనుకకుపోయిన విష యం తెలిసిందే.

ఈక్విటీ విభాగంలో పెట్టుబడుల తీరిలా..

మిడ్-క్యాప్ ఫండ్లలోకి రూ.6,090 కోట్లు
స్మాల్-క్యాప్ ఫండ్లలోకి రూ.5,602 కోట్లు
ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లలోకి రూ.5,231 కోట్లు
లార్జ్-క్యాప్ ఫండ్లలోకి రూ.2,067 కోట్లు
గోల్డ్-ఈటీఎఫ్‌లలోకి రూ.3,443 కోట్లు

అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు, మార్కెట్ ఒడిదుడుకులున్నప్పటికీ మదుపర్లు పెట్టుబడులకే పెద్దపీట వేశారు. ముఖ్యంగా జూన్‌లో ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్ పథకాలు ఆకర్షణీయంగా మారడానికి రిటైల్ ఇన్వెస్టర్లే కారణం. వారి నుంచి పెట్టుబడులు పెద్ద ఎత్తున జరిగాయి.

## కీలక వడ్డీరేట్లు పెరుగుతాయ్..

**రాబోయే ఆర్బీఐ ద్రవ్య సమీక్షలపై బొఫా అంచనా**

**డిసెంబర్ నుంచి వడ్డింపులకు అవకాశం**



**న్యూఢిల్లీ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను రాబోయే రెండు ద్రవ్య సమీక్షల్లోనైతే యథాతథంగానే ఉంచవచ్చని, డిసెంబర్ నుంచి మాత్రం పెంపులకు ఆస్కారం ఉందని బ్యాంక్ ఆఫ్ అమెరికా (బొఫా) సెక్యూరిటీస్ అంచనా వేసింది. రెపో రేటు 50 బేసిస్ పాయింట్లు పెరుగవచ్చని తెలిపింది. దీంతో ఈ ఏడాది ఆఖర్లో రుణాలపై వడ్డీరేట్లూ పెరిగే అవకాశాలే కనిపిస్తున్నాయి.ఎఆఅఎబఅంఎ

**ద్రవ్యోల్బణం దెబ్బ**

గత ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షల్లో ఆర్బీఐ కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ద్రవ్యోల్బణం విజృంభిస్తుండటమే కారణం. ఇన్నాళ్లూ దేశ జీడీపీ వృద్ధిరేటుకు ప్రాధాన్యాన్ని ఇస్తూ వస్తున్న సెంట్రల్ బ్యాంక్.. ఇకపై ధరల అదుపునకే పెద్దపీట వేయవచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇందుకు బొఫా తాజా అంచనా సైతం అద్దం పడుతున్నది. కాగా, అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో ఏర్పడిన సంక్షోభం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్ని ఎగదోస్తున్న సంగతి విదితమే. దీనికిప్పుడు ఎల్ నినో కారణంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురుస్తుండకపోవడం తోడవుతున్నది. దీంతో రాబోయే నెలల్లో రిటైల్, హోల్‌సేల్ ద్రవ్యోల్బణం గణాంకాలు, ముఖ్యంగా ఆహార ద్రవ్యోల్బణం సూచీ బాగానే పెరిగేలా ఉన్నాయి. ఇదే జరిగితే వడ్డీరేట్ల పెంపు ఖాయమన్న విశ్లేషణలే ఉన్నాయి. వర్షాభావ పరిస్థితులతో గ్రామీణ భారతం ఎక్కువగా ప్రభావితం కావచ్చని అంచనాలున్నాయి.జతీవసట్ �отзы ఒ వావఅఎఆఅస్త్ర

**ప్రధాన రంగాలపై ప్రభావం**

ఆర్బీఐ వడ్డీరేట్లను పెంచితే బ్యాంకులూ రుణాలపై వడ్డీరేట్లను పెంచేస్తాయి. దీనివల్ల కీలక రంగాలకు రుణ సాయం భారమవుతుందని, ఇది చివరకు దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయవచ్చని బొఫా హెచ్చరించింది. ఇప్పటికే ఉత్పాదక రంగం ఒత్తిడిలో ఉన్నది. ఈ క్రమంలో పెరిగే వడ్డీరేట్లు నిర్మాణ, ఆటో, కన్జ్యూమర్ గూడ్స్ రంగాల వృద్ధినీ అడ్డుకోవచ్చని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలూ కుంటుపడవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గత నెల ద్రవ్య సమీక్షలో.. ఇకపై వడ్డీరేట్ల పెంపులుండవచ్చన్న సంకేతాలు ఆర్బీఐ నుంచి వచ్చినది తెలిసిందే. ఈ క్రమంలో బొఫా అంచనా ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు.

## 1.7 కోట్ల ఐటీఆర్ ఫైలింగ్




**న్యూఢిల్లీ :** 2025-26కిగాను ఇప్పటి వరకు 1.7 కోట్ల మంది ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేశారని ఆదాయ మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను ఐటీఆర్ 1,2ల దాఖలుకు చివరి రోజు ఈ నెల 31. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు 1.7 కోట్ల మంది దాఖలు చేశారని, శుక్రవారం ఒకేరోజు 10 లక్షల మంది రిటర్నులు చేశారని ఐటీ శాఖ తన ఎక్స్‌లో పేర్కొన్నది. వీరిలో చిన్న, మధ్యస్థాయి ట్యాక్స్‌ప్లేయిర్లు అధికంగా ఉన్నారు. రూ.50 లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన వారు, వ్యవసాయం ఆదాయం రూ.5 వేల వరకు ఉన్నవారు ఐటీఆర్-1ని, హెచ్‌యూఎఫ్‌ఎస్‌లు ఐటీఆర్-2ని దాఖలు చేయాల్సిఉంటుంది.

## డీ-మార్ట్ లాభం 860 కోట్లు




**న్యూఢిల్లీ :** డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను రూ.860.44 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.772.81 కోట్ల లాభంతో పోలిస్తే 11.3 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 14.9 శాతం ఎగబాకి రూ.18,794.53 కోట్లకు చేరుకున్నది. నిర్వహణ ఖర్చులు 15.11 శాతం ఎగబాకి రూ.17,637.17 కోట్లకు చేరుకున్నాయి. కొత్తగా మూడు స్టోర్లను ప్రారంభించడంతో మొత్తం సంఖ్య 503కి చేరుకున్నాయి. ప్రస్తుతం సంస్థ తెలంగాణతోపాటు పలు రాష్ట్రాల్లో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది.

# భారత్ సున్నా..

# ఐదో టీ20లోనూ అయ్యర్‌సేన చిత్తు

### దంచికొట్టిన బట్లర్, బ్రూక్ 4-0తో ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్



**సౌతాంప్టన్:** టీ20 వరల్డ్ చాంపియన్ భారత్‌కు మరో భంగపాటు. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో వరుసగా రెండో సిరీస్‌లోనూ జట్టుకు వైట్‌వాష్ తప్పలేదు. ఇంగ్లిష్ గడ్డపై చెత్తాటను కొనసాగించిన టీమిండియా శనివారం రాత్రి జరిగిన ఐదో, ఆఖరి టీ20లో 56 రన్స్ తేడాతో చిత్తుగా ఓడింది. జోస్ బట్లర్ (64 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 131) అద్భుత శతకానికి తోడు కెప్టెన్ హ్యారీ బ్రూక్ (45 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సర్లతో 95 నాటౌట్) విజృంభించడంతో ఆతిథ్య జట్టు సిరీస్‌ను 4-0తో సొంతం చేసుకుంది. ఇంగ్లండ్ ఇచ్చిన 258 పరుగుల ఛేదనలో భారత్ 201/8 స్కోరుకే పరిమితమై ఓడింది. ఇషాన్ కిషన్ (35 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 56), హైదరాబాదీ తిలక్ వర్మ (25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 53) ఫిఫ్టీలు కొట్టినా జట్టుకు ఓటమి తప్పలేదు. వైభవ్ సూర్యవంశీ స్థానంలో తిరిగి జట్టులోకి వచ్చిన సంజూ శాంసన్ (27), కెప్టెన్ అయ్యర్ (28) పోరాడినా.. అభిషేక్ (3), శివమ్ దూబే (14), సూర్యాంశ్ షెడ్గే (7), అక్షర్ (3) చేతులెత్తేయడంతో జట్టుకు పరాభవం తప్పలేదు. సామ్ కరన్ మూడు వికెట్లతో దెబ్బకొట్టాడు. తొలుత బట్లర్, బ్రూక్ రెండో వికెట్‌కు 102 బంతుల్లోనే 233 రన్స్ జోడించడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 257/3 స్కోరు చేసింది. భారత బౌలర్లలో శివమ్ దూబే మాత్రమే రెండు వికెట్లతో రాణించాడు. బట్లర్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, బ్రూక్‌కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు దక్కాయి.

# చికిత జట్టుకు రజతం



మాడ్రిడ్: ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-4లో భారత ఆర్చర్, తెలంగాణ అమ్మాయి తానిపర్తి చికిత రజతంతో మెరిసింది. చికిత, ఏపీ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ, ప్రీతిక ప్రదీప్‌తో కూడిన మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో ఈ పతకం అందుకుంది. వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచిన యంగ్‌స్టర్ ప్రీతిక డబుల్ ధమకా మోగించింది. శనివారం జరిగిన కాంపౌండ్ టీమ్ ఫైనల్లో మూడో ర్యాంకర్ భారత్ 228-232తో ప్రపంచ 14వ ర్యాంకర్ కొలంబియా చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. ఈ మ్యాచ్‌లో ప్రీతిక ఆరు సార్లు 10 పాయింట్లు సాధించి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినప్పటికీ.. సీనియర్ ఆర్చర్లు జ్యోతి సురేఖ, చికిత లయ తప్పడం జట్టు విజయ అవకాశాలను దెబ్బతీసింది. ముఖ్యంగా స్టార్ ఆర్చర్ సురేఖ మూడు సార్లు మాత్రమే 10 పాయింట్లు కొట్టి నిరాశపరిచింది. వ్యక్తిగత కాంస్య పతక పోరులో ప్రీతిక 145-142తో ప్రపంచ 11వ ర్యాంకర్ హాజల్ బురున్ (తుర్కియే)పై గెలిచింది.

## స్పోర్ట్స్

# క్రాంతి కమాల్..

# ఇంగ్లండ్ ధమాల్

**5 వికెట్లతో మెరిసిన యువ పేసర్**

**170 రన్స్‌కే ఆతిథ్య జట్టు ఆలౌట్**

**రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 154/1**



లండన్: క్రికెట్ మక్కా లార్డ్స్ స్టేడియంలో ఇంగ్లండ్‌తో చారిత్రక టెస్టు మ్యాచ్‌ను భారత అమ్మాయిలు తమ చేతుల్లోకి తీసుకున్నారు. తొలి రోజు బ్యాట్‌తో మెప్పించిన టీమిండియా రెండో రోజు ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. పేసర్ క్రాంతి గౌడ్ (5/37) కెరీర్‌లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శనతో విజృంభించడంతో ఆతిథ్య జట్టును 170 పరుగులకే కుప్పకూల్చింది. దీంతో భారత్‌కు 115 పరుగుల భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఇంగ్లిష్ టీమ్‌లో ఎమీ జోన్స్ (52), కెప్టెన్ సివర్ బ్రంట్ (44), మయా బుషెర్ (23) తప్ప మిగతా వాళ్లు తేలిపోయారు. అలీస్ కాప్సీ (9), హెథర్ నైట్ (6) నిరాశపరిచారు. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లండ్ 33 పరుగుల వ్యవధిలోనే చివరి 5 వికెట్లు కోల్పోయింది. క్రాంతికి తోడు సయాలీ సత్ఘారే, స్నేహ్ రాణా చెరో రెండు వికెట్లతో ఆతిథ్య జట్టును దెబ్బకొట్టారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. శనివారం ఆట చివరకు 154/1 స్కోరు చేసింది. తన ఫామ్ కొనసాగించిన స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన (69 బ్యాటింగ్ ) వరుసగా రెండో అర్ధ శతకంతో సత్తా చాటింది. అద్భుతమైన షాట్లతో ఇంగ్లండ్ బౌలర్లపై పైచేయి సాధించిన మంధాన తొలి వికెట్‌కు షెఫాలీ వర్మ (33)తో 88 పరుగులు, రెండో వికెట్‌కు యస్తికా భాటియా (39 బ్యాటింగ్)తో అజేయంగా 66 రన్స్ జోడించి జట్టును బలమైన స్థితిలో నిలిపింది. ప్రస్తుతం భారత్ మొత్తంగా 269 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది.

# గుండెపోటుతో మృతి చెందిన సింగర్ జానకి




ప్రముఖ గాయని ఎస్.జానకి(88) కన్నుమూశారు. వయోభారంతో ఇబ్బందిపడుతున్న ఈమె మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శనివారం(జూలై 11) సాయంత్రం గుండెపోటుతో మరణించారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కొన్నాళ్ల క్రితం చనిపోవడంతో మనోవేదనకు గురయ్యారు. ఆ బాధకి తోడు అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలోనే సినీ ప్రముఖులు నివాళి అర్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, రేపల్లె సమీపంలోని పల్లపట్ల గ్రామంలో 1938 ఏప్రిల్ 23న జన్మించారు. చిన్నతనం నుంచే సంగీతంపై మక్కువ పెంచుకుని, నాదస్వరం విద్వాంసుడు పైడిస్వామి వద్ద ప్రాథమిక పాఠాలు నేర్చుకున్నారు.

సినీ ప్రస్థానం: 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలయాత్తు' ద్వారా నేపథ్య గాయనిగా ప్రస్థానం ప్రారంభించారు. అదే ఏడాది 'ఎమ్మెల్యే' చిత్రంలో 'నీతియే జయమౌనురా' అనే పాట పాడారు. చిన్న పిల్లల గొంతు నుండి ముసలివారి వరకు ఏ వయసు పాత్రకైనా సరిపోయేలా తన స్వరంలో మార్పులు (ఎశీఱఎవ వీశీఎబశ్రీఫ్ఱశీఅ) చేయడం ఆమె ప్రత్యేకత.సంగీత ప్రయాణం: లెజండరీ గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంతో ఆమె పాడిన యుగళ గీతాలు భారతీయ సంగీత చరిత్రలో మైలురాళ్ళుగా నిలిచాయి. 17 భాషల్లో 50వేలకు పైగా పాటలు పాడారు ఎస్ జానకి.

**పురస్కారాలు**

జాతీయ అవార్డులు: ఉత్తమ నేపథ్య గాయనిగా 4 సార్లు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 12 నంది అవార్డులతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాల నుండి 30కి పైగా అవార్డులు పొందారు. 1986లో కలైమామణి అవార్డు, 1997లో ఫిలింఫేర్, 2002లో అచీవర్ అవార్డు, 2005లో జేసుదాసు అవార్డులు ఆమెను వరించాయి. 2009లో మైసూర్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. 2015లో సైమా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, 2017లో వేటూరి జీవిత సాఫల్య పురస్కారం ఆమెకు లభించాయి. మౌనపోరాటం చిత్రానికి సంగీత దర్శకత్వం వహించారు జానకి. పద్మభూషణ్ తిరస్కరణ: 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' పురస్కారాన్ని, దక్షిణాది కళాకారులకు గుర్తింపు ఆలస్యంగా లభిస్తోందని నిరసిస్తూ ఆమె గౌరవపూర్వకంగా తిరస్కరించారు.

# అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు..

## 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ వైరల్!



అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. వేదికపై మాట్లాడిన నాగార్జున, అక్కినేని అభిమానుల సహనాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు. అఖిల్‌కు ఒక బ్లాక్‌బస్టర్ రావాలని ఇన్నేళ్లు ఎంతో ఓపికగా ఎదురు చూశారు. నాగచైతన్యకు 'తండేల్' లాంటి విజయం రావాలని ఎలా ఎదురుచూశారో, అదే ప్రేమతో అఖిల్ కోసం కూడా నిలబడ్డారు. మీ అందరికీ మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ ఎమోషనల్‌గా మాట్లాడారు. నాగార్జున తన ప్రసంగంలో నాగచైతన్య నటిస్తున్న 'తండేల్' చిత్రాన్ని ప్రస్తావించడం కూడా చర్చనీయాంశమైంది. అభిమానుల విశ్వాసం, సహనం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు అంటూ 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. 'ఏజెంట్' సినిమా తర్వాత దాదాపు మూడేళ్ల విరామం తీసుకున్న అఖిల్, ఈసారి కథ ఎంపికలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి దర్శకుడు మురళీకిషోర్ అబ్బూరు చెప్పిన 'లెనిన్' కథను ఎంచుకున్నారు. సినిమా కోసం తన లుక్, బాడీ లాంగ్వేజ్, నటనలో కూడా మార్పులు తీసుకువచ్చారు. ఆ కృషికి ఇప్పుడు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక అక్కినేని అభిమానులు కూడా మొదటి రోజు నుంచే సినిమాకు బలమైన మద్దతు అందించారు. అడ్వాన్స్ బుకింగ్స్, థియేటర్ల వద్ద కనిపించిన సందడి, సోషల్ మీడియాలో వస్తున్న స్పందన చూస్తుంటే అఖిల్‌కు చాలా కాలం తర్వాత ఒక మంచి కమర్షియల్ సక్సెస్ దక్కినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, ఇంటర్వెల్ ట్విస్ట్, క్లైమాక్స్ ఎమోషన్స్‌తో పాటు ఎస్. థమన్ అందించిన నేపథ్య సంగీతం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని రివ్యూలు చెబుతున్నాయి. ముఖ్యంగా అఖిల్ నటనలో వచ్చిన పరిణతి ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



# నాదీ అదే బాట

'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా పరిచమైన తెలుగు అమ్మాయి శివానీ నగరం. మొదటి సినిమాతోనే ప్రేక్షకుల మనసులు దోచుకుంది. రెండో సినిమా 'లిటిల్ హార్ట్స్'తో సూపర్ హిట్ కొట్టేసింది. అందులో ఆమె పోషించిన కాత్యాయని పాత్ర బాగా హైలెట్ అయింది. ముచ్చటగా మూడో చిత్రం 'హే బలవంత్'లోనూ మెరిసి మరో విజయాన్ని అందుకున్న ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా శివానీ పంచుకున్న కార్‌వాన్ కబుర్లు ఇవి.. నేను పుట్టింది, పెరిగింది అంతా హైదరాబాద్‌లోనే. చిన్నప్పుడే కూచిపూడి నేర్చుకున్నాను. పెద్దాయ్యాక కొన్నిరోజులు కూచిపూడి డ్యాన్స్ టీచర్‌గా పనిచేశాను. సినిమాల్లోకి రాకమందు పాకెట్ మనీ కోసం నా తమ్ముడితో కలిసి హౌస్ ఈవెంట్లు, లైవ్ బ్యాండ్స్, బర్త్‌డే పార్టీలు లాంటి ఈవెంట్లలో పాటలు పాడేదాన్ని. అలా వచ్చిన డబ్బును ఇద్దరం పంచుకునేవాళ్లం. నా మొదటి సినిమాలో పాట పాడాలనుకున్నా కుదరలేదు. నేనే నటించే సినిమాలో ఎప్పటికైనా ఓ గీతాన్ని ఆలపిస్తాను. ఈ మధ్య సోషల్‌మీడియాలో చాలామంది ఒక విషయాన్ని పూర్తిగా వినకుండానే జడ్జ్ చేస్తున్నారు. నా విషయంలోనూ అదే జరిగింది. ఓ ఇంటర్వ్యూలో ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతూ.. కేదార్‌నాథ్, రామకోటి రాయడం, షిర్డీ, తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనం గురించి చెప్పుకొచ్చాను. శ్రీవారి దర్శనం విషయంలో నా అనుభూతిని పంచుకున్న తీరును అపార్థం చేసుకున్నారు. ఆ విషయంలో క్షమాపణలు కూడా చెప్పాను.

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. ఫొటోలు, సినిమా అప్‌డేట్లను షేర్ చేస్తుంటాను. ప్రకృతిని చూస్తే నన్ను నేను మర్చిపోతా. అందుకే తరుచూ రోడ్ ట్రిప్‌లకు వెళ్తుంటా. ఫంక్షన్లు, పండుగలకు చీరకట్టు, లెహంగాల్లో సంప్రదాయంగా తయారవుతాను.

'అంతర్గత' షార్ట్‌ఫిల్మ్‌తో నటిగా అడుగులు వేశాను. ఆ తర్వాత 'మిస్టర్ గర్ల్‌ఫ్రెండ్' వెబ్‌సిరీస్‌లోనూ నటించాను. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'లో అవకాశం ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో చూసి ఆడిషన్‌కు వెళ్లాను. స్నేహితురాలి పాత్ర కోసం వెళితే ఏకంగా హీరోయిన్‌నే చేశారు.

రెండో సినిమాకే అవార్డు రావడమనేది చాలా సంతోషించే విషయం. 2025 సంవత్సరానికి గాను ప్రదానం చేసిన 'కళావేదిక ఎన్టీయార్' అవార్డులలో ఏకంగా ఆరు పురస్కారాలు 'లిటిల్ హార్ట్స్' చిత్రమే గెలుచుకున్నది. అందులో నాకు ఉత్తమ నటి అవార్డు దక్కడం నా సినీ కెరీర్‌లో తొలిమెట్టుగా భావిస్తున్నాను.


తెలుగు అమ్మాయినే అయినా ఇతర భాషల్లోనూ సినిమాలు చేయాలనే కోరిక ఉంది. అందుకే తమిళంలో ఎంట్రీ ఇస్తున్నాను. శివరాజ్ కుమార్ లాంటి సీనియర్ యాక్టర్‌తో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది. గతంలో శ్రీదివ్య, అంజలి, బిందుమాధవి, ఆనంది లాంటి తెలుగమ్మాయిలు తమిళ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చున్నారు. నాదీ అదే బాట.



# 'ఆడుకున్నదిక్కడే' పాట రిలీజ్

కుటుంబ బంధాలు, మానవ సంబంధాల విలువలు ఆవిష్కరిస్తూ తీసిన సినిమా 'వెంకట్రామయ్య గారి తాలుకా'. ఈనెల 17న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీలోని మూడో పాట 'ఆడుకున్నదిక్కడే' లిరికల్ వీడియోని ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సినిమా మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పుడు విడుదల చేసిన ఆడుకున్నదిక్కడే పాట కూడా ప్రతి ఒక్కరిని హృదయానికి హత్తుకునేలా ఉంటుంది. కథలోని భావోద్వేగాలను ప్రతిబింబించే ఈ గీతం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని టీమ్ చెప్పింది. దినేష్ కుమార్, దివిజ ప్రభాకర్ హీరోహీరోయిన్లుగా నటించారు. సతీష్ ఆవాల దర్శకుడు. కోమలి మహేందర్, తొట్టె సోమేష్ సారిపల్లి సంయుక్తంగా నిర్మించారు.

# డిసెంబర్‌లో 'ఇడుపు కాయితం'!




తెలంగాణ ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ, ప్రియదర్శి జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇడుపు కాయితం'. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వంశీరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై బన్నీవాసు, సుకుమార్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరుపుకుంది.'ఇడుపు కాయితం'సినిమా టైటిల్ నేపథ్యంగా సాగిన చర్చ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. టైటిల్ తోనే ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. అతి తక్కువ టైమ్ లో మరే చిత్రానికీ లేనంతగా ఈ సినిమా వార్తల్లో నిలిచింది. దీంతో ప్రేక్షకుల దృష్టిని ఈ సినిమా బాగా ఆకర్షిస్తోంది. సినిమా పూజా కార్యక్రమాల సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. "ఇడుపు కాయితం" త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ఈ సినిమాను డిసెంబర్ ఫస్ట్ వీక్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో దర్శక నిర్మాతలు షేర్ చేసుకోనున్నారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం డెడ్‌లాక్ అయ్యిందా?

భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో ప్రతిష్టంభన (డెడ్ లాక్) ఏర్పడిందనే వార్తలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ ఖండించారు. "ఆ వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం, తప్పుదోవ పట్టించేవి" అని పేర్కొన్నారు. ఇరుదేశాలు పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని చేసుకునేందుకు కట్టుబడి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అమెరికాతో త్వరగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి బదులుగా, మరింత మెరుగైన ఒప్పందం కోసం భారత్ చర్చలను ఆలస్యం చేస్తోందని ఒక అంతర్జాతీయ వార్త సంస్థ కథనాన్ని ప్రచురించింది. దీనిన్ని పీయూశ్ గోయల్ ఎక్స్ వేదికగా ఖండించారు. ఆ వార్త పూర్తిగా అవాస్తవం, నిరాధారం, తప్పుదోవ పట్టించేది అని అన్నారు. జూన్ నెలలో యూఎస్ వాణిజ్య ప్రతినిధి (యూఎస్?టీఆర్) జేమీసన్ గ్రీర్ ఢిల్లీ సందర్శించినప్పుడు ఆయనతో 'ఫెంటాస్టిక్ మీటింగ్స్?' జరిగాయని తెలిపారు. ఇరుదేశాలు సమతుల్యమైన, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోవడానికి కట్టుబడి ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు.

"జూన్ నెలలో అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసర్ గ్రీర్? ఢిల్లీ వచ్చినప్పుడు ఆయనతో అద్భుతమైన సమావేశాలు జరిపాను. ఇరుదేశాల్లోని వ్యాపారులు, రైతులు, కార్మికులు, వినియోగదారులకు స్పష్టమైన ప్రయోజనాలను అందించే, వాణిజ్యపరంగా అర్థవంతమైన, సమతుల్యమైన ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించాం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మా బృందాలు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నాయి" అని గోయెల్ పేర్కొన్నారు. భారత్?-అమెరికా వాణిజ్య ఒప్పందానికి



ఎలాంటి అడ్డంకులు లేవని వాణిజ్య కార్యదర్శి రాజేశ్? అగర్వాల్ తెలిపిన తర్వాత కేంద్ర మంత్రి పీయూశ్ గోయెల్ ఈ ప్రకటన చేయడం గమనార్హం.

**అంతా ఒక క్రమపద్ధతిలో జరుగుతుంది!**

2026 జూన్? వాణిజ్య గణాంకాలపై మీడియా ప్రతినిధులతో మాట్లాడిన రాజేశ్ అగర్వాల్?, భారత్?-అమెరికా ట్రేడ్ డీల్? చర్చల్లో తమకు ఎలాంటి సవాళ్లు కనిపించలేదని పేర్కొన్నారు. "భారత బృందం మే నెలలో అమెరికాను సందర్శించింది. యూఎస్? బృందం జూన్?లో భారత్?కు వచ్చింది. చర్చలు సరైన పద్ధతిలోనే కొనసాగుతున్నాయి. అమెరికా సుంకాల (టారిఫ్స్?) బాదుడు చర్యలపై చాలా మంది భాగస్వాములకు అనిశ్చితి ఉంది. అయితే ఇప్పుడు ఐఈఈపీఏ సుంకం ముగిసింది. అమెరికా వాళ్లు ఇప్పుడు మళ్లీ ఇతర దేశాలతో చర్చలు జరుపుతున్నారు. భారత్ కూడా ఆ చర్చల్లో భాగస్వామిగా ఉంది. ఈ వాణిజ్య ఒప్పందంపై చర్చలన్నీ సరైన దిశలోనే వెళ్తున్నాయి. ఇప్పటికే డీల్ ఫ్రేమ్?వర్క్? ఖరారైంది. మేము ఈ ట్రేడ్ డీల్?పై సంతకాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే ప్రాథమిక పనులన్నీ పూర్తయ్యాయి. సరైన సమయం కోసం వేచి చూస్తున్నాం. అన్నీ ఒక క్రమపద్ధతిలో జరుగుతాయి. మేము మంచి పురోగతి సాధిస్తాం. ఈ వాణిజ్య ఒప్పందంపై భారత్?, అమెరికా ప్రభుత్వాలు చాలా సానుకూల ధోరణిని కనబరుస్తున్నాయి" అని వాణిజ్య కార్యదర్శి రాజేశ్? అగర్వాల్? చెప్పారు. ఇప్పటికే ఇరుదేశాల మధ్య ట్రేడ్ ఫ్లో (వాణిజ్యం) బలంగా కొనసాగుతోందని అగర్వాల్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిరతలు ఉన్నప్పటికీ, వస్తు, ఉత్పత్తుల మార్పిడిలో నిరంతర వేగం కొనసాగుతోందని అన్నారు. అయితే భారత్?-అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారయ్యే తేదీని కానీ , కాలక్రమాన్ని కానీ ఆయన చెప్పలేదు.

**ఒప్పందం చేసుకోవడానికి కట్టుబడి ఉన్నాం!**

ఇంతకు ముందు భారత్ పర్యటనకు వచ్చిన గోర్? మాట్లాడుతూ, "ఈ వాణిజ్య ఒప్పందం తుది దశలో ఉంది. దాదాపు మొత్తం చర్చలు పూర్తయ్యాయి. కేవలం ఒక శాతం అంశాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ఈ చర్చలకు ఎందుకు ఇంత సమయం తీసుకుంటున్నారని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ఇరు దేశాల మధ్య గత రెండు దశాబ్దాలుగా విస్తృత స్థాయిలో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్నాయి. మేము దాదాపు ఏడాదిన్నరగా ఈ ఒప్పందంపై పనిచేస్తున్నాం. దీన్ని విజయవంతంగా ముగించేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని గోర్ అన్నారు.

# ప్రేమలో ఉన్న అమ్మాయి, అబ్బాయి పారిపోకుండా ప్రభుత్వం ఎలా ఆపగలదు?

ప్రేమలో ఉన్న అమ్మాయి, అబ్బాయి కలిసి వెళ్లిపోకుండా రాష్ట్రం ఎలా అడ్డుకోగలదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. టీనేజీ వయసులో పరస్పర సమ్మతితో ఏర్పడే ప్రేమ సంబంధాలపై పోక్సో (గాజుగా) చట్టం నిబంధనల్ని దుర్వినియోగం చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లలపై లైంగిక దాడులు, లైంగిక దోపిడీని అరికట్టేందుకు తీసుకొచ్చిన చట్టాన్ని ప్రతి టీనేజ్ ప్రేమ వ్యవహారానికి వర్తింపజేయడం సరైందా అనే ప్రశ్నను కూడా లేవనెత్తింది. న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం- యుక్తవయస్కుల గోప్యత హక్కులకు సంబంధించిన సుమోటో కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు అత్యంత సున్నితమైన దశ అని, ఈ వయసులో యువతలో సహజంగానే ఆకర్షణలు, భావోద్వేగాలు, ప్రేమ సంబంధాలు ఏర్పడుతుంటాయని కోర్టు పేర్కొంది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు బెంచ్ 'ప్రేమలో ఉన్న ఓ అబ్బాయి, అమ్మాయి కలిసి వెళ్లిపోకుండా ప్రభుత్వం లేదా వ్యవస్థ ఎలా అడ్డుకోగలదు? పిల్లలపై జరిగే లైంగిక దాడులు, దోపిడీని అరికట్టేందుకే పోక్సో చట్టాన్ని తీసుకొచ్చారు. 15 ఏళ్ల నుంచి 18 ఏళ్ల మధ్య వయసు అనేది సులభంగా ముప్పునకు లేదా ప్రభావానికి లోనయ్యే వయసు. ప్రయోగాలు చేసే సున్నితమైన దశ. అలాంటప్పుడు ప్రతి ప్రేమ వ్యవహారాన్ని పోక్సో కేసుగా ఎలా మారుస్తారు?' అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. 2023లో కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఒక వివాదాస్పద తీర్పులో యువతులు తమ లైంగిక కోరికల్ని నియంత్రించుకోవాలని వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు రావడంతో సుప్రీం కోర్టు 2024లో ఆ తీర్పును రద్దు చేసి, యుక్త వయస్కుల గోప్యత హక్కుల అంశంపై సుమోటో కేసు నమోదు చేసింది. ప్రస్తుతం అదే కేసు విచారణ కొనసాగుతోంది.



**'తల్లిదండ్రులు పరువు కోసం క్రిమినల్ కేసులు పెడుతున్నారు'**

విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ ఈ కేసు నేపథ్యాన్ని వివరించారు. ఒక మైనర్ బాలిక 25 ఏళ్ల వ్యక్తితో స్వచ్ఛందంగా వెళ్లి ప్రస్తుతం అతనితో కలిసి జీవిస్తూ, వారికి ఒక బిడ్డ కూడా ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. పోక్సో చట్టం కారణంగా ఇలాంటి సంబంధాల్లో ఉన్న యువకులు జైలుకు వెళ్లాల్సి వస్తోందని ఆమె వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం '16 నుంచి 18 ఏళ్ల మధ్య యువత ప్రేమలో పడి కలిసి వెళ్లిపోతారు. కుటుంబ పరువును కాపాడుకోవాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు. చివరికి కోర్టులు వారిని నిర్దోషులుగా విడుదల చేయాల్సి వస్తోంది' అని వ్యాఖ్యానించింది.

2012లో పోక్సో చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత సమ్మతి వయసును 16 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు పెంచారని సుప్రీం కోర్టు గుర్తు చేసింది. అయితే టీనేజీ ప్రేమ సంబంధాలు 2012 తర్వాత మాత్రమే మొదలయ్యాయని చెప్పలేమని, ఇలాంటి ఘటనలు గతంలో కూడా ఉండేవని పేర్కొంది. బాల్య వివాహాలు కూడా గతంలో సాధారణమేనని ధర్మాసనం గుర్తు చేసింది. అయితే చట్టం మారడంతో ఇప్పుడు అలాంటి సంబంధాలు నేర పరిధిలోకి వచ్చాయని వివరించింది.

**పోక్సో కేసుల పర్యవేక్షణపై సూచనలు**

పోక్సో చట్టం దుర్వినియోగాన్ని అరికట్టేందుకు వ్యవస్థాపరమైన మార్పులు అవసరం అని మాధవి దివాన్ అభిప్రాయ పడ్డారు. పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ప్రతి హైకోర్టులో ఇప్పటికే బాలల హక్కుల కమిటీలు పనిచేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ కేసుల్ని సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం కూడా పోక్సో చట్టం అమలుకు సంబంధించి కొన్ని సిఫార్సులు చేసినట్లు కోర్టుకు తెలిపింది. ఈ కేసు తదుపరి విచారణను సుప్రీం కోర్టు జులై 17కు వాయిదా వేసింది.

**బహిరంగ ప్రదేశాల్లో పోర్న్ చూడటంపై నిషేధించాలి!- కోర్టు ఏం చెప్పిందంటే?**

బహిరంగ ప్రదేశాల్లో అశ్లీల (పోర్నోగ్రఫీ) వీడియోలు, కంటెంట్ చూడటాన్ని నిషేధించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని కోరుతూ దాఖలైన మరో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (గాజా) సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఈ అంశం న్యాయపరమైనది కాదని, విధానపరమైన నిర్ణయాలకు సంబంధించినదని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఈ అంశం ప్రాధాన్యత కలిగినదేనని అంగీకరించినప్పటికీ, దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అని పేర్కొంది.

# 'ఎస్-500' వచ్చేస్తోంది..!

భారతదేశ రక్షణ రంగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశీయంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ప్రాజెక్ట్ సుదర్శన్ చక్ర' కోసం రష్యా ఒక అసాధారణమైన ప్రతిపాదనను భారత్ ముందు ఉంచింది. ప్రపంచంలోనే అత్యంత అధునాతన వాయు రక్షణ వ్యవస్థగా పేరొందిన 'ఎస్-500' ఆధారిత సాంకేతికతను భారతదేశంతో కలిసి ఉమ్మడిగా అభివృద్ధి చేయడానికి మాస్కో సిద్ధంగా ఉన్నట్లు రష్యా వర్గాలను ఉటంకిస్తూ 'ఐడిఆర్‌డబ్ల్యూ' పేర్కొంది. నిజానికి ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా ఏర్పడిన అంతర్గత భద్రతా అవసరాల దృష్ట్యా, గతంలో ఎస్-500 వ్యవస్థను నేరుగా భారతదేశానికి విక్రయించడానికి రష్యా నిరాకరించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, నేరుగా విక్రయించే బదులు.. ఎస్-500 సామర్థ్యాలను భారతదేశంతో కలిసి సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి మొగ్గు చూపింది. రష్యా నుంచి వచ్చిన ఈ ప్రతిపాదన భారతదేశపు ప్రస్తుత, భవిష్యత్ బహుళ అంచెల వాయు రక్షణ నిర్మాణాన్ని మరింత శక్తివంతం చేయనుంది.

**ఏమిటీ సుదర్శన్ చక్ర ప్రాజెక్ట్?**

భారతదేశం తన సొంత గగనతల రక్షణ అవసరాల కోసం 'ప్రాజెక్ట్ సుదర్శన్ చక్ర'ను అభివృద్ధి చేస్తోంది. ఇది కేవలం ఒక క్షిపణి వ్యవస్థ మాత్రమే కాదు; సుదూర ఉపరితలం నుండి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థలు, నిఘా సెన్సార్లు, అత్యాధునిక రాడార్లు, కమాండ్-అండ్-ంట్రోల్ నెట్‌వర్క్‌లను ఒకే గొడుగు కిందకు తెచ్చే ఒక సమీకృత నెట్‌వర్క్. ఇది ఇప్పటికే భారత్ వద్ద ఉన్న రష్యన్ ఎస్-400 వ్యవస్థతో పాటు, స్వదేశీ వాయు రక్షణ ప్రాజెక్ట్ 'కుషా' లతో కలిసి సమన్వయంతో పనిచేస్తుంది.



**తిరుగులేని భారత్ శక్తి**

రష్యాకు చెందిన ఎస్-400 కంటే ఎస్-500 ఎంతో అధునాతనమైనది. ఈ సాంకేతికత తోడైతే, భారత రక్షణ వ్యవస్థ శత్రుదేశాల విమానాలు, క్రూయిజ్ క్షిపణులు, అత్యంత వేగంగా దూసుకొచ్చే హైపర్‌సోనిక్ ఆయుధాలను సైతం గాల్లోనే తుత్తునియలు చేయగలదు. అంతేకాకుండా, మధ్య శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను సమర్థవంతంగా అడ్డుకోవడంతో పాటు, కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రువుల స్టెల్త్ ఫైటర్ జెట్‌లను కూడా ఇది గుర్తించి కూల్చివేయగలదు.

**వ్యూహాత్మక ప్రాధాన్యత -- టెక్నాలజీ బదిలీ**

బాలిస్టిక్ క్షిపణులను ఎదుర్కొనేందుకు భారత్ ఇప్పటికే స్వంత మార్గసూచితో బాలిస్టిక్ క్షిపణి రక్షణ ఫేజ్-× ను మోహరించింది. ఇది అంతరిక్షం వెలుపల, వాతావరణం లోపల వచ్చే క్షిపణులను అడ్డుకుంటుంది. ఇలాంటి తరుణంలో రష్యా ప్రతిపాదన భారత్‌కు అత్యంత కీలకం కానుంది. ఎందుకంటే, ఈ ప్రతిపాదన కేవలం ఆయుధాల కొనుగోలుకు పరిమితం కాకుండా, అత్యంత కీలకమైన సాంకేతిక పరిజ్ఞాన బదిలీకి ప్రాధాన్యత ఇస్తుంది.

**చిరకాల మైత్రికి నిదర్శనం**

ఒకప్పుడు కేవలం ఆయుధాల విక్రయదారుడిగా ఉన్న రష్యా, ఇప్పుడు భారతదేశపు సమీకృత వాయు, క్షిపణి రక్షణ వ్యవస్థలో ఒక ప్రధాన భాగస్వామిగా మారడానికి సిద్ధపడటం ఇరు దేశాల చిరకాల మైత్రికి, వ్యూహాత్మక బంధానికి నిదర్శనంగా నిలుస్తోంది.

## ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర పరిణామాలకు దారితీసే విధంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కీలకమైన హర్మూజ్ జలసంధిని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందని, ఇకపై దాని భద్రతను శాశ్వతంగా పర్యవేక్షిస్తుందని సోమవారం స్పష్టం చేశారు. ఇరాన్ ఒక సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఈ వ్యూహాత్మక జలమార్గంలోకి డ్రోన్లను పంపడమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "మేం హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నాం. ఇక వాళ్ల దగ్గర ఏమీ లేదు" అని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు చెందిన సైనిక ఆస్తులే లక్ష్యంగా నిన్న రాత్రి అమెరికా దాడులు చేసిందని, డ్రోన్ల కార్యకలాపాలు కొనసాగితే ఇలాంటి దాడులు మరిన్ని ఉంటాయని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "నిన్న రాత్రి వారిపై తీవ్రంగా దాడులు చేశాం. వాళు డ్రోన్ పంపిన ప్రతిసారీ మేం గట్టిగా బదులిస్తాం. వారి యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌తో సహా చాలా పరికరాలు ధ్వంసమయ్యాయి" అని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌తో సుదీర్ఘ చర్చల అనంతరం ఒక ఒప్పందం కుదిరిందని, అయితే చివరి నిమిషంలో ఇరాన్ ప్రతినిధులు మార్పులు కోరడంతో అది విఫలమైందని ట్రంప్ వెల్లడించారు. "మా మధ్య ఒక డీల్ కుదిరింది. 11 గంటల సమావేశం తర్వాత వాళ్లు అన్నింటికీ ఒప్పుకున్నారు. కానీ తర్వాత ఫోన్ చేసి మార్పులు కోరారు. అందుకే మేం ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టాం" అని వివరించారు. ఇకపై హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికానే తీసుకుంటుందని, అవసరమైతే తామే దాన్ని నడిపిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. "ఈ జలసంధికి మేం సంరక్షకులుగా మారతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ భద్రతను ఉచితంగా అందించబోమని, ఈ మార్గం ద్వారా లబ్ధి పొందుతున్న సంపన్న దేశాలు అమెరికాకు అందుకు అయ్యే ఖర్చును చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. "మా సైనికులను ప్రమాదంలోకి నెట్టి భద్రత కల్పిస్తున్నందుకు మాకు డబ్బు చెల్లించాలి" అని ట్రంప్ స్పష్టం చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హర్మూజ్ జలసంధి, ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైనది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర ఆసియా దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతులు ఈ మార్గం గుండానే జరుగుతాయి.

## ఒమర్ అబ్దుల్లాకు బీజేపీ షాక్..

జమ్మూకశ్మీర్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన బీజేపీ, ఒమర్ అబ్దుల్లాకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసును జారీ చేసింది. ఏడు రోజుల్లోగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ నెల 11న తన నాయనమ్మ, 'మదర్-ఎ-మెహర్బాన్'గా పేరుగాంచిన బేగం అక్బర్ జహాన్ 26వ వర్ధంతి సందర్భంగా జరిగిన పార్టీ సమావేశంలో ఒమర్ అబ్దుల్లా బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. తన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా జమ్మూ డివిజన్‌కు చెందిన తమ పార్టీ ఎమ్మెల్యేను ఒక సీనియర్ బీజేపీ నేత సంప్రదించారని, పార్టీ మారితే రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్లు, మంత్రి పదవి, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇస్తామని ఆఫర్ చేశారని ఆరోపించారు. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఒక సీనియర్ బీజేపీ నేత ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని కూడా ఆయన పేర్కొన్నారు.

**నోటీసులో బీజేపీ డిమాండ్లు**

ఒమర్ వ్యాఖ్యలతో తమ పార్టీ ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలిగిందని బీజేపీ పేర్కొంది. జమ్మూకశ్మీర్ బీజేపీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు సత్ పాల్ శర్మ ఆదేశాల మేరకు అడ్వకేట్ పరిమోక్ష్ సేథ్ ద్వారా ఈ లీగల్ నోటీసును పంపింది. ఒమర్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని, దురుద్దేశపూర్వకమైనవని నోటీసులో స్పష్టం చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయంగా దెబ్బతీసేందుకే ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా ఏడు రోజుల్లోగా ఈ ఆరోపణలను లిఖితపూర్వకంగా ఉపసంహరించుకోవాలని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేయవద్దని కూడా సూచించింది.

**చర్యలకు సిద్ధమన్న బీజేపీ**

గడువులోగా ఒమర్ స్పందించకపోతే రూ.100 కోట్ల నష్టపరిహారం కోరుతూ సివిల్ పరువు నష్టం దావా వేస్తామని బీజేపీ హెచ్చరించింది. దీంతోపాటు చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద క్రిమినల్ చర్యలు కూడా ప్రారంభిస్తామని నోటీసులో స్పష్టం చేసింది. ఈ ఆరోపణలను బీజేపీ మొదటి నుంచి ఖండిస్తోంది. రాజకీయంగా ప్రేరేపితమైన ఈ వ్యాఖ్యల వెనుక తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర ఉందని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ నోటీసుతో జమ్మూకశ్మీర్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఒమర్ అబ్దుల్లా దీనిపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## ప్రపంచ నేతలే లక్ష్యంగా ఇరాన్ హిట్‌లిస్ట్..?



ఇరాన్‌లో ఓ ప్రముఖ వార్తాపత్రిక ప్రచురించిన కథనం అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరాన్ దివంగత మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా అమెరికా, ఇజ్రాయెల్, యూరప్ దేశాల అధినేతలే లక్ష్యంగా ఒక 'హిట్‌లిస్ట్'ను ఆ పత్రిక విడుదల చేసింది. రాజధాని టెహ్రాన్ అధికార వర్గాల ఆధ్వర్యంలో నడిచే 'హమ్‌షహ్రీ' అనే వార్తాపత్రిక 13 మంది విదేశీ నేతల ఫొటోలతో కూడిన ఒక ఇన్ఫోగ్రాఫిక్‌ను నిన్న రాత్రి ఆన్‌లైన్‌లో ప్రచురించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఫిబ్రవరి 28న మధ్యప్రాచ్య యుద్ధం మొదటి రోజున అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఆయన తర్వాత సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన కుమారుడు మొజ్తబా ఖమేనీ ప్రతీకార ప్రతిజ్ఞ చేశారు. "ప్రతీకారం తీర్చుకోవడం మా జాతి సంకల్పం. అది కచ్చితంగా నెరవేరుతుంది. జాబితాలో పేర్లున్న ఈ నేరస్థులు.. మంచం మీదే ప్రశాంతంగా చనిపోవాలన్న కోరికను తమతో పాటే సమాధిలోకి తీసుకువెళతారు" అని తన తండ్రి అంత్యక్రియల తర్వాత మొజ్తబా హెచ్చరించారు. అయితే, ఆయన తన సందేశంలో ఎవరి పేర్లనూ బయటపెట్టలేదు. 'హమ్‌షహ్రీ' పత్రిక విడుదల చేసిన జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, బ్రిటన్ ఆపద్ధర్మ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌ల పేర్లు ఉన్నాయి. వీరితో పాటు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. అయితే, పత్రిక ప్రింట్ ఎడిషన్‌లో ఈ జాబితా కనిపించకపోవడం గమనార్హం. ఇది కేవలం పత్రిక ప్రచురించిన జాబితానే తప్ప, ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది కాదని తెలుస్తోంది. యుద్ధ సమయంలో తమ భూభాగంపై జరిగిన దాడులను ఖండించడంలో యూరప్ దేశాలు విఫలమయ్యాయని, అమెరికా సైనిక విమానాలకు తమ గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు అనుమతినిచ్చి ఆ నేరంలో పాలుపంచుకున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137